

JYOTI JANUARY 73

సచిత్ర మాస పత్రిక

7 A. శివాజీ స్ట్రీట్
టి. నగర్, మద్రాసు-17.

విడి ప్రతి వెల.
ఒక రూపాయి

ఏడాది చందా
పన్నెండు రూపాయలు

సంపుటి 11
జనవరి 1973
సంచిక 1

సంస్థాపకులు.
కె. శే. వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్.
శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

అసోసియేట్ ఎడిటర్
వ్యాస్‌చంద్

Edited & Published by V. Leelavaty Raghavaiah, 7-A Sivaji Street, Madras-17 and Printed by B V Narasimha Rao, at Sri Krishna Chitra Printers 7, NageswaraRao Road, Madras-17 Associate Editor Vyaschand

జాలి 10
—అరుణకిరణ్

కబుర్లు 20
—చలసాని ప్రసాదరావు

మూడో మనిషి (సీరియల్) 26
—కె రామలక్ష్మి

అబ్బాయిగారు-అమ్మాయిగారు 33
—కొంపెల్ల విశ్వం

యువర్స్ అన్‌పెయిడ్ పుల్లీ 41
—పాలకోడేటి సత్యనారాయణరావు

చెట్టుక్రింద చినుకులు 51
—సత్యమందపాటి

మనిషి చేసిన మేలు (పెద్ద కథ) 60
—బొమ్మిరెడ్డి పల్లి సూర్యారావు

బొమ్మా-బొరుసు 72
—పవని నిర్మల ప్రభావతి

శ్రీ మాతృ దర్శనము 81
—ఎస్ సుగుణాదేవి

మరో ప్రేమకథ (సీరియల్) 90
—గణేష్ పాత్రో

సంగీత దోమాయణం 102
—తురగా కృష్ణమోహన్‌రావు

సరాగమాల 114
—వి ఎ కె రంగారావు

సినిమా 116

రాజకీయాలు 128
—కృష్ణవేణి

ముఖచిత్రం:
చలం సమర్పించు రమణ చిత్ర
ఇంటర్‌నేషనల్
'దేవుడమ్మ'


పద్మశ్రీ పిక్చర్స్
కొడుకు కోడలు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: వి. వెంకటేశ్వర్లు బి.ఎ.,
దర్శకుడు: పి. పుల్లయ్య బి.ఎ.,
ఆత్రేయ.. మహదేవన్... కె. ఎస్. ప్రసాద్ కృష్ణారావు ఎస్. ఎమ్. శంకర్
21188

తొలి మాట

జ్యోతికి ఈ సంచికతో పది సంవత్సరాలు నిండాయి. నాటి నుంచి నేటివరకు జ్యోతి పై తమ ఆదరాభిమానాలుంచిన పాఠకులకు, ఏజంట్లకు, రచయిత(త్రు)లకు మా హృదయ పూర్వక అభినందనలు తెలుపుకుంటున్నాం. ఇక ముందూ యిలాగే వుండాలని కోరుకుంటున్నాం.

* * *

డిశంబరు 72 సంచిక సంపాదకీయానికి సమాధానంగా శ్రీ పైడిపాలగారు జవాబులు వ్రాశారు. ఉత్తరాల శీర్షిక పరిశీలించండి.


* * *

సంక్రాంతి శుభ సందర్భాన జ్యోతి అభిమానులందరికీ మా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుకొంటున్నాం.



Hearty Pongal Greetings

A bouquet for you ...



Aristocratic Shopping Centre with always fresh Creations

For
LADIES
And
GENTS WEAR
YOU JUST
CAN'T RESIST

Kala Niketan ties the knot and presents a bouquet of high flying fashion Call in KALA NIKETAN

54 A USMAN ROAD
T NAGAR-MADRAS-17
PHONE 440156

maidenform

Worlds Most Famous "BRA"

Liberty REGD.

MEN'S WEAR

THE SHOP WHICH GIVES YOU

QUALITY, CHOICE & SERVICE

Phone 440156

KALA NIKETAN

54-A, USMAN ROAD, T NAGAR, MADRAS-17.

ఉత్తరాలు

జ్యోతి సంపాదకులకు

నమస్కారములు

అక్టోబరు జ్యోతిలో ప్రచురించబడిన నా కథ "చిచ్చును రగిల్చిన చీకటి" (అచ్చులో 'ను' ఎగిరిపోయింది) గురించి నవంబరు సంచికలో చెలరేగిన దుమారాన్ని చూసి నిజంగా షాక్ తిన్నాను. అది కొమ్మూరి వేణుగోపాలరావుగారి "తల్లీ-పిల్లా" అనే కథకు కాపీ అని ఆయన, ఓ పాఠకుడు రాయడమేకాకుండ సంపాదకులు "తొలిమాట" లో కాపీగా రూఢి అయినట్టు రాయడం మరింత విస్మయావహంగానూ, బాధాకరంగానూవుంది. చెయ్యని నేరానికి పతితలముందు ముద్దాయిగా నిలబడాల్సివచ్చినందుకు కృంగిపోతూ అంతరాత్మ సాక్షిగా (దేవుడిమీద నమ్మకం లేదు గనుక) నిజాన్ని బయట పెడుతూ న్యాయాన్యాయాల్ని విచారించమని పాఠకుల్ని కోరుతున్నా.

ఇలా రాయడం ఎలాగో జనాన్ని నమ్మించాలనిగాని. నన్ను నమర్ధించుకోవాలనిగాని కాదు. దుమ్మెత్తిపోసినంత తేలికగా సహృదయతతో అర్థంచేసుకోడానికి ప్రయత్నించేవాళ్ళు తక్కువని నాకు తెలుసు. అయినా సంపాదకులు రాసినట్లు సమాధానం చెప్పుకోవడం మాత్రం నా బాధ్యత. (నమ్మని వాళ్ళ ఖర్మకు నేను బాధ్యుడిని కాదు!)

కొమ్మూరి వేణుగోపాలరావుగారి "తల్లీ-పిల్లా" అనే కథను నేనింత వరకు చదవలేదు! ఆయన ఉత్తరాన్ని చూడగానే "కాంతి కిరణాలు" పుస్తకం కోసం దగ్గర్లో వున్న గ్రంథాలయాల్లో వెతికాను కాని లభ్యం కాలేదు. దానికోసం ప్రయత్నించి తప్పకుండా చదువుతాను. ఈలోగా ఆవేదనని అణచుకోలేక ఈ ఉత్తరం వ్రాస్తున్నాను

నేను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 'ఎమ్మే' మొదటి సంవత్సరం (1969-70) చదువుతున్న రోజుల్లో ఈ "చిచ్చును రగిల్చిన చీకటి" అనే కథను రాశాను. సాధారణంగా కథలు రాయడానికి అనుభవాలు, సంఘటనలు, వార్తలు ప్రేరణాలై వుంటాయి ఈ కథ రాయడానికి మూలం ఒక మిత్రుడి ప్రోద్బలం. అప్పుడు విద్యార్థి రచయితల సంఘం తరపున ఒక కథల సంపుటి వెయ్యడానికి విద్యార్థి రచయితలనుండి కథలను ఆహ్వానించారు. ఆ సందర్భంగా వచ్చిన కథల్లో

"తల్లి మనసు" (అది సెలక్టు కాలేదట) అనే రెండు పేజీల చిన్న కథను గురించి ప్రస్తావిస్తూ కార్యదర్శి వెంకటరెడ్డిగారు 'ఆ కథలో ప్లాట్ బావుంది. రచయితకు రాసే విధానం తెలియదు. శిల్పం తెలిసిన వాళ్ళు ఆ 'ప్లాట్ ఔట్‌లైన్' ని ఉపయోగించుకొని రాస్తే ఓ ఉత్తమ కథను సృష్టించవచ్చు. ఆ ప్రయత్నం మీరు చెయ్యకూడదా ఈ విషయాన్ని 'తల్లి మనసు' రచయితకు తెలియ పరుద్దాం' అన్నారు. ఫలితమే "చిచ్చును రగిల్చిన చీకటి" కథ? ఆ తర్వాత 'తల్లి మనసు' కథా రచయిత (పేరు గుర్తులేదు!) ఆయనకీ విషయం తెలియచెయ్యబడేలోగా యూనివర్సిటి విడిచిపెట్టి వెళ్ళిపోయారని తెలిసింది. ఇప్పుడొకటి అనుమానించ వలసి వస్తోంది. ఆ రచయిత కొమ్మూరి వేణుగోపాలరావుగారి కథను కాపీ కొట్టి ఉండాలని. నిజంగా అదే జరిగినా వేణుగోపాలరావుగారి కథకు నా కథకు ప్రధానమైన 'మలుపు' లో తప్పిస్తే పోలిక లుండకూడదు. ఒక్క వాక్యంకూడా ఏకీభవించకూడదు. (ఎంతవరకు పోలిక లున్నాయనేది ఆయన కథ చదివితేగాని తెలియదు నాకు) ఎందుకంటే నేను విన్నదానికీ రాసినదానికీ మధ్య కథనం లోనూ, పాత్రలలోనూ, సంఘటనల్లోను చెప్పుకోదగిన వ్యత్యాసముంది గనుక. ఇలాకాక యాదృచ్ఛిక సంఘటనే అయితే అన్నిటా సామ్యం ఉండడం అసంభవం. అప్పుడు 'కాపీ' అనే ధైర్యం ఎవరికుంటుంది? అందుకే పాఠకుల్ని రెండు కథలూ చదివి తీర్పు చెప్పమంటున్నా. సరిగ్గా ఇటువంటి సంఘటనే ఆంధ్రప్రభ దీపావళి కథల పోటీలో బహుమతి పొందిన 'నార్ల చిరంజీవి' గారి "మర్రి నీడ— మల్లె తీగ" విషయంలో కూడా జరిగింది. ఇటువంటి కాకతాళీయ ఘటనల విషయమై పూర్వాపరాలు వివేచించకుండా విమర్శకు పూనుకోవడం సహృదయుల లక్షణం కాదని నా మనవి.

అంతేకాని కాపీచేసి రచనలు చెయ్యాల్సిన ఖర్మ, భావదారిద్ర్యం నాకు లేవు. పెద్దాపురం నుంచి శి. వా. అనే పేరుతో ఓ పెద్దమనిషి అసభ్యంగానూ, సంస్కారహీనంగానూ రాసిన ఉత్తరానికి నా జవాబు- ఇతడెవరో నాకు పరిచయస్థుడై ఉండాలి (లేకపోతే పూర్తిపేరు తెలియచెయ్యకపోడానికి అభ్యంతరం ఏమిటి?) వ్యక్తిగతమైన కక్షతో ఈ విధంగా రాసి ఉండాలని భావించాల్సివస్తోంది. కథ పేరుని కూడా తిరిగి సరిగా వ్రాయలేని ('చీకటి రగిల్చిన చిచ్చు' అని వ్రాశాడు) ఈ ప్రబుద్ధునికి అర్థాలూ పర్థాలూ, తులనాత్మక పరిశీలన తెలుసా అని అడుగుతున్నాను గ్రంథచౌర్యం నా కలవా

టుగా ఆరోపించిన ఈ ముసుగు మనిషిని నేను ప్రచురించిన సుమారు ఇరవై కథలు (జ్యోతి లో నాలుగొచ్చాయి) అరవై పైగా కవితల్లో ఏ ఒక్కదాన్నయినా కాపీగా నిరూపించమని "సవాల్" చేస్తున్నాను ఆలా రుజువు చెయ్యగలిగిన పక్షంలో ఆయన కోరిక ప్రకారం సాహితీ రంగం నుంచి నిష్క్రమించడానికి సిద్ధంగా ఉన్నాను. లేని పక్షంలో కొజ్జా రాతలు వ్రాసి ఇంకెవర్నీ కించపరచే ప్రయత్నం చెయ్యొద్దని హెచ్చరిస్తున్నా।

ఈ సమాధానం చదివిన తర్వాత సంపాదకుల అభిప్రాయాన్ని 'తొలిమాట' 'మలిమాట'గా వ్రాయమని కోరుతున్నా.

ఈ లేఖను పూర్తిగా ప్రచురించమని సంపాదకులకు మనవి. సంపాదకులు గాని, కొమ్మూరి వేణుగోపాలరావుగారు గాని, శి. రా. గాని సోదర పాఠకులుగాని పరాసరి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే నిమిత్తం అడ్రసు దిగువ ఇస్తున్నా.

పైడిపాల
పనలపూడి
(వయా) చెల్లూరు
తూ. గో జిల్లా.

* * *

సంపాదకులకు,

నమస్కారం.

"వేణుగోపాలరావు కథలు" అనే పుస్తకం దొరకడంవల్ల "తల్లీ-పిల్లా" అనే కథ చదవగలిగాను. నా కథకూ, ఆ కథకూ చాలా పోలికలున్నమాట నిజమే. కాని ఒకే 'సబ్జక్టు' తీసుకుని ఇద్దరు రచయితలు ఎవరి బాణీలో వారు రాసినట్టున్నాయి. రెండూ పరిశీలనా దృష్టితో చదివిన వాళ్లెవరయినా చెప్పుతారు కాపీ చేసిన కథ నా కథలావుండదని. అందుకే వేణుగోపాలరావుగారిని మళ్ళీ మళ్ళీ రెండు కథలూ చదవమంటున్నాను. అయితే సామ్యం మాత్రం నేను మొదటి జాబులో రాసినట్టు 'తల్లి మనసు' కథా రచయిత 'తల్లీ-పిల్లా' కాపీ చెయ్యడం వల్లనే వచ్చిందని ధృవపడుతోంది. స్వబుద్ధికి తోచినది తప్పైతే ఇతరులు చెప్పినవీ, ఇచ్చినవీ ఇతివృత్తాలు స్వీకరించడం గొప్ప పొరపాటని ఈ సంఘటన రుజువు చేసింది. జరిగిందానికి నేనూ విచారిస్తున్నాను.

పైడిపాల
పనలపూడి (వయా) చెల్లూరు
తూ. గో. జిల్లా (ఆంధ్ర)

తోషిబా పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు - మీరు బహుమతి పొందగలరు

మొదటి బహుమతి: ఒక స్కూటర్ వెస్పా లేక ఆల్ విన్ రిఫ్రిజిరేటర్. ద్వితీయ బహుమతి: ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమేటిక్ కెమెరా లేక రేడియోగ్రామ్. మూడవ బహుమతి: (100) తోషిబా జపాన్ మోడల్ రూ. 275లు వెలచేసే త్రీ బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్లు. నాల్గవ బహుమతి: (10) తోషిబా జూనియర్ జపాన్ మోడల్ రూ. 250లు వెలచేసే త్రీ బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్స్.

మీరు చేయవలసినది ?

25 (యిరవై అయిదు) నుంచి 40 (నలభై) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డముగా, అయి మూలగా ఎటు కూడినా 130 (నూట ముప్ఫయి) మొత్తం వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి వాడి పై గడులను పూరించవలయును.

ఎంట్రెన్స్ ఫీజు: లేదు. ఇది ఒక పాప్యులారిటీ పోటీ మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ: 1-3-73. ఫలితముల తేదీ: 10-3-73

సహాయముకొరకు 122 మొత్తము గల నమూనాన పోటీ నిబంధనలు:

34	26	27	35
23	31	30	38
37	29	32	29
28	36	33	25

(1) ఎంట్రీలకు సాదా కాగితం వాడవలెను. (2) దిద్దులు, సవరణలు కల ఎంట్రీలు అంగీకరింపబడవు. (3) ప్రమోటర్ల తీర్మానమే ఖాయమైనది-చట్టబద్ధముగా న్యాయమైనది. (ఎంట్రీలయొక్క సక్రమము మా అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితముగా చూడబడును. నగదు రూపములో ఏ బహుమతీ యివ్వబడదు. (5) మొదటి బహుమతి: అఫిషియల్ సీల్డ్ సొల్యూషన్‌తో సరిపోయిన దానికి యివ్వబడును.


(6) అఫిషియల్ సొల్యూషన్‌తో సరిపోయేట్లున్న పై మూడు అడ్డు వరుసలకు ద్వితీయ బహుమతి. (7) ఏ వరుసలోనైనా, ఏ సంఖ్యలోనైనా అఫిషల్ సొల్యూషన్‌తో సమానముగా వున్నదానికి తృతీయ బహుమతి. (8) అదృష్టవంతులైన ఎన్‌ట్రాంట్స్‌కు నాల్గవ బహుమతి యివ్వబడును. (9) గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సు ఫీజులు చెల్లించవలయును. (10) మూడవ బహుమతి పొందినవారు కూడా పైన తెల్పిన ఖర్చులతో సహా ట్రాన్సిస్టర్ ఖరీదులో సగం చెల్లించటమే కాక మా షరతులకు లోబడి వుండాలి. (11) ఫలితములు ఎక్స్‌ప్రెస్ డెలివరిలో పంపుటకు 45 పైసలు పోస్టల్ స్టాంపులు పంపవలెను. (12) మీ విలాసము ఇంగ్లీషు హిందీలోనే వ్రాయవలెను. (13) ఒక కుటుంబమునుంచి ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. (14) కటింగు లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థం మీ వద్ద వుంచుకోండి. (15) ముగింపు తేదీ మార్చుకొనే హక్కు ప్రమోటర్లు రిజర్వు చేసుకొనియున్నారు.

DIRECTOR CONTEST DEPARTMENT :

PROFIT CIRCLE (M) Post Box No. 1430 DELHI-6

జాలి

అరుణకిరణ్



సాయింకాలం ఆరు గంటలవుతోంది.

కొండ చిలువలా చీకటి వెలుతురును కబళిస్తోంది. అయినా నిరుపేద ఆశలా అరుణ కిరణాలు పడమటి దిక్కున చెట్లపై కనిపిస్తున్నాయ్. .

రంగడు రిక్షాను తొక్కడం మాని, అద్దె డబ్బులూ రిక్షా తన షావుకారికి యిచ్చేసి ఇంటి ముఖం పట్టాడు.

"ఇప్పుడు రంగడు తొమ్మిదు రెండు మైళ్ళదూరంలో వున్న మాలపేట చేరుకో వాలి తను ఎండనక, వాననక కూలి డబ్బులకోసం మానవత్వం వున్న మనుషు లను,మానవత్వంలేని మానవుల రూపంలో వున్న దానవులను, బుద్ధదేవుల్లాంటి దయామయులను, నిర్దయ-సర్వ్యా బాగా జీర్ణించుకోపోయిన వాళ్ళను యింకా.... యింకా అనేక మనస్తత్వాలున్న వాళ్ళను తన రిక్షాలో కూర్చోపెట్టి రక్తాన్నే చమట రూపంలో అర్పించి వాళ్ళ స్థలాలకు చేర్చ డమే తను పదిహేను సంవత్సరాలనుండి రోజూ దొరికినదానికన్నా ఆ రోజూ తక్కువ డబ్బులు దొరికాయి దొరికిన నాలుగున్నర రూపాయల్లో ఓ రూపాయి న్నర బండి అద్దెకుపోగా, మరోరూపాయి సాదా ఖర్చులకు పోగా మిగిలిన రెండ్రూ పాయలు తన బ్రతుకులా చివికిపోయి, మాసి కొనవూపిరితో వున్న మనీపర్సులో వుంచి, తాపీగా తనకాకీ నిక్కరు జేబు లోంచి బీడివి తీసి వెలిగించి, అర్చుకు పోయి-జీవం లేనట్లుండె పెదాలకు అందిం చాడు తృప్తిగా.

జాలి—సుక్కేసుకొనే ప్రతి మగరాయుడూ పరాయివాడి పెళ్ళాం మీద చూపే అత్యంత ఆపేక్ష. తన పెళ్ళాం విషయంలో మాత్రం జాలికి అర్థం తన్నులు, తాపులు.

చేస్తున్నపని. అలారెక్కలు ముక్కలు చేసు కునిసంపాదిస్తున్న ఆ కాస్త సంపాదనపై, పెళ్ళాం. నలుగురు పిల్లలూ గూట్లో పక్షుల్లా సుడిగాలిలో దీపాల్లా కడుపులో రగుల్తున్న ఆకలి మంటలకు అలవాటుపడి యాంత్రి కంగా రంగడికోసం పూరి పాటకోంచి కొండంత ఆశతో చూస్తుంటారు.

ఆ రోజూ ఉదయమే పుట్టిపై వున్న కుండలో కాస్త చద్దివన్నం తిని మిగతాది పెళ్ళాం పిల్లలకు వుంచి కొంపవిడిచాడు రంగడు.

బీడిపొగ దట్టంగా వదుల్తూ మూడు రోడ్ల జంక్షన్ దాటి ఓ చిన్న యిరుకైన సందులోకి తిరిగాడు, రంగడు. కొంత దూరంలో మనుషులు గుమిగూడి ఉండడం చూశాడు కొందరు దగ్గరలో వున్నపాన్ షాపు దగ్గర విడ్డూరంగా చూస్తుండడం కూడా చూశాడు. రంగడు జనాన్ని తప్పిం చుకుని మరో సందుదాటి ఓమైలు దూరం నడిస్తే తను మాలపేట చేరుతాడు. అందాత ఆ ప్రయత్నంలో గుమిగూడిన వార్ని తప్పించుకుంటూ వెళ్తున్న రంగ

తికి. "ఏటి ఎరగని దానిలా విలవిలా పోతావేటే నంజా.... నా విచ్చిన విన్నటి అయిదు రూపాయులూ ఏ రంకుమొగుడికి యిచ్చేసినావ్?.... అర్ధరూపాయి డబ్బులు యివ్వవూ? తీరా మోపినా వదిగితే ఇరు సుకు వస్తావేం నంజా...." యింకాఏవేవో నోటి కొచ్చిన బూతులు చెవిలో వడ్డాయి.

"ఎవరూ? బంగారిలా వుండే గుమి గూడిన వార్ని తప్పించుకుంటూ వెళ్ళి చూశాడు రంగడు

ఓ మాసిన లుంగీ కట్టుకుని తలపై ఓ తువ్వాలు చుట్టి వుగ్రరూపం దాల్చి నరరూపరాక్షసుడిలా వున్నాడో మగవాడు. వాడికి కొంత దూరంలో పూరిపాక వంట వాకిట్లో జుత్తులు విరబోసుకుని. పైట నేలపై పడి విక్కు-విక్కు-మని తోడేలును చూసిన మేకలా బిత్తరపోతూ ఏడ్వడాన్కి-కూడా శక్తిలేక, ముడుచుకుని కంట తడి పెడ్తుంది ఓ ఆడది. అప్పుడర్ధమయ్యింది రంగడికి. తన వేస్తం ఈ మధ్య పెళ్ళా డిన రెండవ పెళ్ళామని అలా వాడు ఉగ్ర రూపం దాలుస్తూ విరుచు పడడానికికారణం కూడా యిట్టే పసిగట్టేశాడు. రంగడు - సారా డబ్బులకోసమని.


బంగారి మొదటి పెళ్లాం కూడా ఇలాగే వీడితో నానా బాధలూ పడి చివరకు ఎవడో టాక్సీ డ్రైవరుతో లేచిపోయింది.

"ఇంకా యీడి బుద్ధి మారనేదు మాట!" నెమ్మదిగా లోలోపల అను కున్నాడు.

రంగడు చుట్టు ప్రక్క-ల ఓసారి చూశాడు. ఎక్క-డి వాళ్ళక్క-డ ఏదో సిని మాలో సీనులా చూస్తున్నారు. దెబ్బలాట ఆపడాన్కి- ఎవ్వరూ ప్రయత్నించడం లేదు. పాన్‌షాపు వద్ద ఎందరో చైనా బులూ. గొట్టం వంట్లామబ్బాయిలూ ఎంతో 'ఇంటరెస్టింగ్'గా కళ్ళే నములుతూ సిగరెట్టు పొగ గుప్పు గుప్పున వదుల్తూ చూస్తున్నారు. అందరివైపు అదోలాచూసి పైనున్న చింకిలోపి సర్దుకుంటూ బంగారి వద్దకు వెళ్ళాడు రంగడు. జాలి గుండెగల వాడిలా.

ఇంతలో. "నన్ను సంపేసినా ఒక్క-పైసా కూడా లేదు. వోరానికి ఒక్క-పారి యిచ్చే నీ బత్తెమిటి సరిపోతున్నా దను కున్నావ్? నువ్విచ్చిన అయిదు రూపా యలూ అప్పులు తీర్చేసరికే అయిపోనాది. ఈ పూట కూడుకే సరిపోనేదు. ఇంకా సుక్కే-సుకోడానికి డబ్బులు కావాలట.... సిగ్గునేదూ? ఎదవ జనమానికి, నన్ను సంపేసినా ఒక్క-పైసా కూడా నేదు...." ఏవేవో అతికష్టంపై బొంగురు పోయిన కంఠంతో. నీరసించిన కనుచూపులతో. ఎండిన పెదాలతో అన్నాదోలేదో ఒక్క-దుటున ప్రక్క-నున్న దుడ్డు కర్ర తీసి.

"సంపేసినా యివ్వవు కదూ? అయితే సూస్తా ఎట్టాగ ఇవ్వవో' అంటూ పెళ్లాం పైకి వెళ్ళేసరికి రంగడు అడ్డుకున్నాడు. ఆపుతున్న రంగడ్ని చూసి, "ఒరే రంగా! నువ్వడ్డంరాక దానిపొగరేదో కట్టించేస్తాను



వదులు....వదులు... "రంగడ్ని విడిపించు కోడానికి ప్రయత్నిస్తూ అన్నాడు బంగారి.

''ఒరే బంగారి ఏట్రామరీ అంత కోపం. ఆ ఆడకూతురు కాడ డబ్బులేందే ఎలాగిస్తాదేహే'' బంగారి భుజాల్ని తన రెండు చేతుల్తో పట్టుకుని. "ఏంటి సూస్తారు? మొగుడూ పెళ్ళాల దెబ్బలాట అంతే....అంతే....అ ం ద రి కొంపల్లో వున్నాయే కదా? రంగడు గుంపునంతటిని చెల్లా చెదరు చేస్తూ దూరంగా వున్న పశువుల పాక దగ్గరకు తీసుకుని పోయాడు.

బంగారి చికాకుగా ఏదో చెప్తుండగా ''ఒరె బంగారి ఒల్లకుండెహె....అందుకు ఆడకూతుర్ని పట్టుకుని కొడ్తావా?'' సముదాయిస్తూ అన్నాడు రంగడు.

బంగారి మాట్లాడలేదు.

"ఆ విషయం ఒగ్గేసి - నీకో మంచి మాట సెబుదామని వచ్చినాను. ఇంటావా మరి?''

'ఏటి రంగా!'' ఒక్కసారి యీ లోకంలోనికి వచ్చి పడ్డట్టు ఆత్రంగా ప్రశ్నించాడు బంగారి.

'అదేటంటే మన షావుకారు కొత్త రిక్షా తెప్పించాడు.

రెండు రోజుల్లో ఆద్దెకు యిస్తాడట. నువ్వీ టయింలో ఎళ్ళావంటె తప్పకుండా యిస్తాడు. శానామటుకు నీకు యిబ్బంది తగ్గిపోతాది?''

బంగారి ఓ క్షణం సందేహిస్తున్నట్లుండి పోయాడు.

"ఏంరా! ఏటలా సూస్తావ్!" అడిగాడు అనుమానంగా రంగడు.

"అది కాదు. అడుగనాకిస్తాడా? అదితో తగువెట్టుకుని మానేశాను కద్రా! అందుకు ..."


"ఓసి అదా నీ అనుమానం! అలా అనుకోకు షావుకారిగాడ్కి బుద్ధి వచ్చినాది. ఆయాల దెబ్బలాట నారిగాడు సెప్పుడు మాటల ఒల్లని తెలుసుకున్నాడ్రా అయినా నానుండగా నీకేటి భయం, నాను యీయేలే సెప్తాను నీకే యియ్యమని. ఎట్టాగయినా నువ్వు యిప్పుడే ఎల్లి అగుపడ్డావంటె కానా మంచిది నాను సెప్పినా యినుకో-ఎళ్ళు..." ఓ బీడీ బంగారి పెళ్లాలకు అందిస్తూ షావుకారు యింటికి పంపించాడు రంగడు.

పొంచటను నీర్చంగా. పీక్కుపోయిన ముఖంతో అదోలా పరాకునా వున్న బంగారి పెళ్ళాం వద్దకు వెళ్ళి "సెల్లెమ్మా! వూరుకో - బంగార్ని షావుకారి కాడకు తోలేను. రెండ్రోజుల్లో కట్టాలు గట్టెక్కుతాయిలే - డబ్బుల్లేకే వాడు పిర పిర లాడుతున్నాడే గాని కానా మంచోడు కీనాలెట్టే ఏళ్ళకు కన్నీరు ఎట్ట కూడదు. వూరుకో-సెల్లెమ్మా-వూరుకో" మహా జాలి సహృదయత. కరుణ మూర్తీభవించిన మనిషిలా రంగడు ఆమెపై చెప్ప లేనంత వింత మనసూ ఆప్యాయత చూపాడు.

ఎంతో జాలి అభిమానంతో తగవు తల్లార్చిన రంగడివేపు కృతజ్ఞతా భావంతో చూపింది బంగారి పెళ్లాం-అలా ఆమె చూడడం రంగడు గమనించక పోలేదు.

అస్తవ్యస్తంగా వున్న వెలిసిపోయిన చీరను ఓసారి సర్దుకుని మరేమి మాటాడ లేక ఉయ్యాలలో గగ్గోలు పెడ్తున్న పసిబిడ్డను తీసేందుకు బంగారి పెళ్ళాం లోనికి వెళ్ళిపోయింది. రంగడు ఎంతో సంతృప్తితో పందుమలువు తిరిగాడు-ఓ సారి బంగారి పెళ్లాం తన వేపు చూపిన కృతజ్ఞతా భావం కళ్ళెదుట మెరుపులా మెరవడంతో. "బంగారి పెళ్లాం ఆ చుట్టూ వున్న సైబాబులవైపు గొట్టం పంట్లాముబ్బాయిల వైపు యింకా సుట్టూ మూగిన వాళ్ళ వైపు ఎంచాత సూడనేదు? అవును! ఎందుకలా! సూస్తాది .. సూడదు. ఆళ్ళు మనుషులు కారు జాలి అనలే లేనోళ్ళు. సమయానికి ఎళ్ళి ఆదుకోకపోతే ఆ అరకూతురు గతేం కాను?" అనేక విధాలు తనను తాను విడాల హృదయంపైన జాలిపైన మనస్సులో ఎదోలా పొగుడుకుంటూ మాలపేట సమీపించాడు.

పేదవాని దరిద్రంలా కారు చీకటి వికటాట్ట హాసం చేస్తూ దట్టంగా మాలపేటంతా వ్యాపించింది. మ్యూనిసిపల్ వారు వేసిన లైట్లు వున్నాయి—అవి పేరుకి మటుకే అలా ఉన్నాయి. అవి వెలుతురు విచ్చే లైట్లుకావు-చీకటితో రాజీపడి ఊరుకున్న లైట్లవి. సంవత్సరం మొత్తం



పైన ఏ గాంధీ జయంతి నాడో తప్ప తతిమ్మా రోజుల్లో వాటి జోలికి అసలే పోరు మ్యునిసిపాలిటీ వాళ్లు-అందాత అవి చీకటిలో ఎత్తుగా సన్నంగా ఇనుప స్తంభాల్లా మటుకు కనిపిస్తాయి.

రంగడు కొంపకు చేరుకోగానే ఎదురు చూస్తున్న పిల్లలు 'అయ్యా! . అయ్యా' అంటూ చుట్టూ చేరారు. తను తెచ్చిన కొబ్బరి బిరపీలు యిస్తూ ముద్దు పెట్టుకున్నాడు. బిరపీలు పట్టుకుని ఎంతో ఆనందంతో గెంతులు వేస్తూ లేని శక్తి కూడ గట్టుకుని దూరంగా ఓ మూలకు పోయి చప్పరిస్తూ కూర్చున్నారు.

వాకిట్లో వున్న గోలెండు నీళ్ళు పోసుకుని ఓ లుంగీ కట్టుకుని. చినిగిన బనీను పైన వేసుకుని హుషారుగా బయటకు వెళ్ళడానికి దాటితాడు. అలా వెళ్ళిపోతున్న రంగణ్ణి చూసి, "అట్టా పోతే ఎట్టా? కూడొండాలా వద్దా? అసలే పిల్లలు ఆకల్తో సుట్టుకుపోతున్నారు. ఎంతైనా దబ్బులిచ్చి ఎళ్ళు" అస్థిపంజరంలా వున్న సీతాలు పసివాడికి పాలిస్తూ నెమ్మదిగా అంది.

సీతాలు మాటలు చెవిలోపడ్డ రంగడు ఒక్కసారి వెనక్కి వచ్చి-సీతాలు ప్రక్క కూర్చున్నాడు.

"అరే మరచిపోయాను! ఇదిగో.... తీసుకో..." ఓ నాలుగు పావలాలు చేతిలో పెట్టాడు.

"ఇదేమిటి యింతే యిచ్చినావు! .. ముష్టి రూపాయలతో నానేటి చేసేది!" విర్లక్ష్యంగా. ఆ విర్లక్ష్యంలో తనలేమి తనాన్ని బతుకును కూడా అసహ్యించుకునే టట్లు అంది సీతాలు.

"ఈయేల బేరముంటేగా, ఇంతే దొరికినాది. నానేం చేసేది!" పీరపించిన సీతాలు కళ్ళల్లో కళ్ళు కలిపి, వాడిన గులాబి రేకుల్లాంటి బుగ్గలపై చిటికవేసూ చిన్నగా నవ్వడానికి ప్రయత్నిస్తూ అన్నాడు రంగడు.

"పాల్లే నరసాలు ఎప్పుడూ వున్నాయేగా. నరసాలకేం కొదవ....ఇంతకీ నువ్వు సెప్పు ఈ రూపాయికో నన్నేం సెయ్యమంటావ్!" భుజంపై మోడు బారిన చెట్టుకొమ్మలా వున్న రంగడి చేతిని తొలగిసూ సీతాలు సూటిగా అడిగింది.

"అదేంటే అలా అంటావ్! యీ ఏళ కూలి కెల్తానన్నావ్ ఆ రూపాయిన్నర ఏం చేసినా వేమిటి?"

"ఇదా నీ నిబ్బరం! ఈ యేల ఒక పూట కూలేసేసాను. ఆ కంట్రాక్టరు బాబు రెండో పూట పని కొందరికే యిచ్చినాడు నానా మంచిని ఈయేల తీసేసాడు—ఒక పావలా టీలకు పోగా అర్ధరూపాయే మిగిలినాది."

"అట్టాగా!"

"............"

"అయితే నా విచ్చిన డబ్బుల్తో బియ్యం కొని. నీ కూలి డబ్బులతో నేసలేవైనా తెచ్చి వండు. అనక సంగతి అవక సూసుకుందాం. ఇప్పుడే వత్తాను" తలకు చింకి తువ్వాలు కట్టుకుంటూ వెళ్ళిపోయాడు సీతాలు ఏదో సొనగడం ప్రారంభించింది. ఆ సొనగడం రంగడి చెవిలో పడక పోలేదు. అయినా వినీ విననట్లు మెల్లగా వెళ్ళిపోయాడు.

* * *

సుమారు రాత్రి తొమ్మిది గంటలవుతోంది.

మాలపేట కొంపల్లోంచి దీపాల వెలుతురు చీకటిని తరిమేందుకు శాయశక్తుల ప్రయాసపడుతున్నాయి. తాగి వచ్చినవాళ్ళ మాటలూ. పాటలూ వినబడుతున్నాయి. వాళ్ళ మీద నిశ్శబ్దంగా పేలుతున్న తుపాకీల చప్పుడు మన చెవులకు సోకదు.

సీతాలు మటుకు చంటివాడ్ని ఒడిలో వేసుకుని పాకలోంచి పరధ్యానంగా బయట వాకిట్లోకి చూస్తోంది, బయట్నించి వచ్చిన చిరుగాలిలో తైల సంస్కారం లేని జుత్తు ఎగిరి దీపపు కాంతిలో ఎర్రగా మెరుస్తోంది. శూన్యంలోకి చూస్తున్న సీతాలు మనస్సు ఒక్కసారి గతంలోకి జారిపోయింది.

• • •

అవి రంగడితో పెళ్ళికావిరోజులు.

అప్పటి సీతాలు వయస్సు పదహా రేళ్ళు.

ఎత్తుకి తగ్గ ఒళు.. దానిమ్మ గింజ ల్లాంటి పళ్ళవరుస. చారదేసి కళ్ళు.కనుల కింపైన చెక్కిళ్ళు. పిరుదల వరకు వ్రేలాడె నల్లటి త్రాచుపాములాంటి జడ- అప్పటి సీతాలు అంగసౌష్టవం.

సీతాలు లేడిలా చెంగు చెంగున గెంతు లేస్తూ ఎంతటి పనయినా యిట్టే చేసుకు పోయేది-సీతాలు అసలు పేరు సీత చని పోయిన తల్లికి గుర్తుగా వాళ్ళయ్య పెట్టిన పేరది-కాని, ఇంటా బయటా సీతాలు గానే పిలిచేవారు-అదే ఆఖరికి ఖాయ మయ్యింది కూడ పాల పొంగు వయ స్సులో రంగడితో పెళ్ళయింది. తాగడ మంటే అలవాటు లేని రంగడు తాను తెచ్చిన సంపాదనంతా సీతాలుకు యిచ్చే వాడు. దాపరికం లేకుండా మసలేవాడు- పెళ్ళయిన అయిదారు సంవత్సరాల వరకు పిల్లలు కలక పోవడంతో సీతాలు దిగాలుగా వుండేది- ఎట్లాగో కొన్నాళ్ళకు రావుడు కడుపులో పడ్డాడు. ఎంతో సంబరపడిపో యింది. మరో ఆరేళ్ళకు అయిదుగురి పిల్లల తల్లై కూర్చుంది-కాని ఆరోగ్యం మటుకు దెబ్బతిందనే చెప్పాలి. ఆ ఉత్సాహమూ. ఆ కళా హారతి కర్పూరంలా హరించి పోయాయి

ఇప్పుడు రంగడు చాలా మారి పోయాడు. తాగడం కూడ నేర్చు కున్నాడు. తెచ్చిన డబ్బులు ఇంటికి సరిగా యివ్వకుండా వుండడం కూడ బాగా నేర్చాడు. అంతేకాదు! అప్పుడప్పుడు విషాలో సీతాలు పై విరుచుకు పడు తుంటాడు కూడా! పిల్లల్ని పెంచడమే అన్నిటికన్నా పెద్ద చిక్కై కూర్చో వడంతో చిన్న చిన్న కూలి పనులకు కూడా పోతుంది. అయినా దినదినం అతి భారంగా గడ్డుగా గడుస్తోంది. పాత జీవి తాన్ని నెమరువేసుకుని అప్పుడప్పుడు సీతాలు తనలో తాను వూరట పొందడం పరిపాటయింది.

* * *

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు ప్రచు రణార్హము కానిచో త్రిప్పి పంగోరు వారు తగినన్ని స్టాంపులు అంటించిన కవర్లుజతపరచి పంపవలసినదిగా కోరు తున్నాము. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

కథలు ఫుల్‌స్కేప్‌సైజులో పది పేజీలు, వ్యాసాలు నాలుగు పేజీలు మించకుండా పంప ప్రార్థన.

—ఎడిటర్.

"సీతాలూ"

ఒక్కసారి ఉలుక్కిపడి సీతాలు వాస్తవ ప్రపంచంలోకి వచ్చింది. రంగడ్ని చూసి వడ్డించడానికి లేచి వెళ్ళింది. నిషాలో కనుబొమ్మలు అతికష్టంపై పైకెత్తేందుకు ప్రయత్నిస్తూ. అటూ ఇటూ తూలుతూ మలక మంచంపై కూలబడ్డాడు.

"సీతాలూ .. సీతాలూ. .వన్నంపెట్టె" మళ్ళీ కేకలేశాడు

"వామావా. కూడెట్టాను"

"జగమే మాయ .. బ్రతుకే మాయ" ఏవో కూని రాగాలు తీస్తూ అన్నంముందు కూర్చున్నాడు

చంటివాళ్ళ ఉయ్యాలలో వేసేందుకు వెళ్ళింది సీతాలు.

"ఏంటె ...ఇదేనేటి కూర?" ఒక్కసారిగా గట్టిగా అడిగాడు రంగడు.

"అవును మావా" నెమ్మదిగా. అతి భయంగా. పక్కనాటకు చేరబడి గుండెల్ని చేతితో పట్టుకుంటూ అంది సీతాలు.

"బొమ్మిడాలు తెచ్చి ఆ పోలిగాడు అమ్మేడు కదటే కొని కూరొండకుండా ఈ ఎనవ పకోడీలు కూడు ముందల పడేస్తావా?" తాగుడు వలన అసలే ఎరుపెక్కిన కళ్ళు మరింత ఎరుపెక్కుతుండగా కోపంతో అన్నాడు.

సీతాలు నోటంట మాట రాలేదు. పెదాలు వణుకుతున్నాయి.

"ఏవే నంజా. నిన్నే....బెల్లం కొట్టిన రాయిలా మాటాడవేం?" రెట్టించాడు రంగడు.

"నువ్వు యిచ్చేసిన డబ్బులకి కూరా నారా ఎట్టాగ వత్తాయి? ఇంకొక రేత్రే అయితే గెంజి మెతుకులు కూడా పోయదు. కొంపలోకి కూడూ బట్ట సూడోన్నిడి నుక్కేనుకునేందుకు ఎనుకాడవు. నా వుసురూ. పిల్లల వుసురూ ఎలా తగులుతాదో. పెళ్ళాం పిల్లల్ని సూడలేని పీ జనమం వున్నా ఒకటే ." దుఃఖానంతట్నే ఒక్కసారి వెల్లగక్కుతూ అన్నాదో లేదో సీతాలు చెంప ఛెళ్ళుమంది అసలే నీరసించిన కళ్ళు ఒక్కసారి బిగుసుకున్నాయి. దాంతో ఎప్పటో దాగున్న కన్నీటి బొట్లు నేలపై పడ్డాయి. బైర్లుకమ్మిన కళ్ళు తెరిచేలోపల రంగడి కాలు అన్నంగిన్నెను పైకెగరేసింది. మరుక్షణం కొంపంతా అన్నం మెతుకులతో నిండింది. అన్నం గిన్నె గోడకు తగిలిన శబ్దానికి పిల్లలు గొల్లుమంటూ లేచారు.చిరుదీపపు కాంతిలో సీతాలుకు ఏదో అంతా మసక మసకగా కనబడింది. తన జుత్తు రంగడి చేతిలో చిక్కుకుని వుండడం చూసి కంగారుపడి పోయింది సీతాలు. జుత్తును మరీ గట్టిగా నలిపి పైకుత్తుతూ.

"ఏటే నాయాలి పెలపెలమని పేలుతున్నావ్? నీకంత మలకనై పోయావె నంజా! ఇప్పుడు పేకే నాయాలి.... దొంగనాయాలి..."ఏవేవోతిడుతూ ఒక్క

పారి బలంగా చేతితో ముంజుకు కుదిపి ఓ తన్ను బలంగా తన్నాడు. ఆ తన్నుకు రెండడుగుల దూరంలో వున్న గోడపై పడి వెంటనే నేలపై కుప్పలా కూలింది.

నొసటిపై నెత్తురు చోటు చేసుకుంది. పైట స్థానం తప్పింది. జుత్తు ముడి విడింది.

సీతాలు అతికష్టంపై లేవబోయింది. పైటను సర్దుకోబోయింది. జుత్తును సరి చేసుకోబోయింది. చేయీ కాలూ వణుకుతున్నాయ్ తప్ప వాటి వాటి పనులు చెయ్యడం మానుకున్నట్లు ఎచ్చటివచ్చట వున్నాయ్.

మరి కాసేపటికి. అతి కష్టంపై ముఖాన్ని పైకెత్తి సీతాలు చూసేసరికి ఓ బంగారపు ముక్కుపోగున్న చిన్న రేకు డబ్బా పట్టుకుని తూలుతూ గుమ్మం దాటుతున్న రంగడు కనిపించాడు. వెళ్ళి ఆపబోయింది. బంగారపు ముక్కుపోగున్న రేకు డబ్బా తీసేసుకుందామనుకుంది. కాని కాళ్ళాడడంలేదు. నోటంట మాట రావటంలేదు. కళ్ళంట నీరు. నొసటంత రక్తం బొట్లుబొట్లుగా మటుకు నేలపై పడుతున్నాయి. తన రంగడ్ని ఆపి బుద్ధి చెప్పడానికి ఎవ్వరూ రావటంలేదు. ఎందుకు వస్తారు?

అవును ఎందుకు వస్తారు? ఎవ్వరూ సీతాలు గోడు పట్టించుకోరు. అందరూ ఒకటే రకంవాళ్ళు యించుమించుగా వరింగ యీ వేళప్పుడు అల్లర్లుకో నేమాలపేట కన్నీరు కారుస్తుంటాది. ఎవ్వరితగవులు వాళ్లు చూసుకునే సరికే తెల్లవారిపోతుంది. తనింటి ప్రక్కనున్న సూరిగాడు. సన్నాసిగాడు అసలే లేరాయె. వాళ్ళే వుంటె యింత వరకు రానిచ్చేవారు కాదు. బాగా బుద్ధిచెప్పి వుండేవారు. వాళ్ళిప్పుడు రైల్వే డ్యూటీలకు వెళ్ళిపోయారు. మరింకెవ్వరు వస్తారు?

ఎవ్వరూ రారు.

సీతాలు స్థితికి మేఘాలు మాత్రం రెండేసి బొట్లు రాలుస్తూ పోతున్నాయా. అన్నట్లు బయట చిటపట చినుకులు పడడం ప్రారంభించాయి.

చందాదారులకు మనవి

'జ్యోతి' సంవత్సర చందా కోరేవారు పన్నెండు రూపాయలు. దీపావళి ప్రత్యేక సంచికతో సహా అయితే పదహారు రూపాయలు. దీపావళి సంచిక రిజిష్టర్డ్ పోస్టులో పంపే పక్షంలో అయితే పదిహేడు రూపాయలు పంపవలసినదిగా తెలియజేస్తున్నాము.

సంచికలు సక్రమంగా మీకు చేరటానికి అడ్రసు వివరంగా వ్రాయండి.

మీ చందా మనియార్డరు ద్వారాగాని. డ్రాఫ్ట్ ద్వారాగాని పంపండి. వివరాలకు; మేనేజర్. జ్యోతి. 7 ఎ శివాజి స్ట్రీట్ టి. నగర్. మద్రాసు-600017కు వ్రాయండి.

—మేనేజర్.

కబంధ

చలసాని ప్రసాదరావు


తెలుగు వాళ్ళను మించిన త్యాగశీలురు, అమాయకులు లేరని ఈ వరకే ఎందరో తలనెరిసిన, పళ్ళూడిన పెద్దలు సర్టిఫికేట్లిచ్చి ఉన్నారు. పాలక వర్గాల్ని గడగడ లాడించటంలో అనుభవజ్ఞులం మనం. కనుక బుజ్జగించేందుకే మనకిది ఉగ్గుపాలతో వంటబట్టిన సుగుణమని మన పెద్దలు మనతో అవసరం వచ్చినప్పుడల్లా గుర్తు చేస్తుంటారు.

నిజమే! మన సంగతి మనకన్నా, మనల్నేలుతూ, చుట్టపక్కాలకు ఉద్యోగాలూ, పర్మిట్లూ ఇప్పించుకుంటూ, మేడలు కట్టుకునే ఈ పెద్దలకే బాగా తెలుసు మన ఈ సుగుణాల్ని క్యాష్ చేసుకుంటూ మన నెత్తిన కూర్చుని పెత్తనం చెలాయించటం కూడా బాగానే తెలుసు వీళ్ళకు.

మన జీవనాడులు వీళ్ళకు అవగతం ఎలానో, అలాగే వీళ్ళ గోత్రాలు ఢిల్లీలోని వీళ్ళ 'బాస్'లకు తెలుసు. వీళ్ళ పిలకల్ని పట్టుకోవటం, వాటిని కుదపటం లేదా—ఊడపీకటం ఎలానో కూడా వాళ్ళకు బాగానే తెలుసు. కనుకనే ఇక్కడ తెలుగు దేశం ఆందోళనతో భగ్గుమంటూంటే ఢిల్లీలోని బడా హీరోలు నిర్లక్ష్యంగా 'ఓం శాంతిః శాంతి' అంటూ వేద పఠనంతో కాలక్షేపం చేయగలుగుతున్నారు.

దెయ్యాలు వేదాలు వల్లించే సోషలిస్టు స్వర్ణయుగం మనది. ఈ దెయ్యాలకు ఓట్లిచ్చి, పీటలు వేసి, కొరివి చేతికిచ్చి, దాంతో తల గోకించుకునే అమాయకులం మనం. ఆ కొరివిని గుంజుకుని వాళ్ళ పీటల క్రింద పెట్టటం చేతగాక మనలో మనం తన్నుకు చస్తున్నాం ఈనాడు.

వెనకటికి గోబెల్స్ అని ఈ సోషలిస్టు దెయ్యాల మూల పురుషుడొకడుండేవాడు. ఎంత పచ్చి అబద్ధాన్నయినా వందసార్లు ఉద్ఘాటిస్తే మహా మేధావులు కూడా నమ్మి తీరుతారనేది వాడి సిద్ధాంతం. తెలుగు జాతి భవిష్యత్తు గొర్రె తోకలా మిగిలిపోవటానికి మూలం 'సమైక్యత'లోనే ఉందంటూ 'కలసి ఉంటే కలదు శోకం' అని వీళ్ళు దొరికినన్ని వాద్యాలూ సమకూర్చుకుని రాగ తాళయుక్తంగా వెనక పాడారు!



ఈనాడూ పాడుతున్నారు. తత్ఫలితంగా 'మనమంతా ఒక్కటే!' అనుకునే మేధావుల్లో కూడా చాలామంది ఈనాడు 'విష్ యూ ఎ హాపీ సెపరేట్ న్యూ ఇయర్' అనే దాకా రాగలిగారు.

కరణాన్ని కాటికి వెళ్ళినా నమ్మరాదని ఓ సామెత! వాళ్ళను మించినవాడు ముల్కీపత నిజాం నవాబు. తన రోజుల్లో తెలుగు వాడు తెలుగు మాట్లాడితే వాంతులు చేసుకుని శివాలు తొక్కిన వాడు నిజాం నవాబు. కోటిన్నర మందికి తెలుగు చదువుకునే జన్మ హక్కు లేకుండా అడ్డు పడ్డ వాడు నిజాం నవాబు వారి రక్తం పిండుకుని పాతాళాన్నందే పాతర్లు పెంచుకున్న వాడు నిజాం నవాబు. తెలుగు దేశాన్ని చీల్చి అందులో కొంత అత్త సొమ్ములా బ్రిటిష్ వాళ్ళకు ధారాదత్తం చేసిన వాడు నిజాం నవాబు.

''నిజాం సర్కారోడా! నాజీలను మించినోడా! గోల్కొండా ఖిల్లా క్రింద. నీ గోరీ కడ్తం కొడకో!" అని గర్జించిందా నాడు తెలుగు జాతి. అది ముల్కీ-నాన్ ముల్కీ భేదం లేకుండా తెలుగు జాతి పట్టిన ప్రతిజ్ఞ! ముల్కీ - నాన్ ముల్కీ భేదం లేకుండా నాలుగు వేలమంది తెలుగు బిడలు రక్తం ధారవోసి నెరవేర్చారా ప్రతిజ్ఞ!

అయినా వాడు పెట్టి వెళ్ళిన ముల్కీ చిచ్చు తెలుగు దేశాన్ని ఈనాటికీ భగ్గున మండిస్తూనే ఉంది. నిప్పును నీళ్ళతో గాక

పెట్రోలుతో అద్భుదమనే మహా నాయ కులు దాపురించారు మనకు.

తెలుగు వాళ్ళేగాదు, సామాన్యు లెపుడూ నిజంగా అమాయకులే. రాజ కీయాల లోతు పాతులు తెలియని ఈ అమాయకుల మధ్య చిచ్చు పెట్టటం సులభం. ఆ చిచ్చులోంచి పదవుల్ని పండించుకోగల ఘనులున్న దేశం మనది.

శతాబ్దాలపాటు వచ్చి బానిస వ్యవస్థలో త్రొక్కి పెట్టబడ్డది తెలంగాణా। ఆ శృంఖ లాలను వదిలించుకుని మహదానందంతో భవిష్యత్ కోసం పరికించిన జాతికి ఎదు రయ్యింది దరిద్రం, నిరుద్యోగం, నిరాశ।

అందుకు మూలం ఈ వ్యవస్థ।తొంభై మంది అర్థాకలితో చస్తుంటేనే గానీ పది మంది పరమాన్నం తినేందుకు అవకాశం ఇవ్వని ఈ దుష్ట వ్యవస్థ। అందుకు కార కులు పీటలెక్కి ఆ పదిమంది తరపున పెత్తనం వెలగబెట్టే మన మహా నాయ కులు.


ఈ వీర తెలంగాణా మూడేళ్ళనాడు మత్తు వదిలించుకుని లేచి నిలబడి హుాం కరించింది. రెండేళ్ళపాటు పాలకుల్ని ధిక్కరించి వీరావేశంతో పోరాడబూను కున్ననాడు గడగడలాడిపోయారీ మహా నాయకులు. తక్షణం ప్లేట్లు మార్చేసి పీడి తుల పాలిటి హీరోల్లా పోజులు పెట్టి ఉద్యమాన్నే పెడదార్లు పట్టించి జాతిలో ఒక భాగంపై మరో భాగానికి విషం నూరి పోసేరు. "నీ చేతిలోకి నీళ్లు రాకపోవటా నికి కారణం నీ అన్న ఆ నీళ్ళన్నీ భోం చేయటమేరా నాయనా।" అని భరణం స్టైలులో నీళ్ళనాడు తీర్పులిచ్చేరు.

తీరా సమయం రాగానే దొంగలంతా కలసి జాతిని జోకొట్టి. ఊళ్ళు పంచు కోవటంలో తమలో తాము సర్దుబాట్లు చేసుకుని పదవుల్లో దూరి సంపాదనలో పడిపోయేరు. జాతి పురోగమనం మాత్రం ఎక్కడిది దక్కడే గొంగళిలా మిగిలి పోయింది.

సరిగ్గా అదే కథ ఈ నాడు మరో రూపంలో పునరుద్ధృతం అవుతోంది.

ముల్కీ రూల్స్ వల్ల తమకున్న ఉద్యో గావకాశాలు పోతాయనే ఈనాటి, రేపటి నిరుద్యోగులు ఆందోళన నెవరూ అర్థ రహిత మనలేరు జాతి మధ్య విచక్షతను రెచ్చగొట్టే ముల్కీ రూల్స్ నెవరూ ఈ నాడున్న రూపంలో సహించనూ లేరు

కానీ. ఆవేశంలో అందరూ ఒకటి మరచిపోతున్నారు. ముల్కీ రద్దు చేయటం వలన గానీ ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పడ్డం వలన గానీ ఈ దరిద్రం నిరుద్యోగం మాయం అయిపోతున్నదా। అక్టోబర్ 72 నాటికి ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజీల్లో రిజి ష్టర్ చేయించుకున్న రెండు లక్షల ముప్ప య్యయిదు వేల మందికి ఉద్యోగాలు ఊడి పడ నున్నాయా। విడిపోదాం అని గర్జి



స్తున్న మన మహా నాయకులు ఇన్ని ఉద్యోగాలను ఎలా సృష్టించనున్నారు? వాళ్ళు అంత శక్తిమంతులే అయితే మరి ఇంత కాలం పెత్తనం చేస్తూ కూడా ఏమీ ఎందుకు చెయ్యలేకపోయినట్లు?

నిన్న గాక మొన్న కడుపు కాలిన నాలుగున్నర లక్షల మంది ఎన్జీవోలు ముల్కీ-నాన్ ముల్కీ భేదం లేకుండా 66 రోజులు పాటు సమ్మె చేస్తే ఈ నాడు వాళ్ళ పాలిటి ఛాంపియన్లలా పోజులు పెడుతున్న ఈ మహా నాయకులా నాడేం చేశారు. ఆనాడు ఎన్జీవోల కడుపులు కొట్టి లొంగదీసేందుకు నానా తిప్పలూ పడ్డ వాళ్ళా నేడూ-రేపూ మనల్నాదుకోనున్న ఛాంపియన్లు?

ఉద్యోగం దొరుకుతుందంటే అండమాన్లకు కూడా వలస పోగలవాడు తెలుగు వాడు. దున్నుకోటానికింత నేల దొరుకుతుందంటే దండకారుణ్యంలో కూడా కాపురం పెట్టగలవాడు తెలుగు వాడు. అలాంటి తెలుగువాడు అటు తెలంగాణాను గానీ, ఇటు ఆంధ్రను గానీ దోచుకుంటున్నాడనో, అన్యాయం చేస్తున్నాడనో అనటం ఏ నాటి పిచ్చిమైన నింద.

ఈ నిందలు పుట్టించే వాళ్ళే నిజంలో

దోపిడీదార్లు. ఏ ప్రాంతాలలో నయినా దోపిడీదార్లు పాలకులూ, వారి అండతో బ్రతికే వాళ్ళే గానీ సామాన్యులు గారు.

తమను కొల్లగొట్టుకుని ఆంధ్రులు బలిసిపోతున్నారని భ్రమ పడే తెలంగాణా వారు ఇటు రాయలసీమ గానీ, అటు శ్రీకాకుళం, విశాఖగానీ వెళ్ళి చూస్తే తమ కన్నా అన్యాయంగా ఉన్న అక్కడి పరిస్థితులకు చలించి పోకుండా ఉండలేరు. వాళ్ళను ఉద్ధరించేందుకే ఉన్నామనే చలువ దుస్తుల మహానాయకుల్ని అసహ్యించుకోకుండా ఉండలేరు.

అలాగే తెలంగాణా వారు దురాశాపరులు, బ్లాక్ మెయిలర్స్ అనే నాయకోత్తముల ప్రవచనాలు నమ్మే వారెవరైనా ఈ జాతి చరిత్ర పరిశీలిస్తే వాళ్ళు నిందించగలది స్వార్థపరులైన నాయకుల్ని, భూస్వామ్య వర్గాల్నే గానీ, తమ వంటి వాళ్ళే అయిన సామాన్య ప్రజల్ని గాదు.

జాతి అంటే, ప్రజలంటే నూటికి పది మందిగా వున్న భూస్వాములు గారు. ధనికవర్గం కాదు. జాతి భావాలకు ప్రతిబింబాలమనే ఈదగా కోరు నాయకులంత కన్నా కాదు.

నరజాతి చరిత్ర సమస్తం నరపీడనా పరాయణుల మయం. ఆనాటి తెలంగాణ ఉద్యమం, ఈ నాటి ఆంధ్ర ఉద్యమం కూడా ఇందులోంచి మినహాయింపు కాదు. విశేషం ఏమంటే ఆనాడూ, ఈనాడూ కూడా పీడితులు లేక ~ ఉద్యమ పీడకులే నాయకత్వం వహించి పెడ పట్టించగలగటం.

లేకుంటే ఈనాడిన్ని కబుర్లు తున్న నాయకులు ఇన్నాళ్ళూ పెత్తనం ఉండి దేశానికి ఒరగ బెట్టిందేమిటి?

ఇన్నేళ్ళలోనూ తెలుగుదేశానికి ప్రాజెక్టునన్నా సాధించగలిగారా? ప్రోరాడి సాధించుకున్న నాగార్జునసాగర్ ను ఉన్న దాంట్లో సగం పీరే వాడకంలోకి వచ్చేలా కుదింపజేసింది ఈ మహామ భావుల పెత్తనంలోనే గదా!

పోచంపాడు ప్రాజెక్టువల్ల రాగల ఫలితాన్ని దబ్బురేదని వంకపెట్టి నాలుగో వంతుకు కుదించిందీ ఈ ప్రజాసేవకులే కాదా!

దేశంలో పారిశ్రామిక ఆదాయం 18 శాతం ఉండగా మన రాష్ట్రంలో 7 శాతం ఉంటే పట్టనట్లు చూస్తూ కూర్చున్నదీ విన్నటి పాలకులే గాదా!రాష్ట్రంలో ఒక్క పరిశ్రమను స్థాపించినా కొన్ని వేలమంది

అయినా నూకాలు ఒప్పుకోలేదు. అయిష్టంగానే లేచింది వసంత. నూకాలు జంబుఖానా పరిచింది. చంకనున్న రెండు తలగడాలు ఓ వారగా పడేసింది. ఒక పక్క బాస్కెటు పెట్టి చెట్టు వెనకగా కూర్చుని బొడ్డులోంచి తమలపాకులసంచి తీసింది.

తలగడాలు సర్దుకుని సరస్వతమ్మగారు హాయిగా నడుం వాల్చారు. 'పాడు ఎండ కళ్ళలో పొడుస్తూంది కదే!' అని తిట్టుకుంటూ పక్కకి ఒత్తిగిలారు.

అదే క్షణంలో వసంత పైకి చూసింది. దట్టంగా వున్న పున్నాగ కొమ్మల సందులోంచి ఎండ మెరుస్తోంది. ఆకుల కదలికకా మెరుపులు రాళ్ళనగ మీద వెల్గి మెరిపినట్టు వుంది. వుండి వుండిఒక పువ్వు రాలుతోంది. దాన్ని చూసి 'అదిగో అక్కడ పడుతోంది' అంటూ పరుగెడుతున్నారు — సుందీ, శాంతీ. వసంత కూడా వాళ్ళతో పాటు నడవడం ప్రారంభించింది.

చేలగట్ల వెంట నడుస్తూ కబుర్లు చెప్పుకుంటూ ముందుకి సాగిపోతున్నారు.

"అలా చేలో దిగకు శాంతీ. ఏమేనా గుచ్చుకుంటాయి" అని హెచ్చరించింది- అస్తమానూ గట్టుమీంచి చేనులోకీ, చేనులోంచి గట్టుమీదికీ గెంతుతూ వస్తున్న శాంతిని.

"అదెప్పుడూ అంతే" అంది టీచరు చెయ్యి గట్టిగా పట్టుకుని నడుస్తున్న సుందరి.

"కొందరికలా గెంతడం పరుగులు పెట్టడం సరదా. అది అల్లరి కాదు" అంది వసంత—తన చేతిలో వున్న సుందరి చేయి కొంచెం నొక్కుతూ.

"మనం యింకా అలా వెడదాం. అటంకా బంతిచెట్లు అవీ వున్నాయి." అంది శాంతి.

"సరే నడు" అంటూ పక్కకి మళ్ళారంతా.

కళ్ళు మూసుకుందామని ప్రయత్నిస్తున్నారే గాని సరస్వతమ్మకి కంటిమీద కునుకురావడం లేదు. ఆవిడ వూహలన్నీ వసంత చుట్టూ వున్నాయి 'ఈ పిల్లది మహా గట్టిది. అనుకున్నారు. అనుకుంటూనే 'నూకాలూ యిలా కూర్చుని కొంచెం కాలు నొక్కవే' అని పురమాయించారు.

కొంచెం దూరంగా పోయి నోట్లో అక్షుత్తు వుమ్మేసి వచ్చి కూర్చుంది నూకాలు.

"మన్ని హాయిగా యీ ఆఫీసు దగ్గిర దింపుండకూడదూ ఆ సుబ్బారావు! నడిచి

సీరియల్

వడిచి కాళ్ళు నొప్పులు పట్టాయి' అన్నారు—

నూకాలుకి మాటల్లో దిగాలని లేన ట్టుంది. ఏం సమాధానం చెప్పలేదు.

"ఏమే నూకాలూ. అమ్మాయిగారు మహా గట్టిది కదూ?" కుతూహలంగా అడిగారు.

"మంచమ్మాయిగారు. ఆ పిల్లల్ని చూడండి. ఆవిడంటే ప్రాణం పెట్టే స్తున్నారు... పోయిన టీచరమ్మ ఉండేది-మ అల మాడ్చకుని"

"యింత నమ్మించి యీవిడేం చేస్తుందో...."

"అమ్మాయిగారికేం? అలాంటి వారేం కాదు ఆ పేళ అమ్మగారికి మాటిచ్చారు-పిల్లలు పెద్దాళ్ళయేనాకా వాళ్ళని వదలి వెళ్ళనని' ధీమాగా అంది నూకాలు.

"ఆ పింగినాదం. మాటిస్తే అంతే నేమిటే పిచ్చిమఃఅమా? రేపమ్మాయిగారికి పెళ్ళైమకో? అప్పుడు?"

దీనికేం చెప్పాలో తెలియలేదు. అలో చనగా తలబరుక్కుంటూ కూర్చుండి పోయింది నూకాలు.

సరస్వతమ్మగారు ఒక్క నవ్వు నవ్వారు.

"అదీ సంగతి. మన మేనేజరుగా రావిడ్ఃటే యిష్టపడేలా తోస్తూంది నాకు."

"అబ్బే! ఒప్పుకోరమ్మాయిగారు' ఖచ్చితంగా చెప్పేసింది నూకాలు.

"ఏమిటే నీకాధీమా? చూస్తూ వుండు సుబ్బారావు అమ్మగారిని అడుగుతాడు. అమ్మగారు వసంతని ఒప్పించి వాళ్ళకి పెళ్ళి చేస్తారు.' అన్నారు. సర స్వతమ్మగారు-యిక పడుకుని వాదించలేక లేచి కూర్చుంటూ.

"నాకెందుకో అమ్మయిగారికి నవ్వ దనిపిస్తుంది" నసిగేసింది నూకాలు.

అసలు నూకాలికి వూహలు వేరే వున్నాయి. అమ్మాయిగారు ఎప్పటికేనా ఈ యింటి కోడలై వుండిపోతుందని ఏదో పిచ్చి నమ్మకం ఏర్పడిపోయింది దానికి. ఇది యీ సరస్వతమ్మకి యిష్టం లేదని కూడా తోచింది. అందుకే ఎటూ చెప్పకుండా వూరుకోవాలని తాపత్రయ పడుతోంది.

"ఏరీ పీళ్ళంతా?" అంటూ సుబ్బా రావు వచ్చి అంబుకానాకి ఓ చివర కూర్చున్నారు.

'అదిగో అలా పడిపోయారంతా చెట్లూ పుట్టలూ చూసూ పిల్లలే అంటే వాళ్ళ కంటే అన్యాయం—సుబ్బారావూ యీ వసంత' అన్నారు సరస్వతమ్మగారు.

"పట్నంలో పెరిగిన వాళ్ళకింత విశా లంగా భూమి ఆకాశం కనబడ్డం కూడా వింతగా వుంటుందండీ" అన్నారు సుబ్బా రావు నవ్వేస్తూ.



''ఏమైనా వసంత మహా గడుసుది. పిల్లల్ని శాంతమ్మ నీ కూడా యిట్టే బుట్టలో వేసింది.'' నవ్వేస్తూనే అన్నారు సరస్వతమ్మగారు.

''అదేం మాటండీ. వాళ్ళని మెప్పించి కదా యిక్కడ వుండాలి?'' కొంచెం విష్తారం ధ్వనిస్తూ అన్నారు సుబ్బారావు.

''అవుననుకో. కాని యీ పిల్లది ఒక్క టీచరు పనికి ఒప్పుకుని యిల్లంతా చక్క దిద్దుతూందయ్యా!''

''అదికాదు బాబుగారూ'' అంటూ మాట మధ్యలో అడ్డం వచ్చింది నూకాలు ''అమ్మాయిగారు మహా మంచి మనస్సు కలవారు. శాంతమ్మ తల్లికి సౌకర్యంగా ఏ యిబ్బందీ లేకుండ అన్నీ చూస్తారు. మొన్నీమధ్య మధ్యాహ్నంపూట కూర్చొని పిల్లల గౌన్లన్నీ ముందేసుకుని బొత్తాములూ అవీ కుట్టేసినారు'' అంది నూకాలు

''అదే అదే- వచ్చిన చిక్కు. ఇన్నీ యిలా అలవాటు చేసేసి రేపు పుటుక్కున పెళ్ళిచేసుకు వెళ్ళిపోయిందే అనుకో.... అప్పుడో?''

''మీ కెందుకొచ్చిందా అనుమానం? వసంతేమైనా పెళ్ళిమాట ఎత్తిందా?'' తెలుసుకోవాలన్న ఆత్రం ఆగక అడిగారు సుబ్బారావు.

''చెప్పలేదోయి. అయినా పెళ్ళి వయస్సు దాటిపోలేదు. పెళ్ళి కాలేదు. చేసుకోదంటావేమిటి? ఇలా ఎవరింటిలోనో చాకిరీ చేసుకుంటూ ఎన్నాళ్ళుండిపోతుంది?'' అని ఎదురు ప్రశ్న వేశారు సరస్వతమ్మగారు.

''వసంత కేమండీ. ఎవరేనా కళ్ళ కద్దుకుని చేసుకుంటారు'' నెమ్మదిగా అన్నాడు సుబ్బారావు.

పూర్తిగా కళ్ళు విప్పి ఓ సారి యిదా కథ అన్నట్టు సుబ్బారావుకేసి చూశారు సరస్వతమ్మగారు.

''ఇంతకీ వీళ్ళంతా ఏరి?'' మళ్ళీ మొదట వేసిన ప్రశ్నే వేశాడు.

''అదిగో అలా వెళ్ళారు బాబూ. వచ్చేస్తునే వుంటారు'' అంది నూకాలు.

''అయ్యగారుకూడా యిప్పుడే ఊళ్ళోకి వెళ్ళారు. ఒచ్చేస్తూవుంటారు. నేనూ అలా వడుస్తాను'' అంటూ సుబ్బారావు కూడా వసంతా వాళ్ళు వెళ్ళినవేపు నడక సాగించాడు.

చేతులనిండా బంతిపూలు. చీరకొంగున పిల్లలు ఏరిన పున్నాగ పూలు. ముఖం అంతా చిరు చెమటలు. రేగిన ముంగురులు నుదుటిని అంటుకుపోయాయి వసంతకి. పిల్లలతో జాలీగా కబుర్లాడుతూ, వాళ్ళలోనే ఐక్యమయిపోయి నడుస్తూంది వసంత.

ముందు చాలా దూరంనుంచే చూశారు ఈ దృశ్యాన్ని రావుగారు ఓ క్షణం అలాగే నిలబడి చూశారు తనూ కొంచెం దూరంలో వారి వెనక నడవటం ప్రారం

ఖించారు. చేతిలో చిన్న కర్రతో గట్టు పక్కగావున్న చేలను కొడుతూ ఎక్కడో ఆలోచిస్తూ నడుస్తున్నారు.

ముందు మాటల్లోపడి నడుస్తున్న వసంతకాని పిల్లలుగాని అసలు వెనక్కి తిరిగేనా చూడలేదు. వారేం మాట్లాడుకుంటున్నారు. అంత చుట్టుపక్కల పట్టించుకోకుండా!'' అని ఆలోచిస్తూ నవ్వుకున్నారు- తనకెందుకీ కుతూహలం అని.

''టీచర్, ఈ పూలన్నీ ఏం చేద్దాం?'' ఆత్రంగా అడుగుతూంది సుందరి.

''దండ కడదాం'' అంది శాంత.

''ఎందుకు?''

''సరదాకి'' అంది శాంతి.

''నీకేం తెలియదు. దండ ఎవరికి?'' అడిగింది సుందరి.

''టీచరుకి వెడదాం'' అంది శాంతి

''సరే. ముందు మనం తప్పిపోయామని ఏ సుబ్బారావుగారో వెతుక్కుంటూ ఒచ్చేలోగా వెడదాం పదండి. మీ డాడీ కూడా వచ్చేస్తారు'' అంది వసంత.

ముందు సుందరి పరుగు లంకించుకుంది.

''నేను నిన్న పడతా'' అంటూ శాంతి వెనక పరుగెట్టింది. వసంత చేతులు నిండుగా ఉండడంతో చేలగట్టున మెల్లిగా నిలదొక్కుకుంటూ నడుస్తోంది.

''అబ్బా!'' అంటూ వేసిన అడుగు

కదపకుండా అలాగే నిలబడిపోయింది పాదంలో ముల్లు దిగింది. వంగడంతో చీరచెంగున వున్న పూలన్నీ కిందపడి పోయాయి చేతుల్లోని బంతిపూలు చిందర వందరగా పడిపోయాయి అలాగేగబ్టున కూర్చుండిపోయింది వసంత పాదం చేతుల్లోకి తీసుకుని ముల్లు ఎక్కడ దిగిం దోనని చూస్తూ

వెనకనే కొంచెం దూరంగా వస్తున్న రావుగారు రెండంగల్లో వసంతని చేరారు "అరె శ్రమపడి కోసిన పూలన్నీ పడిపో యాయే ఏదీ ఏమైంది?' అంటూ వసంత పక్కన క్రింద కూలబడ్డారు

'ముల్లు గుచ్చుకుంది'' అంటూ పాదం వదిలేసింది.

"అరెరె, అలా నేలమీద పెట్టకండి పాదం. ముల్లు దిగివుంటే యింకా దిగ బడిపోతుంది' అంటూ మృదువుగావున్న వసంత పాదాన్ని అంతకంటె మృదు వుగా తన చేతుల్లోకి తీసుకున్నాడు.

''ఒద్దండీ ఫరవాలేదు'' అంటూ పాదం విడిపించుకోపోయింది వసంత

"ప్లీజ్! నన్నొకసారి చూడనివ్వండి'' అంటూ జేబులోంచి రుమాలు తీసి పాదం జాగ్రత్తగా దులిపారు రావుగారు "చూశారా! ముల్లు కప్పిస్తూంది దీన్ని తీసేస్తేగాని ఈ పాదం నేలమీద పెట్ట కూడదు'' అని యిటూ అటూ చూశారు పక్కనే చేలోంచి ఓ చీపురుపుల్ల అందు కొని పాదం జాగ్రత్తగా మోకాలుపై పెట్టు కున్నారు చీపురుపుల్ల విరిచి దాన్ని వేర్పుగా పటుకారులాగా పట్టుకుని, ముల్లు తీసేశారు. ముల్లు చేలోకి విసురుతూ "నా ముల్లు నా కిమ్మనరుగద- కథలో లాగ'' అన్నారు నవ్వి.

వసంతా నవ్వేసింది.

పాదం ఇంకోసారి తుడిచి నెమ్మదిగా కిందికి దింపాడు

''ఇంత చిన్న పాదంతో యింత మోటుగా నడవటం తప్పు'' అన్నారు వసంత పాదాలవంక చూస్తూ

వసంత ముఖం సిగ్గుతో ఒక్కసారి ఎరుపెక్కింది. చీర కుచ్చెళ్లు తీసి పాదా లపై పరచుకుంది రావుగారు ముల్లు తీస్తున్నంతసేపూ ఆయన వేళ్ళని చూస్తూ కూర్చుంది వసంత ఎంత బలంగా ఎంత అందంగా వున్నాయి అనుకుంది. ఆ నిముషంలో ఆమె గుండెల్లో చిన్న ఒణుకు ప్రారంభమయింది. ఎందుకీ వ్యక్తి తనని ఆకర్షిస్తున్నాడు? అని భయ పడింది అతని గురించి విని అతనిరాక కోసం ఎదురుచూసింది. ఆయన వచ్చి నప్పుడే-ఈ యింట్లో పిల్లలకంటే తనని పరీక్షించే వ్యక్తి యింకోడున్నాడనుకుంది. ఈ ఆకర్షణ చాలా ప్రమాదకరం అని తెలుసు. అయినా ఏమిటి దీనికర్థం?'' అనుకుంది!

(సశేషం)



అబ్బాయిగారు-అమ్మాయిగారు

కొంపెల్ల విశ్వం

"సుబ్బారావు, సుజాత తొలి చూపులోనే ప్రేమించుకున్నారు."

"ఒకరంటె ఒకరికి చచ్చే యిష్టం."

"వారిద్దరూ కలసి చూడని సినిమా లేదు"

"సుబ్బారావుకి షర్టింగ్‌లు సుజాత సెలక్టు చేస్తుంది సుజాతకి సుబ్బారావు చీరలు కొంటాడు"

"సుబ్బారావు ప్రక్కన ఒక స్త్రీ ఉన్నది అంటే-ఆమె సుజాత. సుజాత ప్రక్కన ఓ పురుషుడున్నాడూ అంటే—అతను సుబ్బారావు."

"వారిద్దరూ ప్రేమించుకున్నారనుకోవటానికి ఇంతకన్న నిదర్శనం ఏం కావాలి?" ఇవన్నీ ఆ చుట్టు ప్రక్కల అందరి అభిప్రాయాలు అన్నాడు వాసు.

'ఆ చుట్టు ప్రక్కల ఎవరైనా సుబ్బారావును సుజాత తోటి, సుజాతను సుబ్బారావుతోటి కలిసి చూడలేదంటే వారు గ్రుడ్డివారయినా అవ్వాలి. లేదా ప్రాపంచిక విషయాలు పట్టని పరమ వైరాగ్యులయినా అవ్వాలి' అన్నాడు రమణమూర్తి

"అయితే సుబ్బారావు, సుజాత ప్రేమించుకున్నారంటారు. అంతేనా?" అన్నాన్నేను

"అంతేనా ఏమిటి నీ మొహం! మా కాలనీ అంతా కాలిన పెనంమీద నీటి చుక్కలాగ చుర్రుమంటుంటేనూ!" రమణమూర్తి.

"వెధవ పోలికా నువ్వూను! కాలిన

పెనంమీద నీటి చుక్క ఆవిరయిపోతుంది మరి వీళ్ళ విషయం అలాక్కాదుగా!" వాసు

"ఏదయితేనేం! ఇలా తిరిగితే ఏం బాగుంటుంది? పెళ్ళి చేసుకోవచ్చుగా!" అనుక్షణం సెంటిమెంట్స్‌తో వచ్చే నేను.

"ఏమిటి పెళ్ళా? సుబ్బారావు సుజాతను పెళ్ళి చేసుకుంటాడనే నీ ఉద్దేశం! ఒరే తంబీ! పేకలో నాలుగు క్వీన్స్ ఉంటాయిగానీ. సుబ్బారావు బుర్రలో సుజాత ఎనిమిదో క్వీన్ తెలుసా!"

"నిజంగా?"

"ఏమోరా! ఈ సారి సుబ్బారావు నిజంగానే ప్రేమిస్తున్నాడని నా అనుమానం సుజాత లాటి అమ్మాయి ప్రేమిస్తుంటే "

"నువ్ నోర్మూయ్ అసలు ప్రేమంటే ఏమిటో తెలుసా నీకు!"

"నీకు తెలుసేమిటి మహా!"

ఇలా అస్తవ్యస్తంగ సాగింది మా సంభాషణ. ఎంత కొట్టుకు చచ్చినా సుబ్బారావు సుజాతను ప్రేమిస్తున్నాడా, సుజాత సుబ్బారావును ప్రేమిస్తున్నదా? ఒకరంటె ఒకరు "ఇది 'గ ఉన్నప్పుడు పెళ్ళెందుకు చేసుకోరు? లేకపోతే పెళ్ళి చేసుకోకుండా ఇలాగే బాగుందనా' ఇలాంటి సందేహాలన్నీ మిగిలిపోయాయి

తర్వాత విషయాలెలా వున్నా, వారిద్దరి మధ్య ఉన్నది ప్రేమా, లేక కేవలం స్నేహమా అన్న విషయం తేల్చుకోవాలనుకున్నాం అందుకని ఒక ప్లాన్ కూడా సిద్ధం చేసుకున్నాం

"సుజాత కృష్ణ సినిమా అంటే పడి చస్తుంది సుబ్బారావు 'మందం'టే పడకుండానే చస్తాడు. అందుచేత ఆదివారం నాడు వారిద్దరి ప్రోగ్రాం చెడగొట్టి సుబ్బారావును బార్‌కి తీసికెడతారు వాసు, రమణమూర్తి సరిగ్గా అదేటయిముకి సుజాతను కృష్ణ సినిమాకు తీసికెళుతుంది మా చెల్లాయి ఇద్దరి ఉద్దేశాలు తెలుస్తాయి" ఇదే ప్లాను

మా చెల్లాయిని ఇందులో ఇరికించటం ఇష్టం లేకపోయినా సుజాత మనసు తెలుసుకోవాలంటే మా చెల్లాయి తప్ప మరెవరూ పనికిరారు అందుకని సరే నన్నాను.

• • •

అనుకున్న ఆదివారం తొందర పడి రాలేదు తొందరపడకుండాను రాలేదు మామూలుగానే వచ్చింది

సుబ్బారావు మందనేసరికి ఎగిరి గంతేసి, సుజాత సంగతి మరచి పోయి మాతో వచ్చేశాడు

సుజాత సుబ్బారావుకి తెలిస్తే ఎక్కడ తగులుకుంటాడోనని మా వారితో సినిమా కెళ్ళిపోయింది

ఆరుద్ర పరిభాషలో —

వాసు, సుబ్బారావు వీరులు కాబట్టి విస్కీ త్రాగుతున్నారు రమణమూర్తి భీరువు కాబట్టి బీరు త్రాగుతున్నాడు

నేను భీరువును కూడ కాదులా వుంది. అందుకే కాఫీ త్రాగుతున్నాను నెమ్మదిగ టాపిక్ కదిపాడు రమణమూర్తి అది చిలవలై పలవలై, కాలువై సుజాత దగ్గిర ఆగిపోయింది

"సుజాత! ఎ బ్యూటిఫుల్ గల్!" అన్నాడు సుబ్బారావు కొంచెం మత్తుగ

"అనుకోనీ. మనకేం బాధ! ఇంకా అనుకోనీ! బాగా అనుకోనీ!!"

"అది కాదు గురూ! మీ రిద్దరూ ప్రేమించుకున్నారని, త్వరలోనే పెళ్ళి కూడ చేసుకోబోతున్నారని అనుకుంటు న్నారు" చెప్పవలసిన విషయాన్ని నీట్ గ చెప్పాడు వాసు.

"ఏడిశారు. పెళ్ళా. ఇంకా ఏదయి నానా?" అన్నాడు సుబ్బారావు

"చూశావా. నేను చెప్పినదే కరక్ట్" అన్నట్టు నన్ను గోకాడు రమణమూర్తి.

జీవితాన్ని బొమ్మా-బొరుసుతో పోల్చుకోవటం శుద్ధ పొరపాటు!

మరి?! వెరీ సింపుల్. అంతా నటన! దట్సాల్"

(ఊరికేనే వచ్చిందేమో. కొంచెం ఎక్కువగానే పట్టేస్తున్నాడు. దొంగ పీనుగ)

"సుజాత, నువ్వు ప్రేమించు కున్నా రట, నిజమేనా గురూ."

"ప్రేమెవరు?" అంటాడేమోనని భయ పడ్డాను నేను కాని సుబ్బారావు కాన్షస్ లోనే ఉన్నాడు.

"ఎవరు చెప్పారు?" అన్నాడు.

"అందరూ అనుకుంటున్నారు" గొణి గాన్నేను

"కాదు సుబ్బారావ్! ఇన్నాళ్ళు ఆ అమ్మాయితో తిరిగి పెళ్ళి చేసుకోబోతే నలుగురు ఏమనుకుంటారు? పాపం ఆ అమ్మాయి గతేమిటి?" ధైర్యం చేసి అడి గాను నేను

"హ! హ! హ! హ!" తెలుగు సినిమా హీరో విలన్ నవ్వు నవ్వినట్లు నవ్వాడు సుబ్బారావు నవ్వి, గీతోపదేశం చేస్తున్న కృష్ణుడి పోజు పెట్టి—

"బ్రదర్! ఈ లోకంలో అందినదలా అనుభవించి వదలిన వాడే ధన్యుడు.

ఇప్పుడు మందుంది. ఇందులో ఉన్న మజా ఇక్కడ కొచ్చి కాఫీ త్రాగేవాడికి ఏకేం తెలుస్తుంది? అలాగే సుజాతుంది. సువర్ణుంది, ఉంకో ఉంకో అమ్మాయుంటుంది. ఎవరైనా సరే—అందినప్పుడు అందుబాటులో ఉన్నప్పుడు అనుభవించాల్సిందే! అంతేకాని, పెళ్ళి పెడాకులు అంటూ జీవితాన్ని తక్కువ చేసుకో కూడదు.

ఈ లోకంలో మీ లాగ ఉన్న వాళ్ళందరికి చివరకు మిగిలేది పెద్దసున్నా. ఆ సున్నామీ చుట్టూ గీసుకుని, ప్రపంచంలో ఉన్న ఏ అనుభవాన్ని ఆ బెరి దాటి మీలోకి రానీయరు. అందుకే మీరు ఫూల్స్!" అన్నాడు.

నాకు—అసలే వేడి కాఫీ వలన నాలుక పీకుతోందేమో, సుబ్బారావు మీద విపరీతమైన కోపం వచ్చింది సుజాత మీద ఎంతో జాలికల్గింది పాపం! సుజాత మోసపోతోంది ఈ సుబ్బారావు తనని నిజంగ ప్రేమిస్తున్నాడని పెళ్ళి చేసుకుంటాడని అనుకుంటోంది. ఇప్పుడు సుజాత గతేమిటి?

బిల్లు చెల్లించి బైటపడ్డాం. వాసు, సుబ్బారావు ఆటోలో వెళ్ళిపోయారు. నేనూ రమణమూర్తి నడుస్తున్నాం. రమణమూర్తి తీరు బరువులో ఏదో చెబుతున్నాడు కాని నా చెవులకు సుజాత ఏడుపు వినిపిస్తోంది

* * *

వాణి సినిమా నుంచి వచ్చి, నాకోసం ఎదురు చూస్తోంది. ఇద్దరం అన్నం దగ్గిర కూచున్నాం. కాసేపు వాణి ఏదయినా చెబుతుందేమోనని చూశాను ఇక నూడలేక సుజాత అభిప్రాయం తెలుసుకోకుండ ఉండలేక అడిగాను

"సుజాతనడిగావా ఈ రోజు?"


"లేదు."

"అడగలేదూ! నిన్న అష్టకష్టాలు పడి (ఏవో ఎనిమిది సరుకులు తెమ్మని అమ్మ దబ్బిస్తే వాటిలో కమిషన్ మిగుల్చుకుని) సినిమాకు పంపితే అడక్కుండా వస్తావా భాతృద్రోహీ!" అనేవాడిని మరొక సమయంలో అయితే. కాని ఇప్పుడు మూడ్ బాగాలేదు కాకపోయినా నాకు తెలుసు—నేనడక్కపోయినా ఇక ఆ సంగతి గురించి వాణి చెప్పటం మానదని.

"ఈ రోజున నేనేమీ అడగ లేదన్నయ్యా! సినిమా చూసి వచ్చానంతే! కాని మీరీ ప్లాన్ వేయటానికి ముందే సుజాత తన అభిప్రాయం నాకు చెప్పింది"

"మరా విషయం నాకు ముందే ఎందుకు చెప్పలేదు?"

"నేను చెప్పాననుకో! నా కొకసినిమా లాస్ అదీగాక సుజాత సినిమా కెళ్ళకపోతే సుబ్బారావు మీతో రాలేక పోయేవాడు. నంబర్ త్రీ—సుబ్బారావు అభిప్రాయం కూడ తెల్సుకోవాలనే కోరిక పుట్టింది నాకు. అందుకే చెప్పలేదు."



''సరేలే! సుజాత అభిప్రాయం చెప్పు!''

"ఉహూ! అదేం లాభం లేదు ముందు నువ్వు సుబ్బారావు అభిప్రాయం చెప్పు.''

"నోనో! లేడీస్ ఫస్ట్ ముందు నువ్వే చెప్పాలి!"

"ఎస్! లేడీస్ ఫస్ట్ కాబట్టి ముందు నేనే వినాలి"

ఎంతయినా వాణి నాకు చెల్లెలు సో- నాకున్న పట్టుదలకి కూడ చెల్లెలు చివరకు ఒక నిర్ణయానికి వచ్చి టాస్ వేయాలను కున్నాం. హెడ్‌నాది, వాణి నా తత్వం తెలి సున్నది కాబట్టి ఒకే ఒకసారి వేయా లంది

నేను క్వాయిన్ ఎగుర వేశాను వాణి మధ్యలో చేతితో కొట్టింది క్వాయిన్ దొర్లుకుంటూ పోయి, కత్తెర అడ్డువచ్చి, కత్తిర రెండు కాళ్ళ మధ్యలో గోడుగ నిల బడి పోయింది.

ఇద్దరం ఒకరి మొహాలు మరొకరు చూచుకున్నాం.

"నువ్వా కుర్చీలో కూచో! ఆ కాగితం తీసుకుని సుజాత అభిప్రాయం రాయి. నేనీ కుర్చీలో కూచుని, ఈ కాగితం తీసు కుని సుబ్బారావు అభిప్రాయం రాస్తాను. లెటజ్ ఎక్స్ఛేంజ్ దెమ్? ఓకే!" అన్నాను.

"ఓకే!" అంది కుర్చీలో కూచుంటూ కాని అంతలోనే అనుమానం వచ్చి నట్లుంది

"ఇదుగో అన్నయ్యా! నీ లాయర్ తెలివి తేటలన్నీ ఉపయోగించి అసలు విషయం కాకుండ ఏదో చెత్తరాసి నాకిద్దా మని ప్రయత్నించావా, చూసుకో!" అనే సింది వాణి.

"ఛ! ఛ! అలా చేయనులే" అన్నాను రాయటాని కుపక్రమిస్తూ

కాసేపటిలో ఇద్దరం కాగితాలు మార్చు కున్నాం నే నిచ్చిన కాగితం ఒకసారి చూసుకుని తన గదిలోకెళ్ళి పోయింది వాణి

మనిషి ఎదురుగ నుంచుని చెబుతున్న ట్లుంటుంది మా వాణి ఉత్తరాలు రాస్తే!" ఈ ఉత్తరం కూడ అలాగే వుంది.

"అన్నయ్యా!

ఒక రోజున లేదీ గుర్తు లేదు పుకార్లెక్కువగ వినిపించి సుజాత నడి గాను "నువ్వూ సుబ్బారావు ప్రేమించు కున్నారట నిజమేనా!" అని.


"ఎవరు చెప్పారు?" ఎదురు ప్రశ్న వేసింది సుజాత

"నా కొళ్ళు మండింది ' ఎవరు చెప్ప లేదు—అని అడుగు" అన్నాను.

"చెప్పనీ! పనేం లేకపోతే ఏం చేస్తారు?"

"మీ రిద్దరూ తిరిగితే తప్పు లేదుకాని, వాళ్ళు చెప్పుకుంటే తప్పొచ్చిందా!" అడి గాను నేను

"ఏమిటే! ఒకబ్బాయి అమ్మాయి కలిసి తిరిగితే తప్పా! నీకు బొత్తిగ కల్చర్ తెలిసినట్లు లేదు ' అం



"అయితే మీ ఇదరి మధ్య ఉన్నది వటి స్నేహమేనా!'' నేనడిగాను

'స్నేహమా, పాడా!''

"స్నేహమూ కాదూ! ప్రేమా కాక స్నేహమూ కాక మరేమిటి?''

''ఫాషన్'' అంటూ తన అభిప్రాయాన్ని చెప్పుకొచ్చింది సుజాత

"సుబ్బారావు ఎర్రగ బుర్రగ, పర్లేదు బాగానే వుంటాడు ఈ సుబ్బారావును పట్టుకుని తిరిగాననుకో! ఇక బాడీ గార్డులా పనిచేసి మన ట్రబుల్సన్నీ తీరుస్తాడు చూడు! ఈ చీర సుబ్బారావు కొన్నదే మనం ఊరికే అతని బట్టలు సెలక్ట్‌చేస్తాం కాని అతను—మనకి సినిమాలు చూపిస్తాడు. పార్కులకి తీసికెడతాడు. మన కోసం డబ్బు తగలేస్తాడు. నీకో రహస్యం తెలీదు. ఆడది ప్రక్కన వుంటే (అమె భార్య కాకుండా వుంటే) అప్పు చేసయినా సరే ఖర్చు పెడతారీ మగవాళ్ళు. పిచ్చిదానా! శకుంతల రామ్మూర్తినీ, పద్మజ ప్రభాకరాన్నీ ప్రేమిస్తున్నారను కుంటున్నావా? ఇలా మనవెనకబడ్డ ప్రతి వెర్రి వెధవనీ ప్రేమిస్తున్నా రనుకుంటున్నావా? ఇలా మన వెనకబడ్డ ప్రతి వెర్రి వెధవనీ ప్రేమిస్తూ కూచుంటే ఇంకేమయినా వుందా? వాళ్ళు వెనక పడ్తున్నారు మనం పడనిస్తున్నాం అంతే? దట్సాల్!'' అంటూ వెళ్ళిపోయింది సుజాత.

—వాణి ''

ఉత్తరం పూర్తి చేసి ఏదో ఆలోచనలో ఉండి పోయాను వాణి నేను రాసిన ఉత్తరంతో తన గదిలో నుండి వస్తూ అదోలా నవ్వింది ఇంకేమీ చేయలేక నేనూ అలాగే నవ్వాను. ❋

మరో ప్రపంచం

వైషమ్యాల శాఖను ఉపసంహరించి
సస్యశ్యామల దేశాన్ని చూడాలని కోరుకోవాలి
విభేదాల విలయ తాండవం నిర్మూలించి
సుఖశాంతుల సదర్మ తీనెల కొల్పాలి
అవినీతి, అన్యాయమనే
దుర్భేద్యపు శిఖరాలను పడగొట్టి
శాంతి, సత్యంయనే మహాప్రస్తానం స్తాపించాలి
జాతి, మతబేధాలు విడగొట్టి
మానవతను విలువ నివ్వాలి
అశాంతి, హింసల నదిమిపెట్టి
ప్రశాంతిలో అహింస ఆచారణ కావాలి
నిరాశ, నిస్పృహల నొడిలిపెట్టి
కులీనుడు గొప్ప కళాకారుడు కావాలి
దురాశ   దుర్భోధలను పెడచెవిని పెట్టి
కలేజాలేని వాడు కథానాయకుడు కావాలి.
మౌనాన్ని, మానాన్ని భంగపరుపకుండా
నిజాన్ని గుర్తించే సత్యశీలుడు కావాలి
ఇలాంటి కీర్తిని గడించుకొని
అభివృద్ధితో గుణించుకొని
మహాశీయులు మరోప్రపంచం సృష్టించాలనుకున్నారు
కాని, దీని పర్యవ్యసానం తలక్రిందులైంది
మరో ప్రపంచపు పునాది
మలినమైన సమ ధిలా నిలబడింది

—కె. రామ్‌బాబు.



యువర్స్ అనఫెయిత్ఫుల్లీ

పాలకోడేటి సత్యనారాయణరావు

నువ్వుత్త ఫూల్‌వే కృష్ణా!

లావణ్య ఈ మాట అంటుందని నేను అనుకోనిది గాదు. ఆ మాట కనీసం రెండు నెలల క్రితం, పోనీ మూడు నెలల క్రితం అనాల్సింది. ఆ వేళ ఆ మాట అనేసి ఉంటే ఈ వేళ నన్నింతమంది ఫూల్ అనేవారు కాదు కానీ లావణ్య అలా చేయలేదు.

నా చేతులు పూర్తిగా కాలిపోయాక-
నా జీవితం పూర్తిగ తెల్లవారిపోయాక-

నా ముఖం పూర్తిగ నవ్వులపాలయి పోయాక-

నా హృదయం ముక్కలు ముక్కలయి పోయాక-

ఆ రోజున లావణ్య అంది నువ్వు త్త ఫూల్‌వే కృష్ణా!' అని!!

ఈ మాటే అరుణ అంది అపర్ణ అంది. అటికి కన్నతల్లి కాకపోయినా కంటికి రెప్పలా నన్ను పెంచిన అత్త గారూ అదే అంది ఎటొచ్చీ భాష లేదా, భావం ఒకటే!

"నీ కసలు బుద్ధుందా?" అరుణ.

"మతిపోయిందేమిటీ?" అపర్ణ.

"ఇదేమిటమ్మా, ఇలా చేశావ్?" అత్తగారన్న పలుకులివి. ఆ పలుకులతో బాటు ఆవిడ కళ్ళు చెప్పకనే ఎన్నో కథలు చెప్పాయి ఆ పలుకులలో ఆవిడ పడిన బాధ ఉంది, ఆవిడ అనుభవించిన వ్యధ ఉంది ఆ మాతృదేవత మమత. ఆ మూగబాధ వెలికివచ్చి ఆవిడచేత అనిపించిన మాటలివి "నా తల్లివను కున్నాను కృష్ణా! నువ్విలా అన్యాయం చేస్తే ఎలా?"

కానీ ఏం చేయను?

"రెణ్ణెల్ల క్రితమే ఈ సంగతి నాతో చెప్పలేకపోయావుటే?" అంది లావణ్య. ఔను. రెణ్ణెల్లక్రితం ఈ సంగతి చెప్పి వుంటే. కనీసం లావణ్యతో చెప్పివుంటే జీవితం ఇంకోలా ఉండేదేమో!

కానీ ఈ నాడు నేను చేసినది అనుకోను నేను

లోకం నా చర్యను విరసిస్తే విరసించనీ. కానీ నాకు తెలుసు, నేను వెళుతున్న మార్గం నాకు సరి అయినది. ఇంతకీ నేను చేసింది మాత్రం ఏముంది గనుక? నా భర్తకూ, నాకూ పడదని భావించాను ఈ చెర ఎన్నాళ్ళు భరించడం నా తరం కాదనుకున్నాను.

అంతే! కోర్టులో విడాకులకు అప్లయి చేశాను

ఇదేమైనా తప్పా??

—తప్పే అంటున్నారు అందరూ కానీ వాళ్ళకేం తెలుసు??

♦ ♦ ♦

"కృష్ణణి ఒకయ్య చేతిలో పెట్టేస్తే, నాకేం ఇంక! కృష్ణా రామా! అంటూ గడిపేయొచ్చు కాలాన్ని" నాన్న ఈ మాటలు రోజుకో అయిదాపు సార్లన్నా అనేవాడు

అమ్మ అంతే! "నీ కెందుకే ఈ గోలంతా, వెళ్ళి ఏదయినా చదువుకో! రేపో మాపో ఎలాగైనా తప్పదు నీకిది! ఆ తర్వాత నీ యిష్టం' వంటింట్లో ఏదయినా చేయడానికి వెళితే అమ్మ చెప్పే రామాయణం అర్థం ఇది!

ఇంతకీ మూడు సంబంధాలు చివరిదాకా వచ్చి తప్పిపోయాక ఇదుగో ఈ

'అయ్య' దొరికాడు నాకూ. నా ప్రాణానికీ।

'మంచి సంబంధం' అన్నారు పెళ్ళి కుదిర్చిన పెద్దవారు. 'ఘనంగా చేశారు పెళ్ళి' అన్నారు పెళ్ళికొచ్చిన వారు 'ఎంతైనా ఆ వంశమే అంత।' చేసిందంతా నాన్న అయినా, దాని కంతా వంశమే అన్నారు ముసలివాళ్ళు

ఆ అయ్య పేరు మాత్రం ఓ ఇరవై అక్షరాల తర్వాత 'మూర్తి' ఆయన

పెళ్ళయిన రోజునే అన్నీ కాపిద్దాం

లోని వారు వచ్చినంత మంది చచ్చాక బతికినంతమంది బతుకుతారు ఆ బతికిన వాళ్ళలో అందరూ తలోదారి అవుతారు అయ్యా! అలంకార శాస్త్రజ్ఞుడా! వీకు జోహార్లు!!

ఇంతకంటే ఎవరయ్యా మంచి ఉపమానం ఉపయోగించగలిగేది!

మా సముద్ర ప్రయాణం మొదట్లో ఎంతో ఆహ్లాదకరంగా సాగింది ఎంత అంటే

* * *

పతనం అనేది మనిషిలో మొదలవకూడదే కానీ మొదలయిందంటే జారుడు మెట్లమీద జారిపోయినట్లే' సిల్లీ పనులు చేసే భర్తను అతి జాగ్రత్తగా వశపరచుకోవటంలోనే వుంది భార్య శక్తంతా'

అనుకొని. అన్నీ కావిచ్చేశారు. సంసార సాగరంలోకి తోసేశారు ఇద్దర్నీ ఒకే తెప్పమీద. సాగరం అని సంసారాన్ని ఎవరు పోల్చారోగానీ ఆయనెవరికో జోహార్లు అర్పించాల్సిందే తప్పదు. సముద్రంలో పడవ ప్రయాణం చేస్తుంటే సముద్రం ప్రశాంతంగా ఉంటే ప్రయాణము సుఖంగా ఉంటుంది అ ల లు ఎక్కువైతే అలజడులు ఎక్కువౌతాయి తుపానే వచ్చిందంటే తెప్ప తునాతునకలవుతుంది. తప్పదు. ఆ తర్వాత తెప్ప

"రేపు నేను సె ల వు పె ట్టా ను' మూర్తి.

"ఏం కథ?" నేను

"కథకేముందీ, మామూలే! కానీ కథానాయకురాలు "

"మామూలు ఇవ్వదుట"

"అలా అయితే కుదరదు సెలవు కాన్సిల్ చేసుకొని "

"ఆపీసుకు పెళ్ళిపోండి నే వద్దన్నానా?"

"నిజంగానే పెళ్ళిపొమ్మంటున్నావా"

"ఆఁ...."

"అదేం బాగోలేదు. భర్త కోరేది చేయడం భారతనారి కర్తవ్యం!"

"వరుడా, ఏమి నీ కోరిక?"

"ఒక మార్నింగ్‌షో, ఒక మాట్నీ షో"

"అంతేనా?"

"ఆ తర్వాత దేవి అనుగ్రహం. తృప్తివి ప్రాప్తం"

"సరే అయితే ఒక షరతు"

"కోరికలు దేవతలు బేషరతుగ అనుగ్రహించాలి"

"పైగా ఇదో షరతా!"

"షరతుకాదు కోరిక"

"సరే అయితే కొన్ని సవరణలు. మార్నింగ్ షోలోగానీ, మాట్నీలోగానీ దేవివి కారణ రహితముగ స్పృశించుట నిషిద్ధము."

"కారణ రహితముగ గదా! షరతుకు లోబడుతా!"

"అమ్మ— కారణ రహిత మనేది నేనే నిర్ణయిస్తాను!"

"అంటే టీ ఇస్తేతాగుతావ్‌కానీ"

"గోల్డుస్పాట్ ఇచ్చినా తాగుతాను"

"ఇది ఘోరం!"

"ఇంకోటి మార్నింగ్ షో తర్వాత గానీ, మాట్నీ తర్వాతగానీ ఇంకో షో కావాలనడం నిషిద్ధం"

"కావాలనకుండా దేవి అనుగ్రహిస్తే ధన్యుణ్ని!"

"ఆలోచిస్తాం!"

అంతే, ఆ తర్వాత ఆలోచించవిచ్చే వారుకాదు సినిమానుంచి సినిమాకు. ఆ తర్వాత ఇంటికి. ఆ తర్వాత యింకో సినిమాకు. అంతా అయేసరికి ఒళ్ళు హూనమయిపోయేది ఇలా ఒక రోజో రెండు రోజులో అయితే ఫర్వాలేదుగానీ

* * *

"ఒంట్లో బాగుండటం లేదా"— మూర్తి.

"నీరసంగా ఉంది"— నేను

"ఏం సంగతి?"

"లేవగనే కక్కున్నాను"

"అంతెవడు తినమన్నాడు?"

"అంతెవడు తిన్నాడు! నే నసలు అన్నం తినలేదు"

"అయితే పైత్యం చేసిఉంటుంది"

"మీకయితే పైత్యమే చేసింది. కాదనను కానీ నాకు"

"అమ్మ దొంగా! అదా సంగతి?"

"ఏది?"

"అదే!" మనసుకు గిలిగింతలు శరీరానికి పులకింతలు

రోజులు ఎంత హాయిగ గడుస్తా యనుకున్నా నేను

* * *



ఒకసారి సినిమాకు వెడితే లావణ్య కనిపించింది. ఆయనకు పరిచయం చేశా. లావణ్య వాళ్ళ చెల్లెల్ని పరిచయంచేసింది. ఆ చెల్లెలు పేరు ఛాయట! ఆ సంఘటనకు ఇంత ప్రాముఖ్యత వస్తుందనుకోలేదు నేను.

ఆ తర్వాత ఏమయిందంటే. ఒక రోజు ఆయన లావణ్య ఇంటికి వెళ్ళారట. ఈ సంగతి ఆయనే చెప్పివుంటే బాగుండేది. కానీ లావణ్య చెప్పేసరికి మనసు చివుక్కుమంది. ఎందుకొచ్చారని అడిగా. ఛాయకు ఉద్యోగం ఇప్పించారట. తన పర్సనల్ అసిస్టెంట్‌గా!

ఈసారి మరీ భగుమంది నాకు.

గ్రాడ్యుయేట్ కావాలంటే నేను గ్రాడ్యుయేట్‌ను.

పోస్ట్‌గ్రాడ్యుయేట్ కావాలనుకుంటే నేను పోస్ట్‌గ్రాడ్యుయేట్‌ను.

ఇంతకంటే పి. ఏ. కి అర్హతలు అక్కర్లేదనుకుంటాను! పోనీ 'పర్సనల్' అంటే నా కన్న ఆయనకు ఇంకెవరు పర్సనల్?

ఇదంతా బాగుండలేదన్నాను. ఆయనంతా విని నవ్వారు. నవ్వి నెమ్మదిగా అన్నారు. 'కృష్ణా! విషయం బాగలేదు - కానీ ఛాయ బాగుంటుంది మరి!''

ఆయన అదొక్కటే చెప్పినా, ఆయన చెప్పని కధలు నాకు తెలిసాయి.

ఈసారి నా మనసు మండలేదు. హృదయం బద్దలవలేదు. కానీ కంట మ్మట నీళ్లొచ్చాయి. అదీ ఛాయ బాగుం దన్నందుకు కాదు. ఆయన దృష్టికి నేను బాగుండటం లేదన్న నిజానికి!

నిజమే. గర్భిణీ స్త్రీ మొదట్లో అందం గానే ఉంటుంది. ఆ తర్వాత అసహ్యంగ ఉంటుంది. నా దశ ఇప్పుడు రెండోదే నేమో!!

* * *

పతనం అనేది మనిషిలో మొదలవ కూడదే కానీ మొదలయిందంటే జారుడు మెట్లమీద జారిపోయినట్లే. అధోగతికి పోవటం జరుగుతుంది. ఖచ్చితంగ అదే జరిగింది మా ఆయన విషయంలో.

ఛాయకు ఉద్యోగం ఇవ్వటంతో మొద లయిన ఈ 'అఫైర్' ఛాయను మా ఇంటికి తేవటంతో శిఖరాన్ని చేరుకొంది. మా ఇంటికి ఛాయ వచ్చిన రోజున ఛాయను మొదటిసారిగా నా ప్రతిద్వం దిగా చూశాను.

ఛాయ వైజయంతిమాలలాగా లేదు

అలాగని ఛాయ హేమమాలిని లాగా లేదు.

ఆఖరికి తెలుగు సినిమాలో అరక్షణం కనిపించి పేటాడగలిగే ఎక్స్ట్రాలాకూడా లేదు.

ఛాయ ఛాయలా ఉంది. నల్లగ ఉంది. కానీ నలుపులో నాణ్యత ఉందంటారు. కానీ ఛాయలో నాణ్యత లేదు.

ఛాయ సన్నగలేదు. మొదలు, చివర నరికేసిన అరటి స్థంభంలా కిందనుంచి పైదాకా ఒకటే లావుగ వుంది.

ఛాయకు వంపుసొంపులు లేవనను. కానీ అవెక్కడున్నాయో వెతుక్కోవా ల్సిందే- తప్పదు! ఇలాటి ఛాయ నాకు 'అప్రొషిషన్ లీదర్లా' ఉందంటే నా ఒంటికి కారం పూసుకున్నట్లయింది.

ఏమిటీ మగాళ్ళు? పిల్ల దేన్ని చూసి ప్రలోభపడతారు? అందమా? రంగు రుచి వాసనా ఏమీలేని ఛాయను ఈయన దేన్ని చూసి ప్రేమించారో. పోనీ కామించారో బహుశా ఆ భగవంతు డయినా చెప్పలేకపోవచ్చును.

పోతే కలివిడితనమా? ఏ ఆడదైనా కలివిడిగనే ఉంటుంది. అంతమాత్రాన ఛీ ... ఇంకేముంది ఛాయలో? భగవాన్! ఎందుకు నేనంటే కక్ష?

ఇంత అనుకున్నాగానీ- ఛాయకు కాఫీ ఇచ్చాను. కూర్చుని కబుర్లు చెప్పాను. వెళ్ళేటప్పుడు నుదుట కుంకుమ దిద్దాను. 'మళ్ళీ ఎప్పుడైనా రండి' అన్నాను. అన్నట్లుగనే వచ్చింది నేను ఇంట్లోలేన ప్పుడు!

లావణ్య ఇంటికి వెళ్ళి సాయంత్రం కొంత చీకటిపడ్డాక ఇంటికి వచ్చాను పిశ

పంతో, విస్పృహతో అడుగులేసుకుంటూ. సాధారణంగా ఆ సమయానికి ఇంటికి రాని ఆయన ఆ సమయంలో ఇంట్లో ఉండడంచూసి ఆశ్చర్యపోయాను.

'తొందరగనే వచ్చేశారే?''

ఆయన నవ్వారు. "ఛాయ వస్తానంది ఇంటికి, అందుకని!''

"ఇంకా రాలేదా అయితే?''

''వచ్చింది. నీ కోసం ఇంతసేపు చూసిచూసి ఇప్పుడే వెళ్ళిపోయింది.''

అబద్ధం. అసలు ఛాయ వచ్చింది నా కోసం కాదు. చూసి చూసి వెళ్ళట మనే ప్రశ్నే లేదు. ఇదంతా కుట్ర! మా ఆయన అల్లిన గూడలో ఛాయ పడిపోయింది. లేకపోతే వైస్‌వెర్సాగ ... ఏమో!

బెడ్‌రూంలోకి వెళ్ళాను భారమైన మనస్సుతో. ఆ పక్కనుచూస్తే అసహ్యమేసింది. ఇక్కడే.... ఇక్కడే. నో. ఇలా జరగడానికి వీల్లేదు.

అదే అన్నాను ఆయనతో ఆ రోజు రాత్రి. ఆయన దోషి తల వంచుకుని కూర్చున్నారు.

''ఏమీ మాట్లాడరేం?

''ఏం మాట్లాడమంటావ్?''

''అదే. జరిగిందంతా అబద్ధమని చెప్పండి'' నా కంఠంలో బాధ నాకు తెలుస్తూనే ఉంది.

ఆయన ఉలకలేదు. పలకలేదు.

''అయితే జరిగింది నిజమేననయినా చెప్పండి''

''కృష్ణా!'

"నన్నలా పిలవకండి. నా కసహ్యం వేస్తోంది."

''ప్లీజ్!''

"ఏమిటి ప్లీజ్? మీరు 'కృష్ణా!'....

*** డాగ్ గేమ్**

"మన గురునాథం చేతివ్రేళ్ళు తెగిపోయాయట పాపం! ఎందుకని?

''ప్రక్కింటి వాళ్ళ కుక్కకు ఎన్ని పళ్ళున్నాయో చూద్దామని దాని నోట్లో చెయ్యి పెట్టాడట''

''అయితే?'

''ఆ కుక్క వీడి చేతికి వేళ్ళున్నాయో చూద్దామని నోరు మూసుకుంది.''

—ర. కిరెడ్డి నాయు, కాకినాడ-8

అంటే నా శరీరం పులకరించి పోయే రోజులు పోయాయి మీరు దగ్గరకు తీసు కుంటే చాలుననుకునే రోజులుపోయాయి. మీ బిడ్డకు నేను తల్లిని ఔతున్నందుకు గర్వపడిన రోజులు పోయాయి....''

''క్రృష్ణా! ప్లీజ్....''

''నన్ను చెప్పనివ్వండి. ఆపకండి. ఈ వేళ మీరు 'కృష్ణా!' అంటే నావంటి మీద జెర్రులు పాకుతున్నాయి. మీరుదగ్గి రగ రమ్మంటే ప్రాణం తీసుకోవాలనిపి స్తోంది. మీ బిడ్డకు తల్లినౌతున్నందుకు క్షణక్షణం ఏడుస్తున్నాను ఈరోజు .'' ఆవేశపడుతూ అన్నాను నేను.

''ఆవేశపడకు. నా మాట విను....''

''వినను ఎందుకు వినాలి నేను? మీరు నాకేమవుతారని?.... మీ రిప్పుడు నాకేమీ కారు!... ''

''కృష్ణా!''

''కృ ష్ణా కాదు మీ రనాల్సింది. 'ఛాయా!' అని! ఛాయఛాయలా మీ నీడలా ఉండాలనుకొన్నారేమో కానీండి. ఇంటిదగ్గిరమాత్రం కుదరదు ఆ సంగతి మీకు స్పష్టంగా చెబుతున్నాను, ఛాయ నీడ మీమీద పడటం జరిగిపోయింది. మీ మనసంతా ఇపుడో డస్టబిన్. కానీ ఇది నా ఇల్లు, ఈ ఇంటిమీద ఛాయ నీడ పడకూడదు. ఒకవేళ అలాగే జరిగితే.''

''ఆవేశ పడకు కృష్ణా! నా మాటవిను నా విస్సహాయత...'


'నాస్సెన్స్! ఏ మొచ్చింది మీ విస్స హాయతకు? ప్రపంచంలో ఎంతమంది గర్భవతులు కావడంలేదు? ఇదేమంత వైపరిత్యమని? ఇంత కట్టుబాటు లేకపోతే ఎలా? ఛీ—ఇదంతా అనడానికే ఇంత అసహ్యంగ ఉందే! పోనీండి, స్పష్టంగ చెబుతున్నాను గదా! ఛాయను ఇంటికి తీసుకురాకండి. మీ పర్సనల్ అసిస్టెంట్ ఆఫీసులో; ఇంటిలో మీ పర్సనల్ కానీ కండి. ఇంతకన్నా కోరేదేమీ లేదు, ఇది కోరిక కాదు. నా హక్కు!' అంతా అనే సాక ఆవేశం తగ్గిపోయింది. భోరున ఏడ్చాను. అయినా అయన నన్ను దగ్గరగ తీసుకోలేదు, నేను అన్న మాటలు చాల పదునైనవి, మాటలకెంతో బలముండి తీరాలి, లేకపోతే ...

ఇదంతా వెళ్ళి లావణ్యతో చెప్పాను. అరుణతో చెప్పాను. అపర్ణతోనూ చెప్పాను. ఆఖరికి సిగ్గువిడిచి ఆయన కన్నతల్లితోనూ చెప్పాను.

లావణ్య ఏమీ అనలేదు. అరుణ నవ్వే సింది

'ప్రణయ కలహం ఉంటే బలేగ ఉంటుంది లేవే!' అంది అపర్ణ. అత్తగారు అతన్ని మందలించలేదు. పైపెచ్చు నన్నే ఏదో తప్పు చేసిన దానిలా చూశారు.

అన్నీ భరించాను. కానీ....ఛాయ మళ్ళీ మా ఇంటికి రావటం 'భరించలేక పోయాను. ఛాయ ముందు ఆయనను



అగౌరవ పరచటం ఇష్టంలేక, కాట్లకుక్కలకు మల్లే పోట్లాడుకోవటం ఇష్టంలేక ఊరుకొన్నాను.

ఛాయ వెళ్ళిపోయాక ఇంట్లో తుఫానే చెలరేగింది ఆయన్ని దులపవలసినదంతా దులిపేశాను. నేను అన్నవన్నీ ఆయనా దులిపేసుకొన్నారు.

అందుకే ఆ రోజు రాత్రే మా పుట్టింటికి వెళ్ళిపోయాను. పుట్టింటికి అనుకొన్నారందరూ పురిటి నొప్పులకన్నా మనసు పడుకున్న రంపపు కోత ఎంతో ఎక్కువైపోయింది. పురుడొచ్చాక నాన్నగారితో చెప్పాను. 'మీరో సాయం చెయ్యండి నాన్నగారూ।——నాకు విడాకు లిప్పించండి' అన్నాను.

నాన్నగారు ఆశ్చర్యపోయారు. జరిగిందంతా అడిగారు. చెప్పాను. 'సరేలే, విడాకులకే అప్లయి చేద్దాం' అన్నారు. ఆ

సంగతే ఆనందం పట్టలేక, ఆయననుండి నాకు రానున్న 'లిబరేషన్' తల్చుకొని, ఆ సంగతి లావణ్యకు, అపర్ణకు, అరుణకు, అత్తగారికీ రాశాను. ఆఖరికి ఆయనకూ రాశాను—

"మీనుండి నాకు త్వరలోనే విమోచన కలుగుతోంది ఈ కేసు విచారణలో నాకు తోడ్పడి మీరు మీ ఛాయను చేసుకో వాల్సిందిగ కోరుతున్నాను.

సెలవ్,
కృష్ణవేణి."

* * *

లావణ్య, అపర్ణ, అరుణ అందరూ ఏకగ్రీవంగ తప్పు నాదే నన్నారు.

ఉయ్యాలలో ఊగుతున్న బాబును చూస్తోంటె ఆయన్ను చూసినట్లే ఉంటుంది ఈ మధ్య. ఆయనను చూడాలనే కాంక్ష క్షణం క్షణం నన్ను వూపేస్తోంది.

ఆయనా నా ఉత్తరానికి జవాబు రాశారు.

'మైడియర్ కృష్ణా.

నా నుండి నీకు, నీ నుండి నాకు విమోచన ఎన్నటికి జరగని పని, నీతో ఎంతో సహజీవిద్దామని ఉన్నా కానీ, కోరుతాను మన ఇద్దరి మధ్యా ఏ విధమైన గొడవా లేదని అంటాను మన శాంతియుత సహజీవనానికి ఉదాహరణ మన బాబు ఉన్నాడు గదా! కోర్టువారు వీలాగే సహృదయులు వారు విడాకులు ఇవ్వరు

దాసుని తప్పులు దండముతోసరి. నా తప్పులు నీ కృపా వీక్షణములతో సరి. నాపై నీ కసలు ప్రేమ లేదని అనుకోను. పోనీగానీ చివర్న—మన ఇద్దరి కష్టార్జితం బాబు ఎలా ఉన్నాడు? వచ్చే సోమవారం వస్తున్నాను. ఆ వేళ వర్స నల్గ ఎకౌంట్స్ సెటిల్ చేసుకొందాం సరేనా??

నా తప్పులు క్షమిస్తున్నావు గదూ— నేను నీ వాణ్ణి, మరి నువ్వో?....

యువర్స్ అండ్ ఫెయిత్ ఫుల్లీ యువర్స్—

మూర్తి—

తా॥క॥ 1. విన్ననే మీ నాన్నగా రొచ్చారు, అమ్మాయిని తీసుకురానా అని అడిగారు.


2 ఛాయకు పెళ్ళి సెటిలయింది, శ్రావణంలో పెళ్ళట—

ఉత్తరం అంతా చదివాను.

ఆయనకు నేనంటే ఇష్టం? నాకూ ఆయనంటే ఇష్టమే కాదనను ఇలాటి 'సిల్లీ' పనులు చేయకుండా ఉంటానంటే ఇంకా ఇష్టం.

ఉత్తరం మరోసారి చదివాను.

ఆఖర్లో ఆ చివరి వాక్యం 'యువర్స్. అన్ ఫెయిత్ ఫుల్లీ' అని అనిపించింది, మన సొరా నవ్వుకొన్నాను. ❋



సత్యం మందపాటి

కుడి ఎడమైతే పొరపాటే లేదు. ఎడమ కుడైతే తప్పూ లేదు. పోలీసు దొంగకు ఎప్పుడూ అవినా భావసంబంధం వుండి తీరుతుంది—ఇద్దరూ చెరొక చేతికి బేడీలు తగిలించుకున్నపుడు.

సంధ్యా సమయంలోని ఆకాశం క్రొత్త పెళ్ళికూతురు ఎత్తైన నున్నటి బుగమీద నును సిగ్గులా అరుణారిమలు సంతరించుకుంటున్నది.

అప్పుడే ఉదయిస్తున్న బాలభానుడి మెత్తటికిరణాలు శోభనంనాటి కన్నెపిల్ల కళ్లోని మన్మధ బాణాలా వున్నాయి.

ముప్ఫయి ఏండ్ల మనుషులతో గుంటూరు నుంచి ఒంగోలుకు బయలేరిన ఆర్. టి. సి. బస్సు మొదటి కాన్పుకు పుట్టింటికి వచ్చిన గర్భిణీ స్త్రీలా వుంది.

ముగ్గురు పిల్లల్ని కనగానే యిక వద్దని ఒద్దండే ఫామిలీ ప్లానింగ్ వారిలా బస్సుకు అడ్డంగా నిలబడి

అవమని చేయి పైకెత్తాడు పోలీస్ కాని స్టేబుల్ ఆశీర్వాదం.

అప్పుడే పుట్టిన పసిపిల్లలా కీచుమని అగింది ఆర్. టి పి. బస్సు.

పోలీస్ కానిస్టేబుల్ ఆశీర్వాదం చేతికి బేడీలు వేసివున్నాయి.

పోలీస్ చేతికి బేడీలు ఏమిటని ఆశ్చర్య పోనక్కరలేదు—ఆశీర్వాదం బేడీలు ఒక ప్రక్క తన కుడి చేతికి తగిలించుకుని, రెండో ప్రక్క కె. డి. నరిసిగాడి ఎడమ చేతికి తగిలించాడు.

"వారంటిదిగో" అన్నాడు ఆశీర్వాదం కండక్టరుతో.

"చిల్లరలేదు!" అలవాటుగా అన బోయిన కండక్టరు నాలిక కొరుక్కున్నాడు ప్రొద్దున్నే—

"రైట్. రైట్" అంటూనే టింగ్-టింగ్ మంటూ గంట మ్రోగించాడు.

"చ్మి చ్మి" అని రెండుసార్లు తుమ్మి బయలేరింది ఆర్. టి. పి బస్సు.

గేర్లు గరగర మంటుంటే, క్లచ్ కర కర మంది.

ముగ్గురు కూర్చునే సీట్లో కూర్చు న్నారు పోలీసు దొంగా ప్రక్క ప్రక్కనే. సోషలిజంకి ఇంతకన్నా మంచి ఉదాహరణ దొరకదు.

కునికిపాట్లు పడుతున్న నల్లటితను ప్రక్కన కూర్చున్న దొంగను చూసి పులిక్కిపడి-వాళ్ళని ప్రక్కకి జరగమని యటు వచ్చి తను పోలీసు ప్రక్కన కూర్చుని-కునికిపాట్లు కంటిన్యూ చేస్తు న్నాడు.

కునికిపాట్లు పడుతూనే, బస్సు ఏమీ కుదుపుల్లేకుండా రోడ్డు మీద నడవటం గమనించి—మునిసిపల్ లిమిట్స్ దాటి నట్టున్నాం- అనుకున్నాడు-అనుకుంటూనే పోలీసు భుజం మీద తల అనించి-చిన్నగా గుర్రు పెట్టాడు కూడాను.

వెనక సీట్లో కూర్చున్న తిరుపతి వెంకటేశ్వర్లు. ఒకసారి గుండు సర్దుకుని ఈ పోలీసూ. ఆ పోలీసూ ఒకటే అను కున్నాడు. ఆ రోజు రాత్రి తను-భార్యకి నలతగా ఉంటే సైకిలెక్కి ఏమీ గమ నించకుండా త్రొక్కుతున్నాడేమో. కాని స్టేబుల్ ఆశీర్వాదం చటుక్కున తనని పట్టుకోగానే చమట పట్టింది.

"లైటేది!" అడిగాడు.

"ఉండాలే-లేదా!" ఆశ్చర్యపోయాడు.

తలపంకించాడు ఆశీర్వాదం.మీలాటి వాళ్ళని చాల మందిని చూశాం అన్న ట్టుగా—

"స్టేషన్‌కి రండి!" అన్నాడు సైకిలు తీసుకు వెడుతూ—

"లైటు వెలిగించే వుంచాను-కాని సైకిల్‌కి తగిలించటం మరచి పోయాను-తెస్తాను నా సైకిలిచ్చేయ్యండి" బతిమి లాడాడు.



ఆశీర్వాదం నవ్వాడు.

“రేపు కోర్టులో చెప్పుకోండి అవన్నీ- పైన తగ్గిస్తారు యింట్లో లైటు మరచి పోయానంటే.”

మళ్ళీ నవ్వాడు ఆశీర్వాదం.

తిరుపతి వెంకటేశ్వర్లు చాల క్విక్‌గా ఆలోచించాడు.

చటుక్కున జేబులోనుంచి పావలా

తీసి "కాఫీత్రాగండిసార్!" అని చేతిలో వుంచబోయాడు.

ఆశీర్వాదం అదోలా చూశాడు వెంక టేశ్వర్లని. "లంచం యిస్తావా-నే నలాటి వాడిని కాదు!" అని దానిభావమేమో అను కున్నాడు వెంకటేశ్వర్లు.

"రేపు కోర్టులో ఏ పది రూపాయలో ఫైన్ వేస్తే తెలుస్తుంది-పావలా ఇస్తు న్నాడు పెద్ద మనిషి!" గాలితో మాట్లాడు తున్నాడు ఆశీర్వాదం. వెంకటేశ్వర్లకిగాలి ధూళి మీద నమ్మకం వుంది.

వెంటనే "ఇది వుంచండి సార్" అన్నాడు వెంకటేశ్వర్లు - ఆశీర్వాదం చేతిలో రెండు రూపాయల నోటు వుంచి.

పరులసొమ్ము పాము వంటిది అనే నమ్మకం గల ఆశీర్వాదం వెంటనే వెంక టేశ్వర్లు సైకిల్‌ను వదిలేశాడు. రెండు రూపాయల నోటు కాకీ నిక్కర్‌లోకి తోసేస్తూ - "ఇంకెప్పుడూ లైటులేకుండా వెళ్ళకు!" అన్నాడు.

వెంకటేశ్వర్లు వెళ్ళటానికి సిద్ధపడి సైకిలెక్కబోయి, జేబులో యింకో రెండు రూపాయలనోటు లేదని గుర్తు తెచ్చుకుని, కనుచూపు మేర దాకా సైకిల్ని నడిపించుకుని వెళ్ళాడు.

యింకోసారి గుండు సర్దుకుని ఈ పోలీసూ, ఆ పోలీసూ ఒకడే అనుకున్నాడు మళ్ళీ.

ఏపుగా పెరిగిన పచ్చటి పొలాలు అందమైన కన్నెపిల్ల యవ్వనంలా విరగ బడుతున్నాయి.

ప్రక్కనే వున్న పంటకాలువ లేత పెదవుల అందమైన చిన్నదాని తియ్యటి నవ్వులా గలగల పారుతున్నది

"ఈ వచ్చినాడు యింకా సుఖంగానే వున్నాడా!" ఆడవాళ్ళకి ప్రత్యేకించిన ముందు సీటు మగాళ్ళకి వదిలేసి వెనక మగాళ్ళ సీటులో కూర్చున్న రత్తమ్మ అనుకుంటున్నది.

"ఒక వీసెడు వంకాయ లియ్యవే!" అనేవాడు ప్రతిరోజూ ఆశీర్వాదం.

"లేవు!" అన్నది మొదటి రోజు రత్తమ్మ.


"స్టేషన్‌కి పదు-రోడ్డు మీద అడ్డంగా కూర్చుని కూరలమ్ము తున్నావ్-నీ బాబు సొమ్ములాగా—"

రోషం వచ్చింది రత్తమ్మకు "పదు" అంది లేస్తూ.

"వెర్రి మొఖమా బుర్రలేని నాయాలా!" రంగయ్య ఆశీర్వాదం చేతిలో ఓ అర్ధ రూపాయి వుంచి-అన్నాడు రత్తమ్మతో.

"కొత్త గిత్త గదరా-ఎగిరెగిరి పడు తున్నది" అన్నాడు ఆశీర్వాదం-రంగ య్యతో.

రంగయ్య, రత్తమ్మ చెవిలో జ్ఞానోప దేశం చేశాడు - రంగయ్యా వాళ్ళకు శ్రీకృష్ణుడు కులదైవం.



రత్తమ్మ మరి నోరెత్తకుండా-పీశెడు వంకాయలు భక్తి పూర్వకంగా ఇచ్చింది ఆశీర్వాదానికి-మనసులో తిట్టుకుంటూ.

ఆశీర్వాదం ఆశీర్వాద ఫలితంగా రోజూ ఆశీర్వాదానికో - అనుమానంకో దక్షిణ యివ్వటం అలవాటు చేసుకున్నది.

"పాపిష్టి సొమ్ముతో ఎట్లా వుంటున్నాడో!" అనుకుంది రత్తమ్మ.

ఆశీర్వాదం ఆలోచిస్తున్నాడు. పెద్ద పిల్లాడికి ఉద్యోగం యిప్పించమంటే అయిదొందలు లంచం అడిగాడు ఆ ఆఫీసర్, చాలీ చాలని తన జీతంతో ఎన్నాని చూసుకుంటాడు. ఆ అయిదు వందలూ ఎలాగా సంపాదించటం అనే ఆలోచిస్తున్నాడు.

చాల రోజుల తర్వాత పుట్టింటికివచ్చిన ఆడపడుచులా ఆనందంగా పొన్నూరు డిపోలో ఆగింది ఆర్ టి సి బస్సు. ఎందుకో అక్కడ ఆగిన బస్సులు తొందరగా కదలవు.

"పదిహేను నిమిషాలు ఆగుతుంది సార్. కాఫీ టిఫిన్‌కి టైముంది సార్ - దిగండిసార్!" అరుస్తున్నాడు అక్కడి కాంటీన్‌కి సంబంధించిన ఒక మనిషి.

డ్రైవరూ, కండక్టరూ అప్పటికే ఇడ్లీ సాంబార్‌లో పడ్డారు.

పండగకి అత్త గారింటికి వెడుతున్న కళ్ళకోడు చిన్నవాడు కొత్త పెళ్ళాం కళ్ళ (జోడు) ముందు కదలాడింది కాబోలు -

'బయల్దేరి గంట కాలేదు అప్పుడే కాఫీనా? గంటకు వందమైళ్ళు పోయే బస్సులు వస్తేగాని భారతదేశం బాగుపడదు' అను కుంటున్నాడు.

టెర్లిన్ పాంటు కుర్రాడు ఆంధ్ర పత్రిక కొనుక్కొచ్చి అందులో 'ఫలానా డబ్బు గల ఆయన యింటి మీద యిన్‌కమ్ టాక్స్ అధికారుల దాడి' చదివి "ఇందిరాగాంధీ-శ కి-శక్తి కదండీ అడ దని పేరేగాని-యిక కొన్నాళ్ళలో అమెరి కాలో లాగానే మనదేశంలో కూడా బీద వాళ్ళుండరు!" అంటున్నాడు.

ఇన్‌కమ్ టాక్స్ అధికారులదాడి అన్న మాట వినగానే వులిక్కిపడ్డ బొద్దు లాల్చీ ఆ మాట మరచిపోవటానికి ప్రయత్నం చేస్తూ "మా బామ్మరిది అమెరికాలో నేగా ఉన్నది. అక్కడ బీదవాళ్ళే కాదు-ముష్టి వాళ్లు [illegible] వున్నారట!" అన్నాడు-అపో జిషన్ లీడర్‌లా పోజుపెట్టి.

డిహో ముందరె తారురోడ్డు - సవరం పెట్టుకునే అవసరం లేని పడుచుపిల్ల - పొడుగాటి జడలా నల్లగా నిగనిగ లాడు తున్నది.

ఒకాశంలోని మబ్బులు ప్రియురాలి గుండ్రటి నున్నటి శరీరం మీద జార్జెట్ చీరలా మెత్తగా జారుతున్నాయి.

కండక్టరూ, డ్రైవరూ బస్సు ఎక్కటం చూసి, 'ఐయామ్ కమింగ్ డార్లింగ్, మై స్వీటీ' కళ్ళు మూసుకుని తన్మయత్వం అనుభవించాడు - అత్తారింటికి పోతున్న కళ్ళజోడు చిన్నవాడు

కే డీ నరిసిగాడు ఆలోచిస్తున్నాడు - తన పెళ్ళాం, ఆరుగురు పిల్లలూ మళ్ళీ ఎలా గడుపుతారో ఈ నాలుగు నెలలూ - ప్రతిసారీ వాళ్ళ ఆకలిచూడలేకా, ఎండ వానలకి ఏమీ అభ్యంతరం చెప్పని ఆ గుడిసెలో వుండలేకా. పాషన్ల పేరుతో డబ్బున్నవాళ్ళు కప్పుకోకుండా వదిలేసే శరీర భాగాలను కప్పుకోటానికి గుడ్డలేక సిగ్గుపడే తన భార్య ముఖంలోకి చూడ లేకా. తను తనకి చాతనయిన దొంగతనం చెయ్యటం పోలీసులకి దొరకటం మామూ లయిపోయింది. ఒకసారి జైలుకి వెళ్ళిన వాడు మంచి మనిషిగా మారినా దొంగ వెధవ క్రిందేలెఖ్ఖ. అందుకేతను ఆఖరికి సైకిల్ షాపులో గాలి కొట్టటానికి కూడా పనికిరావటంలేదు. అందుకే జేబులు కొడు తున్నాడు. ఎప్పటికి మారుతుందీ జీవన నరకం.

కుడి భుజంమీద దురదపుట్టి ఎడమ చేత్తో గోక్కుంటున్నాడు కే. డీ నరిసి గాడు. అతని ఎడమచేతికి తన కుడిచేతికీ కలిపి బేడీలు వుండటంవల్ల నవుక్కుటూ తన కుడిచేతిని ఎత్తి అతనికి వీలుగా వుంచాడు ఆశీర్వాదం

నరిసిగాడు నవ్వాడు అర్థవంతంగా.

"మనిద్దరికీ బేడీలు వున్నాయి సార్, కాపోతే నేను దొంగని మీరు పోలీసు.",

"నోర్మయ్!" అన్నాడు ఆశీర్వాదం.

ముందు సీట్లో కూర్చున్న హిమాంబీ చటుక్కున వెనక్కి తిరిగి చూసింది

"మళ్ళీ జైలు కెడుతున్నావా నర్సీ." అనబోయి వాడు యింకా ఏదన్నా అని పది మందిలో తన పరువు తీస్తాడేమొ అనుకుని వూరుకున్నది హిమాంబీ.

కాని గారపళ్ళు బయటపెట్టి 'ఏం మామా-బాగుండా వా-ఈ మధ్య దరిపి నాలేం లేవు' అన్నది ఆశీర్వాదంతో.

ఆశీర్వాదం మాట్లాడలేదు. ఒకసారి చుట్టూ చూసి "నోర్మయ్యవే" అన్నాడు నెమ్మదిగా.

మూతి ముడుచుకుని ముందుకు తిరిగింది హిమాంబీ.

ఎన్నిసార్లు తన సొమ్ము తిన్నాడో ఆశీర్వాదం.

కరువులూ, కష్టూ, రోగాలూ, రొష్టూ అన్నీ భరించి అందర్నీ భరించి అంతా అర్పించి-తనేదో సంపాదించుకుంటుంటే ఆ సంపాదన డాక్టర్లకీ, పోలీసులకే చాలటం లేదు. యికనేం తింటుంది. అసలు వీళ్ళకోసమేనా తన సంపాదన అనిపిస్తుంటుంది అప్పుడప్పుడూ—

ఆ రోజు రాత్రి బాగా గుర్తుంది. పక్కవూరి ప్రెసిడెంటుగారు తనతో వున్నారు. అప్పుడే తలుపులు దబదబా బాదాడు ఆశీర్వాదం.

పదుకి ప్రెసిడెంటయినా ఆయన పరువు గజగజా వణికింది. ఆయనకిలాటివి అలవాటు లేదుట. యిలాటివంటే-అసలు అని కాదు-దొంగచాటుగా అవి.

హిమాంబీకి మామూలే-భయపడాల్సిన విషయమేం కాదు. కాకపోతే కొంత ఇర్పు.

తలుపు సగం తెరిచి తల బయటకు పెట్టింది.

"అడ్డులేవ్వే ...లోపల ఎవరూ...." అన్నాడు ఆశీర్వాదం రీవిగా కర్ర తిప్పి.

"ఎందుకూ నీ మామూలు నీ కిస్తానుగా లోపల ఎవడుంటే నీకేం!" అన్నది బింకంగా.

✻ దిపేయిన్——————————

మానసికవేత్త : ఇంతకీ మీ బాధకు కారణం?

మానసిక రోగి: మా అమ్మాయి సంగీతంతోనూ. మా ఆవిడ సాహిత్యంతోనూ నన్ను బాధిస్తున్నారు.

—వెలిచేటి శ్రీనివాసరావు. కాకినాడ-2

నవ్వాడు ఆశీర్వాదం.

"అదిగాదే పిచ్చి నాయాలా-దొరబా బయితే అక్కడ కూడా కాస్త...."

"నా కిష్టం లేదు!" అన్నది మరీ బింకంగా.

"అయితే వడుస్టేషన్‌కి!" తలుపు తోసుకు పోబోయాడు.

ప్రెసిడెంటుగారు హిమాంబీని కేకే శాడు-అతన్నక్కడే వుండమని చెప్పి లోపలకు వెళ్ళింది.

వెంటనే బయటకు వచ్చి రెండుపదులు అతవి చేతిలో పెట్టి "ఆయన యిమ్మ న్నాడు!" అన్నది

ఆశీర్వాదం నోట్లు అందుకున్నాడు.

"మరి నీ వాటా?" అడిగాడు.

ఇంకో రెండు రూపాయలు చేతిలో పెటింది.

"యింకా ఎంతసేపు వుంటాడు!"అడి గారు.

అదోలా చూపింది హిమాంబీ— "ఇంకా ఏం వుంటాడు-హడల గొట్టా వుగా బ య లు దే ర టా ని కి సిద్ధంగా ఉన్నాడు!"

"సరే నువ్వు సిద్ధంగా వుండు-పది నిమిషాల్లో వస్తాను."

ఆశీర్వాదం నాలుగిళ్ళవతల మాణిక్యం యింటి తలుపు తడుతున్నాడు

ప్రెసిడెంటు వెళ్ళిన అయిదు నిమిషా లకి వచ్చాడు ఆశీర్వాదం.

"డబ్బు లిచ్చాడుగా!" అన్నది హిమాంబీ.

"ఇస్తే—" అంటూ తలుపు వేశాడు ఆశీర్వాదం.

హిమాంబీ వళ్ళి ఒకసారి తనలో తనే సణుక్కొని కిటికీలోనుంచి బయటకు చూస్తున్నది.

ఆశీర్వాదం ఆలోచిస్తున్నాడు. తన కూతురికి ఘనంగా పెళ్ళి చేయాలి అందరి ఆడపిల్లల లాటిదీ కాదు తన కూతురు. ఈగ వాలనివ్వకుండా అపురూపంగా పెంచాడు-కాపీ కట్నం కనీసం రెండు వేలయినా యివ్వాలి ఎలా- తనదా పెద్ద సంసారం ఈ రోజుల్లో జీతం ఏ మూలకి పై సంపాదన వున్నా ఏమీ చాలటంలేదు. రోజులు గడపటానికీ యిబ్బందిగా వుంది మరి పెళ్ళి ఎలా చేస్తాడు?

"సోడా సోడా-నిమ్మకాయ సోడా-"

"వేయించిన పప్పు-వేరు శనగపప్పు"

"ఎవరి కండీ-జీడి పప్పు"

"దవనం—మరువం."

"బాపట్ల దిగండి సార్—అరె ఏమిటది ముందు దిగేవాళ్ళని దిగనివ్వండీ అలా తోసుకుంటే ఎలా ఏమిటమ్మా, ఆడదానివి గదా నువ్వు కూడా అలా-చాలసేపు ఆగు తుందయ్యా ఎందుకంత తొందర-చీరాలకు టిక్కెట్టా చిల్లరలేదు - తెచ్చుకో-అవుసు— లేదు మేంమాత్రం ఎంత మందికవిఇస్తాం

దేశంలో చిల్లర కొరత ఉందని తెలీదూ మీకు పదిహేను పైసలు యివ్వాలా — దిగండి యిస్తాను. పదిపైసలు వుంటే యివ్వండి. పావలా యిస్తాను. లేదా అయితే లేదు. అవును లేదండీ నన్నేం చేయమంటారు?''

"దిగవయ్యా పదిహేను పైసలకోసం పాతికమందిని ఆపావు?''

"మీకేమండీ-పదిహేను పైసలు నాకు కదా రావలసింది. తనది కాకపోతే . ఏమండీ కానిస్టేబుల్‌గారూ మీరుచెప్పండి '

"ఉండవయ్యా ఈ దొంగ వెధవ ఎక్కడ సె రిపోతాడో అని నే చస్తుంటే'' జనాన్ని త్రోసుకుంటూ బస్సు దిగుతున్న ఆశీర్వాదం విసుక్కున్నాడు.

'చీరాల ఒకటి'' జేబులో చేయి పెట్టగానే ''పర్సు—నా పర్సు ఎ దో దొంగ వెధవ కొట్టేశాడు! పట్టుకోండి " అరిచాడు పిల్కుచొక్కా ఆయన.

"జాగ్రత్తగా వుండవద్దుటండీ ఎవ ర్నని అడుగుతాం యిప్పుడు.''

"అరవై రూపాయలదాకా వున్న య్యండి-అందర్నీ వెతకండి-తన్నండి-ఆ దొంగెవరో కనుక్కుని.''

"యిప్పుడే కదండీ—పోలీసతను ఒక దొంగను తీసుకెడుతున్నది ఆ వెధవే. . .''

"ఛ-ఒక చేతికి బేడీలు వుండగా. మళ్ళీ దొంగతనం చేస్తాడా వాడు?''

అందులో ప్రక్కనే పోలీసు కూడా వున్నాడు''

'ఏమో-ఏం చెబుతాం ఈ రోజుల్లో-వాళ్ళిద్దరికీ వాటాలున్నా వుండవచ్చు—''

"ఛ-అలా అయివుండదు లేండి— యిక్కడే ఎవరో.''

"తన్నండయ్యా-ఎవడు తీశాడో కను క్కుని...''

అంతా గోలగా వుంది.

అ త్తారింటికి పోయే కళ్ళకోడు చిన్న వాడు వూరు చేరేంతదా అన్న హుషారులో ఈలవేశాడు పెళ్ళాన్ని చేరబోయే ఉత్సా హంలో ముందుకు అడుగు వేశాడు కొత్త జంటని ఆశీర్వదించటానికా అన్నట్టు హఠాత్తుగా పెద్ద వానపడింది.


గబగబా పరుగెత్తి ప్రక్కనే వున్న చెట్టు క్రింద తలదాచు కున్నాడు.

దూరాన బస్సు దగ్గర - దొంగతనం చేశాడనే నెపంమీద ఎవరో ముష్టి వెధవని పట్టుకుని సినిమా హీరోల్లా తంతున్నా రంతా. కాని వాడి దగ్గర డబ్బు దొరక లేదు-వాడు ఏడుస్తున్నాడు.

వాన బాగా పడుతున్నది.

చెట్టుక్రింద తనతోపాటు బేడీలు వేయి న్న పోలీసూ, దొంగా కూడా తలదాచు కుంటున్నారు. ఏదో చెప్పుకుని నవ్వు కుంటున్నారు.

వానపడకుండా ఏదో రక్షణ యిస్తుం దని. చెట్టు క్రింద చేరితే చెట్టు గాలికి అటూ. ఇటూ వూగటం వల్ల బయటపడే చినుకులకన్నా ఎక్కువే పడుతున్నాయి చెట్టుక్రింద చినుకులు.



మనిషి చేసిన మేలు

(పెద్దకథ)

రచన
బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు

(గత సంచిక తరువాయి)

వీరాస్వామికూడా లేచి నిలబడ్డాడు.

అతని మొహం చాలా దీనంగా కని పించింది. "కాని ఇది అన్యాయమమ్మ గారూ. రోజూ పాపని తీసుకెళ్ళిపోతా మంటున్నారు అదుంటే మా కిక్కడ చాలా సరదాగా గడచిపోతూంది పాపకు నా దగ్గిరేంత చనువయిందనుకున్నారూ చెబితే నమ్మరు. నన్నొక్క క్షణం వొదలదమ్మా" అన్నాడు.

తానేమీ మాట్లాడలేదు. "ఛీ! నీకూ దానికి ఏమిటి సంబంధం నా పాపను చేరదియ్యడానికి 'నువ్వెవడివి'" అని చివాట్లు పెడదామనుకుంది కాని ఆశక్తు డిలా దీనంగా నిలుచున్న అతని మొహం చూసి ఏమీ మాట్లాడలేకపోయింది యింతకీ అతనేం పాపం చేశాడు. పాపను చేరదీసి, దానికి సేవచెయ్యడమే అతని దోషమా? తన మనస్సంతా గందరగోళమైంది.

'సరేలెండి పొద్దున్నపూటవదిలేస్తాను. సాయంత్రం మూడు నాలుగ్గంటలకొచ్చి తీసుకుపోతాను"

'పోనీ మీరే వచ్చి సాయంత్రం వేళల్లో పాపతోబాటు ఇక్కడే కూర్చోరాదా- ఇంట్లో మీకేమీ పనిలేదుగా"

"దీనికితోడు నేనుకూడానా? మీ పని చెరుపుకి?"

"పనిచెరుపేముందమ్మా కావాలంటే మీరూ పనిచెయ్యండి. ఇంకో యిద్దరు మనుషులొచ్చినా పనుందిక్కడ. మీకత్యం తరం లేకపోతే జాకెట్లు, గౌన్లు కత్తిరించడం నేర్పేస్తాను. నా కిప్పుడు షర్టులూ, సూట్లూ కుట్టడంతో తీరికలేక ఆడోళ్ళ

బట్టలు కుట్టడం మావేశాను. మనం పని చెయ్యాలేగాని కావలసినంత వర్కొ-స్తుంది."

తానేమీ మాట్లాడలేదు. దీనికి జవాబు ఎలా చెప్పాలో తెలియలేదు. మళ్ళీ వీరాస్వామే అన్నాడు "ఆలోచించడమ్మా తొందరేం లేదు. మీవంటివారు ఆళ్ళింటోనూ ఈళ్ళింటోనూ ఎంతకాలం పని చేస్తారు. టైలరింగ్ పని కష్టమే కాని పట్టుబడిందంటే బంగారమే. రోజూ అయిదారు రూపాయలు కళ్ళజూస్తారు. పోనీ మీ కీ కొట్లో కూచోడం యిష్టంలేకపోతే మీ గదిలో కూర్చునే చెయ్యండి."

తనేమీ మాట్లాడకుండా పాపనెత్తుకుని తన యింట్లోకొచ్చేసింది. ఆ రాత్రితనకు సరిగా నిద్రపట్టలేదు. వీరాస్వామి మాటలు తన చెవిలో యింకా వినబడుతున్నట్టుగానే వుంది. అవును. ఎన్నాళ్ళు పది రూపాయల పాచిపని? ఈ పనితో పాపనెలా పెంచి పెద్దచెయ్యడం? దాన్నెలా చదివించడం? దారి తెలియని తనబతుక్కి-తన భవిష్యత్తుకి వీరాస్వామి ఒక దారి చూపిస్తున్నాడు కుట్టుపని నేర్చుకుంటే నెలకి నూరో రెండొందలో సంపాదిస్తే పాపకి ఏలోటూ రాకుండా గడుస్తుంది అప్పుడే తనకి వీరాస్వామిమీద సదభిప్రాయం ఏర్పడింది.

తనకి విద్య అతిత్వరగా పట్టుబడింది ఆరు మాసాల్లోనే జాకెట్లు కుట్టడం వచ్చేసింది. వీరాస్వామి తన గదిలో ఒక మిషను తెచ్చి పెట్టేడు.

వీరాస్వామి తనకప్పటినుంచి గురువు. మిత్రుడు. తన పాపకు గార్డియను. తను కుట్టుపని బాగా చేస్తున్నానని మెచ్చుకునేవాడు. రెండుపూట్ల నేను వంట చేసేదాన్ని. అతను మా యింట్లోనే భోంచేసేవాడు. వీరాస్వామికి పని బాగా ఎక్కువగా రావడం మొదలయింది. పొట్టికుర్రాడు అతననుకున్నంత మొద్దు కాడు. వాడుకూడా మిషనుకుట్టు నేర్చేశాడు. వీరాస్వామీ కత్తిరించి యిస్తే వాడు కుట్టేవాడు. కొన్ని తానే కుట్టేది. 'మీరు మిషను ముట్టకున్నారు మనకి చేతినిండా పనే, ఏటంటారు అమ్మగారూ' అన్నాడో రోజు.

"నన్ను అమ్మాగారూ అని పిలవకండి నేను మీ శిష్యురాల్ని" అన్నది తను నవ్వుతూ.

"సరే అయితే మీరూ నన్ను బాబుగారూ అనకండి వీరాస్వామీ అనండి. మా అమ్మ పెట్టిన పేరు మీకు నచ్చదేమోగాని"

'నచ్చకపోవడమేమిటి? మీ అమ్మగారు పెట్టిన పేరు బంగారంలాంటి పేరు" అన్నది తను. అతను గట్టిగా పెంకు లెగిరిపోయేలా నవ్వేడు.

వీరాస్వామి బట్టలు కత్తిరించి తన మీదా, పొట్టికుర్రాడిమీదా పడేసి పాపనెత్తు

కుని వెళ్ళిపోయేవాడు. దానితో ఆడుకునేవాడు. పాపకి అతనివద్ద ఎంతో చనువయింది. అప్పుడప్పుడు అతని భుజం మీదనే నిద్రపోయేది.

పాపకి అయిదో ఏడు రాగానే అతనే తీసుకెళ్ళి స్కూల్లో జాయిన్ చేశాడు. ఒకప్పుడు పాపని అతనికి దూరం చేద్దామనుకున్న తనే అతనికెంతో దగ్గిరయింది.

బతకడంలో వున్న మధురానుభూతిని తానప్పుడే అనుభవించింది. వీరాస్వామి చదువుకున్నవాడు కాకపోయినా అతని సంస్కారమూ, దయార్ద్ర హృదయమూ తనను తబ్బిబ్బు చేశాయి. ముద్దుగా ముచ్చటగా ఎదుగుతున్న లక్ష్మి తన మనస్సును అనురాగజ్యోతిగా మార్చి తన జీవితాన్ని నిర్మలమైన వెలుగులతో నింపింది. వీరాస్వామీ, లక్ష్మీ వీళ్ళిద్దరూ రెండు స్తంభాల్లా తన బతుకును ఆదుకుని జీవితం అనుభవించదగినదనే నమ్మకం కలిగించారు. పచ్చని చెట్లలా తమ నీడలు పరచి, తను ఆ చల్లటి నీడల్లో తృప్తిగా ఉల్లాసంగా బతికేందుకు అవకాశమిచ్చారు.

ఊళ్ళో వాళ్ళుగురూ తనగురించి ఏమనుకుంటున్నారనే [illegible] తనకెప్పుడూ ఉండేదికాదు. తను శుభ్రమైన బట్టలు [illegible] పౌడరు రాసుకుని ఎప్పుడైనా వీరాస్వామితో కలిసి నాటకాలకి వెళ్ళేది. ఆ నాటకాల్లో వీరాస్వామి [illegible] వేయించేవాడు.

నాటకం ముగిసేక నాటకంలో పాల్గొన వారిని పరిచయం చేసేటప్పుడు వీరాస్వామి కూడా స్టేజిమీదకొచ్చేవాడు. లక్ష్మి సంతోషం భరించలేక "అమ్మా! నాన్న. నాన్నకి పువ్వులదండేశారమ్మా" అని కేకేసేది. "వీరాస్వామికి తన మనసులో మొట్టమొదట పువ్వులదండ వేసింది తనే. అతని జీవితాన్ని సువాసనలతో నింపింది తనే. అతనుకూడా తనకు పూలదండ వేసి, తన నికృష్ట జీవితాన్ని గౌరవప్రదం చేసి మోడువారిన తన బతుకును చిగురింపజేశాడు" అనుకునేది తను.

ఊళ్ళోవాళ్ళకు తనపట్ల నీచమైన అభిప్రాయం వున్నట్లు తనకు చూచాయగా తెలుసు. కాని వాళ్ళ అభిప్రాయాలను లక్ష్యపెట్టవలసిన అవసరం తనకేమీ కనిపించలేదు. లక్ష్యపెడితే, సుందర్రావు చనిపోవడంతో నాశనమైన తన బతుకు వీళ్ళు బాగుచేసి నిలబెడతారా? తను నికృష్టంగా బతికితే వాళ్ళు తనచేత చాకిరీ చేయించుకొంటారు. వీలయితే విలాస వస్తువుగా వాడుకోడానికి చూస్తారు. అందుకే లోకానికెదురుతిరిగి, పరిస్థితుల నెదిరించి, తన సౌఖ్యాన్ని తానే వెదుక్కుంటూ దాన్ని సాధించుకున్నది.

నాలుగేళ్ళకి ఊళ్ళోవాళ్ళందరికీ తమ కోపకం వింత అనిపించలేదు. క్రమంగా గతాన్ని మరచిపోయి వాస్తవానికి అలవాటు పడ్డారు.

లక్ష్మికి బాగా చదువు వచ్చింది. వీరా



స్వామి మొదట్లో తానే లక్ష్మికి సంగీతం నేర్పడానికి ప్రయత్నించాడు. గాత్రం చాలా మంచిది. రాగజ్ఞానం త్వరగా పట్టు బడుతూంది. అతను తన ప్రయత్నం మాని సంగీతం మాస్టరును పెట్టేడు. పదిహేనో ఏటకే రాగాలాపన, స్వర కల్పన అలవడ్డాయి కీర్తనలు చక్కగా పాడేది. వీరాస్వామి లక్ష్మి రాగాలాపన వింటూ తన్మయత్వం పొందేవాడు. "అహా! ఇదమ్మా సంగీతమంటే. మా దేం సంగీతం నాటు సంగీతం" అనే వాడు.


"అదేమిటి నాన్నా. దేని బాణీ దానిది ఒకదానితో ఒకటి ఎలా పోల్చగలం" అనేది లక్ష్మి. వాళ్ళిద్దరూ సంగీతచర్చలో పడేవారు. తనకు నిద్రొస్తూ వుండేది. "చాలింక, ఇవాళికా సంగీతం వదలిపెట్టి పడుకోండి. పొద్దున్నే లేవాలి" అంటూ తను కేకేసేది.

"అదుగోనమ్మా. మీ అమ్మకి చిరాకెత్తింది. ఇక లాభంలేదు" అనేవాడు వీరాస్వామి.

అంతా లేచి లైటార్పి పడుకునేవారు. "అమ్మా నాన్నకి సంగీతమంటే ఎంతో సరదా" అనేది లక్ష్మి. "అవునమ్మా" అని తను లక్ష్మిని దగ్గరగా తీసుకుని నిద్రపోయేది

స్కూలుఫైనలు అయేక లక్ష్మిని కాలేజీలో ప్రవేశపెట్టాడు వీరాస్వామి. లక్ష్మికి చదువు భారం ఎక్కువకావడంతో సంగీతం వదలిపెట్టేసింది. "ఈ వొచ్చిన సంగీతం చాలులే" అన్నాడు వీరాస్వామి. రాత్రుళ్ళు లాంతరు ముందు కూర్చున్న లక్ష్మి చదువుకుంటూ వుంటే, దానిచదువుకి భంగం కలుగుతుందని తనుకూడాహార్మోనియం వాయించడం మానేసి. తనకేం బోధపడకపోయినా. లక్ష్మి పక్కనే కూర్చునేవాడు. లక్ష్మి ఎం ఏ. ప్యాసయే వరకూ తను అలానే లక్ష్మి చదువుకుంటున్నప్పుడు పక్కనే కూర్చునేవాడు. లక్ష్మి ఎం. ఏ. ఫస్టుక్లాసులో పాసయిందని తెలిసినరోజున వీరాస్వామి సంతోషానికి హద్దులేకుండా పోయింది. తనకూ లక్ష్మికి కొత్తచీరలు కొని తెచ్చాడు పొట్టికుర్రాడికి చొక్కా నిక్కరూ కత్తిరించి "ఒరే పొట్టీ కుట్టుకోరా. ఇయాల మా ఇంట్లో పండుగరా" అన్నాడు. "ఏంటీ గురూగారూ. ఏంటయింది" అని అడిగాడు పొట్టికుర్రాడు, "ఏటా. ఎర్రిమొగమా. ఇంకా తెలీదా. లక్ష్మి ఎం.ఏ. పాసయిందిరా" అన్నాడు. "అబ్బా ఎం. ఏ" అంటూ ఆశ్చర్యపోయాడు వాడు.

ఆ రోజు వీరాస్వామి ఒక పూలచెండు తెచ్చి తన తలలో పెట్టేడు. "చీ ఏమిటా సరసం. సిగ్గులేదూ" అన్నాది తను. "పార్వతమ్మా! ఇవాళ నాకెంతో సంతోషంగా వుంది. నా కూతురు ఎం. ఏ. ప్యాసయింది" అన్నాడు.



"అవును వీరాస్వామీ. లక్ష్మి నీ కూతురే కనడం మాత్రమే నేను కన్నాను. దానికి సంగీతం చెప్పించి, చదువు చెప్పించి గురువుగా తండ్రిగా దాన్ని పెంచి నువ్వే పెద్దచేశావు" అంటూ తాను ఆనందంతో కళ్ళ నీళ్ళు తుడుచు కుంది.

"కాని పార్వతమ్మా, నువ్వు ధైర్యం గా లోకాన్నెదిరించి నిలబడకపోతే నేనేమీ చెయ్యలేక పోయేవాడిని. లోకు లేమను కుంటారో అని నువ్వు జడిసి పోయుంటే లక్ష్మి బతుకు అధ్వాన్నమయి పోయేది" అన్నాడు. అవును అతనన్నమాట నిజమే. తనూ, వీరాస్వామి లక్ష్మిని ఒక మనిషిగా తీర్చిదిద్ది తమ బతుకులు సార్థకం చేసుకున్నారు ఇప్పుడు లక్ష్మి విద్యావంతురాలై ఉద్యోగం చేస్తూంది.

పార్వతమ్మ కూర తరగడం పూర్తి చేసి, చీర కొంగుతో కళ్లు తుడుచుకుంది.

"ఏంటి పార్వతమ్మ, ఇవాళ పాప పుట్టిన రోజు. ఏం వండుతున్నావేంటి" అనుకుంటూ వచ్చాడు వీరాస్వామి. వీరాస్వామికి వార్ధక్యం దగ్గర కొచ్చేసింది. జుట్టు నెరసి పోయింది. బట్టలు కుట్టి కుట్టి దృష్టి మందగించింది. లక్ష్మి చంటిపిల్లగా వున్నప్పుడు వీరాస్వామి వయసెంతో తనకు తెలీదు కాని మంచి దృఢంగా, ఆరోగ్యంగా వుండేవాడు. లక్ష్మి తన చేతుల్లోనే పెరిగి పెద్దదయినట్టుగా వీరా

స్వామి కూడా తన చేతుల్లోనే వృద్ధుడై నట్టుగా అనిపించింది పార్వతమ్మకు.

"ఇవాళ, లక్ష్మి ఎవరో ఇద్దర్ని భోజనానికి పిలిచిందట. బంగాళాదుంపలకూర. కొబ్బరి పచ్చడి, పులుసూ, పాయసం చేస్తున్నాను" అంది పార్వతమ్మ.

"అలాగా. సరేగానీ బంగాళా దుంప కూరలో మసాలా వెయ్యి. మాంసం కూరలా ఘుమ ఘుమ లాడుతుంది" అన్నాడు వీరాస్వామి

"ఛి, నువ్వు మాంసం తినడం మానేసి ఇరవై ఏళ్ళయినా దానిమీద నీకింకా మమ కారం పోయినట్టు లేదు."

"ఏదో తమాషా కన్నాను లేవే నేనా రుచే మరచిపోయాను."

"నేనంటే కాయగూరలు తినే కులం దాన్ని కావి నువ్వెందుకు మాం కోవాలీ అంతగా తినాలనుంటే హోటలుకు పోయి తిను, నే వద్దన్నా?"

"అబ్బ! ఏదో సరదా కన్నాను దాని కింత గొడవ చేస్తున్నావు. అమ్మాయి క్కూడా యిష్టమేకదా కొంచెం మసాలా వెయ్యి అన్నానంతే"

"వేస్తా లేవయ్యా. ముసలై పోయినా నీకింకా కోరికలు చావలేదు."

"నువ్వా -ముసలై పోయినావ్. అయినా నీకూ వున్నాయి కోరికలు" అంటూ నవ్వేడు వీరాస్వామి.

"ఛీ సిగ్గులేదూ. ఏమిటా వాగుడు.

"తిట్టకే పార్వతమ్మా - మనకింకా ఏం కోరికలే. మన కోరికలన్నీ తీరి పోయాయి."

"అవును వీరాస్వామీ. మన బతుకు లయిపోయాయి. మనమింక అమ్మాయి కోసమే బతకాలి. దాన్నో యింటి దాన్ని చెయ్యాలి."

"అయితే నేనో కండీసన్ పెడతాను తెలుసా ఆ అల్లుడొచ్చి మనింటో నే వుండాలి"

"వాడుండక పోతే."

"అలా వుండేవాడ్నే తీసుకొస్తాం లేక పోతే మనం దాన్ని వొదిలి ఉండగలమా" అవును నిజమే. లక్ష్మి పాయంత్రం ఒక గంట ఆలస్యంగా యింటికి వస్తే వీరా స్వామి కేమి తోచే కాదు. పదిసార్లడుగు తాడు

"ఇదిగో పార్వతమ్మా. పాపపుట్టిన రోజుకి కొన్న చీర బాగుందా?"

"వాలా బావుంది."

ఇంతలో లక్ష్మి మరొకిద్దర్ని వెంట బెట్టుకుని వచ్చింది "నాన్నా. నా ఫ్రెండ్స్ వచ్చారు నాన్నా" అంటూ వచ్చిన వాళ్ళని పరిచయం చేసింది. వాళ్ళిద్దరూ వీరా స్వామికీ నమస్కారం చేశారు. వారిద్దరిలో ఒకరు లక్ష్మి స్నేహితురాలు సుగుణ లక్ష్మి పనిచేసే స్కూల్లోనే టీచరుగా పని

చేస్తూంది. రెండో మనిషి రామారావు. ఎమ్ ఏ. లక్ష్మితోనే చదువుకున్నాడు. అందంగా ఆరోగ్యంగానే వున్నాడు. సుగుణ, లక్ష్మి పార్వతమ్మతో కలిసి వడ్డనకు ప్రయత్నాలు చేస్తున్నారు. పార్వతమ్మకు సుగుణ అదివరకే తెలుసు. లక్ష్మితో అప్పుడప్పుడు ఇంటికి వచ్చేది. చాల బుద్ధిమంతురాలు. తనకేగాని కొడుకుంటే తప్పకుండా సుగుణను కోడలిగా తెచ్చుకుని వుండేదాన్ని అనుకునేది పార్వతమ్మ. రామారావును మాత్రం ఆవిడిదివరకెప్పుడూ చూడలేదు. వీరాస్వామి రామారావును భోగట్టాలడుగుతున్నాడు.

''మీదీవూరేనా బాబూ. మీ అమ్మగారూ నాన్నగారూ వున్నారా?''

తనది పొరుగునున్న గ్రామమనీ, తన తల్లీ తండ్రీ అక్కడే వున్నారనీ, ఉద్యోగ ప్రయత్నం మీద యిక్కడున్నాననీ చెప్పేడు రామారావు.

అంతట్లో లక్ష్మి వచ్చి ''వీళ్ళకి పొలమూ, ఇల్లూ వాకిలీ అన్నీ వున్నాయి నాన్నా. ఉద్యోగం లేకపోయినా ఫర్వాలేదు.'' అన్నది.

''కాని ఏదో పనంటూ వుండాలికదండీ పనీపాటా లేకపోతే తోచక పనున్నవాళ్ళను చెడగొట్టే ప్రమాదముంది'' అన్నాడు రామారావు.

అంతా భోజనానికి కూర్చున్నారు. పార్వతమ్మ వడ్డన చేస్తూంది. సుగుణ, లక్ష్మి కలిసి రామారావును పరిహాసం చేస్తున్నారు. రామారావు కూడా మంచి సంభాషణా చాతుర్యం కలవాడే.

''అమ్మా, రామారావుగారికి బంగాళాదుంపలంటే మంచి యిష్టం. కూరైనా సరే, పచ్చిదుంపలైనా సరే'' అన్నది లక్ష్మి. అంతా గొల్లున నవ్వేరు.

''ఏమిటమ్మా పాపం అతన్నలా వేళాకోళం చేస్తావు అబ్బాయి మంచివాడు కాబట్టి సరిపోయింది'' అన్నాది పార్వతమ్మ

''చూడండమ్మగారూ మీ అమ్మాయి నన్నో అడివి మనిషికింద జమకట్టేసింది'' అన్నాడు రామారావు

టూత్ డికే

''అయితే కాంతమ్మా ..మీవారిచేత గోళ్ళు కొరుక్కునే అలవాటు ఎలా మాన్పించావ్?''

''ఆఁ ...ఏముందీ? పళ్ళూడగొట్టేశాను.''

వై. కె. మూర్తి విజయవాడ-2

''అవున్నాయనా, దాని పెంకితనం మరదక్కు చిన్నప్పటినుంచీ అంతే అది'' అన్నది పార్వతమ్మ.

''ఈయన కాలేజీలో మంచి వక్తగా పేరు పొందేరు నాన్నా. మేము బి. ఏ. చదివేటప్పుడు. డిబేటింగ్ కంటెస్టులో పాల్గొన్నాము.స్త్రీలు ఉద్యోగాలు చెయ్యాలా అక్కర్లేదా అన్నది విషయం నేను మరొ ఇదరం చెయ్యాలనీ.ఈయన మరొకిద్దరూ అక్కర్లేదనీ వాదించాము. రామారావు గారు చాలా బాగా వాదించారు, ప్రైయిజు ఆయనకే వస్తుందనుకున్నాము. కాని మేము మాత్రం ఊరుకున్నామా మేమూ గట్టిగా వాదించాము. చివరికి ప్రైయిజు మాకే వచ్చింది, తరవాత రామారావు గారొచ్చి అభినందించారు''

''మీకు ప్రైయిజు రావడం న్యాయమే నమ్మా! అదేమిటి మొగేమిటి అంతా పని చెయ్యవలసిందే' అన్నాడు వీరాస్వామి.

''అదీ నిజమే నాన్నా! జడ్జీలుకూడా వీ లాగే అనుకుని వుంటారు. ఎందు కంటే వాదన చూసి యిచ్చేటట్లయితే ప్రైయిజు రామారావుగారికి వెళ్ళవలసిందే. ఆయన యూనివర్సిటీ ఛాంపియన్‌కదా'' అన్నది లక్ష్మి.

''అయితే ఆయన వకీలు పరేక్ష చది వితే పోయేదే'' అన్నాడు వీరాస్వామి.

''ఆయనేది చదివినా అందులో ఫస్టే నాన్నా. ప్రతి విషయాన్ని కూలంక షంగా చర్చిస్తారు. ఎం. ఏ. లో ఆర్థిక శాస్త్రంమీద ఎన్ని పుస్తకాలు చదివేరో లెక్కలేదు. ఆయన వ్రాసిన వ్యాసాలు చూసి మా ప్రొఫెసరే ఆశ్చర్య పొయే వారు. ఆయన తయారుచెసుకున్ననోట్సు చదివే నేను ఫస్టుక్లాసు తెచ్చుకున్నాను'' అంది లక్ష్మి.

''ఇదేమిటి! కొంతసేపు నేను అవిటి మనిషినని వేళాకోళం చేశారు. ఇప్పు డేమో మహా మేధావినంటున్నారు, ఏది నమ్మడమో తెలియకుండా వుంది'' అన్నాడు రామారావు.

''రెండోదే నమ్మదగినది నాయనా! అయితే నువ్వు మా అమ్మాయికి గురువు గారివికూడా నన్నమాట'' అన్నది పార్వతమ్మ.

''అ, వీకు నేను గురువునైనట్లే'' అని హాస్యమాడేడు వీరాస్వామి. అంతా నవ్వుకున్నారు. పార్వతమ్మ పనస తొనలు పళ్ళెంలోపెట్టి తెచ్చింది.

''అమ్మా, రామారావుగారికి పనసపం డంటే చాల ఇష్టం. మేమంతా తొనలు తింటాంగాని ఆయన మొత్తం పండే తినేస్తారు'' అన్నది లక్ష్మి.

''చూడండమ్మగారూ, మళ్ళా మొద టికొచ్చింది వ్యవహారం'' అన్నాడు రామారావు.

పార్వతమ్మ నవ్వుతూ ''దానితో

ఏమిటిలే నాయనా! అదొక పెంకిపిల్ల'' అన్నది.

''చూడు నాన్నా! అమ్మ రామారావు గారికి గొప్ప సపోర్టిచ్చేస్తున్నాది'' అంది లక్ష్మి. అంతా నవ్వులాటగా మారింది. సుగుణ చేతిగడియారం చూపి తొమ్మి దయిందన్నాది.

''అమ్మో తొమ్మిదే పదండి. అమ్మా ఇవాళ మేము సెకండ్ షో సినిమా ప్రోగ్రాం వేసుకున్నాం'' అంటూ లేచి నిలబడింది లక్ష్మి. వీరాస్వామినీ, పార్వతమ్మనీకూడా సినిమాకి రమ్మని పిలిచాడు రామారావు. కాని వాళ్ళు రాలేమన్నారు

''రాత్రి చాల ఆలస్యమవుతుంది. అమ్మాయినింటిదగ్గిర దిగబెట్టినాయనా'' అంది పార్వతమ్మ.

"ఆయన గొప్ప భయస్థుడమ్మా ఆయన్ని మేం దిగబెట్టాలి'' అన్నది లక్ష్మి. 'అమ్మా ఇవాళ సుగుణ కూడా మనింట్లో పడుకుంటుంది" అని చెప్పింది లక్ష్మి. ముగ్గురూ రెండో ఆటకి వెళ్ళేరు.

''పార్వతమ్మా ఈ అబ్బాయి బుద్ధి మంతుడులాగే వున్నాడు సుమా''అన్నాడు వీరాస్వామి.

''ఏమో అప్పుడే ఏం తెలుస్తుంది. ఆడపిల్ల బుట్టలో పడేవరకూ అందరూ బుద్ధిమంతుల్లాగే వుంటారయ్యా. తరవాత తెలియాలి అసలు రంగు. మొదట్లో నువ్వూ బుద్ధిమంతుడివేగా,'' అంటూ నవ్వింది పార్వతమ్మ.

"ఇప్పుడు మాత్రమే మయిందేం? బుద్ధిగా లేనా? నువ్వు నన్ను కుక్కని తిప్పినట్టు తిప్పుతున్నావుగా."

"నువ్వా తిప్పుకుంటున్నావు నన్నో పిల్లిలాగా'' వీరాస్వామి పెంకు లెగిరి పోయేటట్టు నవ్వేడు. పార్వతమ్మ కూడా గట్టిగా నవ్వింది. వాళ్ళ నవ్వులో గడచిన ఇరవై ఏళ్ళ జీవితంలో అనుభవించిన సంతృప్తి ఆనందమూ వెల్లడయాయి.

(సశేషం)

అరటి కాయ

బ్రొంత అరటికాయ కూర చలవ చేయును క్రిమిని, పైత్యమునుపోగొట్టును. నోటి వెంట రక్తము పడుట, దగ్గితే రక్తము పడుట. అతి మూత్ర రోగము కట్టును. మేహశాంతి జేయును. కూరలో బెల్లమువేసి వండిన శ్రేష్ఠము. నేతిలో తిపికొవిన మంచిది. కొంచెము విరేచన బద్ధము చేయును. పచ్చికాయ ఎండించి కొట్టి పిండిచేసి ఉప్పుతో తినిన అజీర్ణము, పులితేన్పులు. అగ్ని మాంద్య ముతగ్గును అరటి దూట పచ్చడి చలవ చేయును. కఫమును హరించును. వాతము పైత్యము, తాపము శమింపజేయును

అరటిచెట్టు నీడ తాపము పైత్యము మేహము నణచును.

అరటి పండు దేవతాప్రీతికరమైనది. అందువల్లనే దేవునినైవేద్యమునకు అంతటాఅరటి పండ్లు వాడుదురు ఈ పండు పైత్య శాంతి, మేహశాంతి కలుగ జేయును. వీర్యపుష్టి. బలము ఇచ్చును; చిక్కని రక్తమును పుట్టించును. కాశము, పొడి దగ్గును తగ్గించును. గొంతుక శుభ్ర పరచును. అమృతపాణి అరటిపండు పైన చర్మము కొంత నల్లబడిన తరువాత తినిన అమృత తుల్యము బాగా ముదిరి వాటంతటవి పండిన పండ్లకు పై గుణములన్ని వుండును. ఎక్కువగ తినిన అజీర్ణము చేయును. పరగడుపున తినరాదు. అజీర్ణము దగ్గు పుట్టించును. అరటి యాకులో భోజనము పరిశుభ్రముగ నుండును. రుచిని పుట్టించును విషమును పోగొట్టును. ప్రశస్తమైనది (ముఖ్యముగ క్లీనింగ్ పని తప్పును)

ఆముదము.

ఆముదము వెగటుగ, చేదుగ, జిగురుగ నుండును. ఆముదపు ఆకులు మూడు నాలుగు వేసి తలకు కట్టిన వాతము, మేహము చేతపట్టిన తలనొప్పి పోటు తగ్గును. ఆముదముతో వెలిగించబడిన దీపము లక్ష్మీ కరము ఆరోగ్య కరమునని పెద్దలందరు కండ్లకు చలవచేయును. ఆముదపు లేతకాయల కూర జిగటవిరేచనములు తగ్గించును. ఆముదము దుష్ట జలమును, రక్తము కూడి. గడ్డ కట్టినదానిని కరిగించి తగ్గించును.

1 లేక 2½ ఔన్సుల ఆముదము దానిలో సగము అల్లపు రసము అల్లపు రసముతో సమముగ తేనె కలిపి ఒక పొంగు వచ్చునట్లు కాచిగదించి గోరు వెచ్చ పుచ్చుకొనిన బాగుగ విరేచనములు చేయును. పైత్యము, శ్లేష్మము తీసి వేయును. ఆరోగ్యము నిచ్చును. ఆ పూట పలచని మిరియాలచారు అన్నము తినవలెను. అప్పుడప్పుడు ఆముదము పుచ్చుకొనిన పొత్తి కడుపును శుభ్రపరచి అందుపుట్టెడు రోగముల నణచును. నరములను కూడ శుభ్రపరచును. జలుబు చేతబుట్టిన దగ్గునణచును. మూత్రపు సంచిలోని నొప్పిని. నడుము నొప్పిని అణచును. నులిపురుగులను పోగొట్టును ఊపిరి గుట్టు నొప్పిని అణచును.

భయం!

ఉన్న వాడికి
    చావంటే భయం!
లేని వాడికి
    బ్రతకాలంటేనే భయం!
ధనవంతుడికి
    రాత్రంటే భయం!
దరిద్రుడికి
    పగలంటేనే భయం!

నీతి-నిజాయితి

నీతికి నిలువ నీడలు లేవు
నిజాయితీకి రోజులు కావు
నీతిగా బ్రతికేవాడికి
నిత్యం ఎదురుదెబ్బలు!!!
నిజాయితీగా నడిచేవాడికి
నిరంతరం మండుకుంపట్లు!!!
ఐనా—ఏనాటికైనా,
నీతి నిలుస్తుంది!
నిజాయితీ గెలుస్తుంది!

—తెన్నేల ఎలీషా

బొమ్మ-బొరుసు

పవని నిర్మల ప్రభావతి

అతగాడి కాళ్ళు అలవాటు లేని మార్గంలో నడుస్తున్నాయి. అందు కేనేమో తడబడు తున్నాయి. రాత్రి తొమ్మిదిన్నర కావా స్తోంది. "సెకెండు షో" పిక్చ ర్లకు వెడుతున్న జనం, రిక్షాలూ, ఫస్టు షో నుంచి వస్తున్న జనం రిక్షాలూ....కార్లూ....

ఆ చీకటి "కార్నర్స్" లో అక్క-డక్కడా అమ్మాయిలు....కాదు అమ్మాయి లలా మేకప్ చేసుకున్న "అమ్మ"లు. గాజు "బొమ్మ"లు! దిష్టి "బొమ్మ"లు! ఆహ్వా నాలూ. అంగీకారాలూ. తిరస్కారాలూ, ఏమిటో కొత్తగానూ. కుతూహలంగానూ వుందతగాడికి. ఇంతక్రితం ఎప్పుడూ ఇంత పరిశీలనగా ఇలాటివి గమ నించలేదు....ఎవరేనా గుర్తు పడతారేమో నని భయం.. .వెనకాల కారుహారన్... త్రుళ్ళిపడి పక్క-కు తప్పుకున్నాడు.

"గుమాస్తా జగన్మోహనరావు . కోటీశ్వరుడేం కాదు. లక్షాధికారి కూడా కాదు. ఏ పంచాయతీ ప్రెసిడెంటూ. సమితిరాజూ. మునిసిపల్ ఛైర్మన్ మంత్రి....వగైరాలేమీ కాదు....కాబోడు కనీసం పేరులో వున్న "జగన్మో త్వమూ" లేదు కాకున్నా అమ్మా. లకు ఎంతటి "ఓవర్ కాన్ఫిడెన్స్" పోతే ఈ పేరు పెడతారు! ఏమీ క నన్ను ...ఆఫ్టరాల్ ఓ గుమాస్తాని ఎవరో గుర్తు పట్టేస్తారనీ ...సినిమా, లకులా ఆటోగ్రాఫులకోసం ఎగబడ రన్నట్లు. నేనేదో నక్కి-నక్కి- పోవటం వింతగాలేదూ?" అనుకున్నాడు జగన్మోహనరావు

"ఆ! అంతగా అయితే ఆఫీసు ప్యూనో! తోటి గుమాస్తాల్లో ఎవరేనానో గుర్తు పడితే పట్టనీ! ఏం? వాళ్ళంతా సిగరెట్లు కాల్చటం లేదూ? పేకాడటం లేదూ? చాటు మాటు "వ్యవహారాలు" లేవూ? అలాగే ఈ రోజు నేనూ సరదా పడుతున్నాను! సరదా! సరదా పడుతున్నానా నేను? నైతిక పతనానికి నాందిని సరదా? తీసుకో గలనా?" అతగాడి మనసు ఎదురు ప్రశ్న వేయటంతో అతగాడి ఆలోచనలు అత గాడి జీవితంలోకి పరుగులు తీశాయి. మరేం చెయ్యాలి? ఈ విశాల నగరంలో మూడు రూము లనబడే ఇంటికి అరవై

రూపాయలు బాడుగ. అమ్మ, నాన్న చెల్లాయి....తమ్ముడు... తనూ, తనభార్య లలిత... గూడులో గుట్టబడిన జనం! సర సాలకూ, సరదాలకూ నోచుకోని బ్రతుకు!

అసలు తనలాటి వాడు పెళ్ళాడ కూడదు! ఇప్పుడు కోరుకుంటున్న "సరదా"లతో సరిపుచ్చుకో వలసింది. నాలుగువేలు కట్నం. అందమైన భార్యా అనగానే, అమ్మా, నాన్నలతో బాటుతనూ ఏదో బావుకుందామనుకున్నాడు!

పగలంతా రద్దీ . ఆఫీసు తొందరా. తున్నాడు....పదిహేనేళ్లు నిండిపోయాయి. అటు బాలుడు. ఇటు యువకుడుకానీ సంధి వయసు.. .వాడికి ఏదో కుతూహలం. లలితతో తనేం మాట్లాడ తోనని ...చెవులింత చేసుకుంటాడు . నిద్రపోడు ఓ పటాన! పోయాడో లేదోనని అనుమానం వేధిస్తూనే వుంటుంది. కసురుకునేవయసు కాదు అధనా కసురుకున్నా అమ్మా,నాన్నలకు వినిపిస్తుంది....వాళ్ళేమనుకుంటారోనని భయం....పగలంతా చాకిరితో, ఆశలతో, కలలతో అలసి పోయిన లలిత ...

ఆడది సరదా వస్తువు మాత్రమే కాదు. మగవాణ్ణి చెడగొట్టనూ వచ్చు.. బాగు పరచనూ వచ్చు!

దారి తప్పే అర్భకుడికి సరైన మార్గం చూపే వ్యభిచార పతివ్రతలూ వున్నారు మన దేశంలో!!

స్కూళ్ళ తొందరా, వంటా. సిగ్గుపూర్తిగా వదలని లలిత....ఇంత మందిలో పలకరించటానికి సిగ్గుపడే తనూ.... పరాయి వాళ్ళుగానే వుండి పోతారు పగలంతా!

ఇకరాత్రి....వాకిటి గదిలో అమ్మ, నాన్న, చెల్లాయి. మధ్య గదిలో తను, లలిత, తమ్ముడు....మూడో గది వంట గది... రాత్రి పదిదాటాక కదిగితే....అది ఆరేడెప్పుడు!

తమ్ముడు పిఫ్తుఫారం చదువు కాస్సేపు ఏదో ఆనందం ఆశించి ...ఆశ చచ్చి....కాస్సేపట్లో నిద్రపోతుంది! నిద్ర పట్టని తను.


మధ్య రాత్రిలో బాత్ రూంలోకి వెళ్లాలంటే. మధ్యగది (తమగది)లోనుంచే. వంట ఇంట్లో నుంచి వెళ్ళాలి...అమ్మ ఒకసారి, నాన్న ఒకసారి....చెల్లాయి ఒకసారి ...తలుపు తట్టి....తలుపుతీస్తే కోపంతో బిగుసుకుపోయిన తమ మధ్య నుంచి వెళ్ళటం, రావటం....చూస్తుండగానే తెల్లారిపోవటం....చర్విత చర్వణం.



ఇదా జీవితం....ఇదే నా జీవితం!

ఇలాటి వెధవ జీవితం కోసమా ఇరవై ఆరేళ్ళు ముఖ్యంగా గత నాలుగేళ్ళు కలలు కన్నది! పెళ్ళయి ఆరునెలలు దాటినా అరమరలేని దాంపత్య జీవిత మధురిమ....తామిద్దరూ చవిచూడలేదంటే ఇదెంతటి దురదృష్టం? ఈ దేశంలో ఇలాటి దురదృష్టవంతులే ఎక్కువేమో!

సినిమా అంటే చెల్లాయీ, తమ్ముడూ హాజరు! వాళ్ళిద్దర్నీ వేరుగా వెళ్ళండని అమ్మ నాన్న చెప్పరు! తామిద్దరూ చెప్ప లేరు? ఖర్చు పదిరూపాయలు....లలిత పక్కన కూర్చున్న చెల్లాయి (దాని ఊహలకూ రెక్కలొస్తున్నాయి మరి.) లలిత చెవిలో .. తన మాట చెవి దూరకుండా రొద చేస్తుంటుంది! తన పక్కన కూర్చున్న తమ్ముడు....తన చెయ్యి ఏ క్షణంలో లలిత చేతిని స్పృశిస్తుందో "ఎక్స్-రే" కళ్ళతో కనిపెడుతుంటాడు! సినిమానుంచి వచ్చి చికాకు! ఆ నెలలో



అదనంగా అప్పు ఇరవై రూపాయలు తేలటం తప్ప మరో ఆదాయం ఆనందం వుండదు!

అమ్మ, నాన్న, చెల్లాయి, తమ్ముడికి కలిపి తన జీతంలో మంచి "ఇంత" అని ఇచ్చేస్తే ...వాళ్ళంతా వేరుగా వుంటే... తనూ లలితా ఓ చిన్నగదిలో.... వాళ్ళందరికీ కాస్తంత దూరంగా వేరుగా వుంటే ఎంత హాయిగా వుంటుంది! ఈ ఆలోచన రోజుకు కొన్ని వందలమార్లు చేయటమే తప్ప....ఆచరించ లేని కనీసం అమ్మ నాన్నలతో చెప్పలేని బలహీనత....ప్రాణం తీస్తోంది. కోడలు పిల్లని తమ దగ్గరే అట్టిపెట్టుకుంటే తప్ప .. కొడుకు తమకు దక్కడని. అందుకు అనుగుణంగా అనుబంధాల సంకెళ్ళు వేసే అమ్మా నాన్నల చతురత... జాలి గొలిపే "కష్టాల.... ఆర్థిక కష్టాల....చిన్నప్పట్నుంచీ పెంచి పెద్ద చేయటంలో పడిన కష్టాల పరంపర వాక్చతురత....తన చుట్టూరా పాలెగూడు అల్లేశాయి! ఊపిరాడటం లేదు.

శరీరమూ, మనసూ, కోరికల బరువుతో ఒరిగి పోతున్నాయి ...ఎలాగూ ఆ నరకంలో తను గడపలేడు. ఏదో వెర్రి కోపం....తిక్క,

తన సరదాలు తను తీర్చుకుంటాడు.

ఇలాటి సరదా కొడుక్కి అబ్బాయని తెలిస్తే అమ్మా, నాన్న బాధపడతారేమో గానీ, భయపడరు: కారణం కోడలు ''ఎర'' తమ దగ్గరే వుంది. కొడుకు సంపాదన లేకుంటే, పదో, పాతికో (సినిమా ఖర్చు) ఇలా తగలడినా....మిగతాది తమచేతికే రాకపోదని భరోసా.

''సార్! ఈ వేపు రాండి!'' మొరటుగా, రహస్యంగా, దగ్గరలో వినిపించిన గొంతుకతో, త్రుళ్ళిపడ్డాడు జగన్మోహన రావు....బుర్ర మీసాలతో, గళ్ళ లుంగీతో, కండ పుష్టితో, సినిమాలలో విలన్ అను చరుడిలా వున్న వాడొకడు, ఎలక్ట్రిక్ లైటు స్థంభం క్రీనీడలో నిల్చుని ఉన్నాడు. జేబులోని ఇరవై రూపాయలు కత్తిరించి లాక్కోడు కదా? అనుకున్నాడు జగన్మోహనరావు.

''చక్కటి అమ్మాయి....ఇక్కడే .. నాలుగడుగులు వేసారంటే చాలుబాబూ!'' అలాగే గుసగుసగా అన్నాడతగాడు. ఈ మాట అంత మొరటుగా ధ్వనించలేదతగాడి కంఠస్వరం యాంత్రికంగా అడుగులు వేశాడు. కుతూహలంతో బాటు మొదటిసారిగా తప్పు చేస్తున్నానేమోనన్న భయం....గుండెలు వేగంగా కొట్టుకుంటు న్నాయి;

"లో ప లి కె ళ్ళం డి!" అంటూనే ''రాజ్యం! ఎవరో బాబుగారొచ్చారు చూడు...." అంటూనే కేకపెట్టాడా గళ్ళ లుంగివాలా!

చిన్న పెంకుటిల్లు రెండే రెండు గదులు....అవతల బాత్‌రూం. పరిశుభ్రంగానే వున్నాయి...రాజ్యం కూడా అందంగానే వుంది, బహుశా తన వయసు వుంటుందేమో ...

''రాండి!'' ఆహ్వానించింది. ఇలాటి ప్రదేశాలను గురించి...తన ఫ్రెండ్స్ కొందరు చెప్పగా విన్నాడు....బిలబిల్లాడుతూ చాలామంది అమ్మాయిలు వుంటారనీ .తను ఎన్నుకోవాలని అదేం లేదిక్కడ...ఇదేదో హై స్టయిల్ సైడ్ బిజినెస్‌లా వుంది!

రెండో గదిలో నవారు మంచం! పరుపు .. టేబిల్ ...మిర్రర్... నీట్‌గా వుంది పొందికగా.

''అలా కుర్చీలో కూర్చోండి ''

దుట్టి వున్న పరుపు పరుస్తూ అంది రాజ్యం, ఆ కంఠ స్వరంలో ఎలాటి భావమూ లేదు . వ్యాపార ధోరణి తప్ప!

''అతగాడు....'' ఏమనాలో తోచక అన్నాడు జగన్మోహనరావు. ''బయటికి వెళ్ళాడు. ఓ గంట దాటాక వస్తాడు.ఏం? ఏవన్నా కావాలా సందు చివర ఉంటాడు పిలవనా?'' అంది.

"ఊహూం! వద్దు!" పులినోట్లో తల పెట్టబోతున్న మేకలా... కుర్చీలో బిగుసుకుపోయి కూర్చున్నాడు....

''బహుశా మీకిలాటివి అలవాటు

లేదనుకుంటాను!'' అంది రాజ్యం టేబిల్, మిర్రర్ దగ్గర ఏదో సర్దుతూ....

''మీకెలా తెలుసు?'' నవ్వటానికి ప్రయత్నిస్తూ అన్నాడు.

"మీ మొహమాటమే చెబుతోంది! నన్ను "మీరు" అనటంలోనూ తెలుస్తోంది!" తమాషాగా నవ్వుతూ అంది రాజ్యం—" ఇక ఇది అలవాటుగా మారనూ వచ్చు .... సరే! ఎలాగూ వచ్చారు...కాలం గడవాలిగా... కాస్తంత కబుర్లు చెప్పుకుందామా?" అంది తిరిగి చనువుగా....

తలూపాడు. నిజానికి గంట ఎలా గడపాలన్నది. ఈ గదిలో అడుగెట్టిన మరు క్షణంలో ఎదురైన సమస్య! బహుశా ఇలాటి వాళ్ళకు ఎదుటిమనిషి 'పల్స్' బాగా తెలుసునేమో!

"మీరు మగాళ్ళు ఇలాటి సరదాలు అలవరుచుకున్నా....సరదాగా వచ్చినా.... పోయేదేం లేదు.. కానీ నాకు ఆడ వాళ్ళకు ...అలా కాదే! ఒకసారి ఈ ఊబి లోకి దిగామంటే. ఇక బయట పడేదిలేదు ... నాలానే!" మంచం చివరగా వదిగి కూర్చుని మృదువుగా అంది రాజ్యం ... ఆమె ప్రవర్తన మాటలు 'లేకి'గా లేవు.

"మరి ఇవ్వి తెలిసి మీరెందుకు దిగారీ ఊబిలోకి!" కాస్త బెరుకు తగ్గి అడిగాడు.

'ఏం చేస్తాం? ఖర్మ! అనే కంటే నన్ను పెళ్ళాడిన మహానుభావుడి తెలివి!'

"మీకు పెళ్ళయిందా?" ఆశ్చర్యంగా అడిగాడు.

"అహా! అగ్నిసాక్షిగా.... అందరాడ పిల్లలకులానే చక్కగా జరిగింది. కట్నంతో సహా కాపురానికి వచ్చాను. మొదట్లో అర్థం కాలేదు గానీ. ఆ ఇల్లో నరకమని తేలి పోయింది... అత్త. మామ. ఆడ బడుచులూ. వచ్చే పోయే బంధువులూ సత్రంలా వుండేదా ఇల్లు ..! ఏ క్షణమూ నాకూ. మా ఆయనకూ కాస్తంత ఏకాంతంగానీ. హాయిగానీ ఉండేవి కావు! ఇల్లు మనుషు

లతో కిటకిట లాడుతుండటం వల్ల.... ఆయన వీధిలో .... నేను ఇంట్లో.... ఎప్పుడో, ఏమిటో....కక్కుర్తితో ఒకరి కొకరం చేరువ అయ్యే వాళ్ళం....ఆ సమయంలో ఆనందం కంటే 'అసహ్యం ఎక్కువగా కలిగేది. మూడేళ్ళు అలా సాగింది! ఈ లోగా ఓ బిడ్డ పుట్టి పోయింది నాకు.

ఆయనగారు విసిగిపోయి ... మీలానే ఏదో దారి చూసుకున్నారు. ఒంటరిగా మిగిలిపోయిన నా పరిస్థితి మరింత ఘోరంగా తయారయింది. చాకిరీ చేయడం... అందరూ తినగా మిగిలిన తిండి చాలనీ చాలకపోనీ.... తినటం నా భర్త చెప్పగా లేదగటానికి కారణం నాలో ఆకర్షణ లేకపోవడమేనన్న తిట్లు తినడం.... బ్రతుకు దుర్భరమైపోయింది'

ఓ శుభముహూర్తాన తరచూ ఇంటికి వస్తూ, నాకు సానుభూతి చూపిస్తూ ... చేరువైన ... మావారివేపు బంధువొకతనితో లేచిపోయాను. తీరా అతగాడితో లేచివచ్చాక నే నతగాడిమీదే ఆధారపడ్డాక నామీద సానుభూతి ఎగిరిపోయిందివాడికి. నా మానాన నన్ను వదలిపోయి ... చక్కగా పెళ్ళిచేసుకున్నాడు(ట)! మా వారికీ దారి వుంది! నన్ను లేవదీసుకు వచ్చినవాడికీ దారి దొరికింది! కానీ నాకు దారేదీ? అలా అలా గాలివాటుకు ఇలా కొట్టుకువచ్చాను ఇక ఇది అలవాటుగా జీవనంగా మారిపోయింది!'' రాజ్యం చెప్పడం ఆపింది. ఆమె ముఖంలో, ఆ అనుభవాల తాలూకు జుగుప్స ప్రతిబింబిస్తోంది. ఏదో అలసటతో కళ్ళు మూసుకుంది. అందంగా వుందనిపించిందిన ఆమె మొహం కఠిన పాషాణంలా వుంది క్షణంలో!


జగన్మోహనరావు ఉలిక్కిపడ్డాడు. రాజ్యం కథ.... తన కథకు దగ్గరగా వుంది. లలితకూడా ఒకనాడు ఇలాగే ... ఆ ఆలోచన అతగాడి శరీరాన్ని మంచు ముక్కలా మార్చింది.

''వెధవ సోదేదో చెబుతూ కూర్చున్నాను రండి. అలా మంచంమీద కాస్తంత విశ్రాంతిగా .'' రాజ్యం దగ్గిరగా వచ్చింది. ఆమె తిరిగి మామూలుగ వుంది. అనుభూతుల కఠితమైన బ్రతుకు తెరువామెది మరి!

''వద్దు వద్దు ... ఇంకో అరగంట వుందికదూ టైం? మీరు మరోలా అనుకోకండి మీ కివ్వవలసిందెంతో చెబితే గంటకూ ఇచ్చేస్తాను!'' అన్నాడు. అతగాడి కంఠస్వరం కొద్దిగా కంపిస్తోంది.

''అదేం? ఉట్టినే డబ్బెందుకిస్తారు? ఇంతదూరం వచ్చి ..? రాజ్యం మాటలు మధ్యలో వుండగానే అన్నాడతగాడు.

''యాంత్రికంగా. కుతూహలంకొద్దీ వచ్చానంతే . మీ డబ్బు ...'' జేబులో నుంచి వందరూపాయలనోటు బయటికి తీశాడు. రెండోసారికూడా తియ్యబోతుం



తగా రాజ్యం వారించింది: "చాల్లెండి మరి ఇవ్వొద్దు. మీకు వెళ్ళాలనుంటే వెళ్ళొచ్చు ..." అంది జాలి నిండిన కళ్ళతో.

గంగబ బయటికి వచ్చాడు. అడుగులు రోడ్డమ్మట పరుగులు తీస్తున్నాయి స్నేహితుడింటి దగ్గరకి వచ్చేసరికి. మనసు ఓ దృఢ నిశ్చయానికి వచ్చేసింది. తలుపు తట్టాడు.

"రాఘవా! మొన్ననోనోరోజు మీ పక్క గదేదో ఖాళీగా వుందని. అద్దె పాతిక అని చెప్పావుగదూ! ఇదుగో అడ్వాన్సు. ఓనరుతో మాట్లాడి రూమ్ రెడీగా వుంచు ... ఓగంటలో సామానూ లలితతో వస్తాను ఓ నెలకు ఈరూంలో సర్దుకుంటాం. ఈ లోగా చిన్న యిల్లెక్కడన్నావుంటే చూస్తానులే." అన్నాడు.

చేతిలో పది రూపాయలు పెట్టి వచ్చినంత వేగంగానూ వెళుతున్న అతగాడికి, వెనకనుంచి 'ఇంట్లో ఏదేనా గొడవజరిగిందేమిటిరా మోహన్?" అంటున్న స్నేహితుడి ప్రశ్న వినిపించలేదు.

అదే సమయంలో రాజ్యం తనచేతిలో వున్న పది రూపాయలనోటుకేసి నిర్లిప్తంగా చూస్తోంది! ఆ గళ్ళ లుంగీవాడు వచ్చి దేగలా ఆ నోటు లాక్కుంటూ "అదేం? వాడప్పుడే నిప్పుతొక్కిన కోతి లాగా పరుగు తీశాడేమిటి? గంట కాలేదే?" అంటూంటే ఉలికిపడిందామె.

"పోనిద్దూ! పిరికి గొడ్డు!" అనేసింది. గళ్ళలుంగీవాడు నవ్వుకుంటూ బయటికి వెళ్ళాడు.

రాజ్యం మనసులోమాత్రం ఏదో వేదన రేగింది "పాపం! మంచివాడులా వున్నాడతగాడెవరో! ఏదో ఆవేశంలో. ఏదో ఆశించి వచ్చాడు. కాస్తంత ఆనందం కలిగించివుంటే ఏం పోయేది నాకు! నాకీ వృత్తేం కొత్తా?

కానీ....ఈ ఊబి...ఒకసారి అలవాటు పడితే....మరి వదలదు. ఎక్కడో ఓ చోట కాలుజారుతాడు కాబోలు ఏమో వా తెందుకు? నేను మాత్రం అతగాణ్ణి పతనానికి లాగలేదు....ఏదో కథ అల్లి... చెప్పేశాను! నిజానికి ఈ మొరటు. బుర్ర మీసాల. గళ్ళలుంగి వెధవే నా అసలు మొగుడనీ....వాడే వాడి తాగుడుకోసం. విలాసాల కోసం ...నన్నీ నరకంలోకి తోశాడనీ....వాడు చెప్పినట్టు వినకపోతే చావ కొడతాడనీ....ఈ దేశంలో పతివ్రతలు ఇన్ని రకాలుగా వుంటారనీ.... నిజం అతగాడికి తెలిస్తే ...ఇక్కడే ప్రాణాలు వదిలేవాడేమో ...పాపం!ఏమైనా నాకు తగని అలసటగా చిరాగ్గా వుందిరోజా వీడికి డబ్బొచ్చింది .. ఇకనా జోలిరాడు! హాయిగా నిద్రపోతాను!" అనుకుంటూ లైటు తీసేసి .. మరు నిముషంలో నిశ్చింతగా నిద్రపోయింది రాజ్యం.

అమ్మా. నాన్న. చెల్లాయి, తమ్ముడు. ఎవరో చచ్చినట్లు గోలపెడుతుండగా. ఇరుగు పొరుగు వారు తల కోరకంగా వ్యాఖ్యానిస్తూ. చూస్తుండగా....యుగ యుగాలుగా మనిషి అన్వేషిస్తున్న ఆనందపు అంచులు చేరటానికోసం....అదేమటన్నది విడమరచి చెప్పటం ఇష్టంలేక చిత్తరవోయి వున్న లలిత చెయ్యి ధైర్యంగా పట్టుకుని. రెండు సూటుకేసులతో రిక్షాలో బయల్దేరి....ఆ అర్ధరాత్రి వేళ ఆ చిన్నగదిలో "గృహ ప్రవేశం" చేశాడు జగన్నాధరావు.

"అక్కా! రాజ్యం! నీ మేలు జన్మ జన్మలకూ మర్చిపోలేను!" అందతగాడి హృదయం ఆర్ద్రంగా! ❋

శ్రీ మాతృ దర్శనము

చాలా కాలంగా పాండిచ్చేరి అరవిందాశ్రమం గురించి, శ్రీమాత గురించి వినడమే కాని దర్శించే భాగ్యం కలుగలేదు.

కొన్నాళ్ళ క్రితం ప్రసిద్ధి చెందిన వేలాంగన్ని మేరీ మాత చర్చికి వెళ్ళాము. మేరీ మాతను దర్శించి తిరిగి వచ్చేటప్పుడు పాండిచ్చేరి మీదుగా వస్తున్నాము. ఎన్నాళ్ళగానో మనసులో వున్న కోరిక ప్రకారం అరవిందాశ్రమం ఎక్కడో అడిగి తెలుసుకుంటూ వెళ్ళాము. ఆశ్రమ వాతావరణం పచ్చని చెట్లతో అందమైన పూలతో నిండి చాలా ఆహ్లాదకరంగా వుంది. అక్కడ మా కెదురైన ఆశ్రమ వాసుల్లోని వకరితో ఇలా ఆశ్రమం చూదామని వచ్చాము అని చెప్పాము. వారు ఎంతో మర్యాదగా మమ్మల్ని తీసికెళ్ళి లైబ్రరీ. అరవిందుల సమాధి. ప్రెయర్ హాలు అన్నీ చూపించారు. అరవిందుల పాలరాతి సమాధిని రకరకాల పూలతో వివిధ రీతుల్లో అలంకరిస్తున్నారు. అక్కడి స్త్రీలు. అవి ఆఫీసులు మూసే సమయం వల్ల మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉంటే మిగతా అన్ని భాగాలు చూడవచ్చన్నారు. ఆశ్రమం చూచాంగదా ఇక ఎక్కడైనా భోజనం చేసి మద్రాసు వచ్చేద్దాం అని బయల్దేరుతుండగా నాకు మద్రాసులోని మా ఫ్రెండొకరు వారి పరిచయస్తులు ఆశ్రమ వాసి ఆయన 'రాజు'గారనే వారిని గురించి తరచు చెపుతూండడం చటుక్కున జ్ఞాపకం వచ్చింది.

అక్కడొకరిని శ్రీరాజుగారిని గురించి అడుగగా తనకు సరిగా తెలియదనీ, అయినా అక్కడకు దగ్గర్లో వున్న ఆఫీసులో అడిగి చూడమనీ చెప్పి. అప్పట్లో ఆ పేరు గలాయన ఆ వూరిలో లేరనుకుంటానన్నారు. ఆ ప్రాంతం మాకు కొత్త. అయినా ప్రయత్నిద్దామని వారు చెప్పిన గుర్తుల ప్రకారం మాతో వచ్చిన వకాయన బయల్దేరారు ఆడవాళ్ళం మేము నలుగురం ఆశ్రమం బైట నిలబడ్డాం. పది నిముషాల్లో ఆయన తిరిగి వస్తూ 'మీరు చెప్పిన రాజుగారనే ఆయన ఆఫీసులో వున్నారట. కొద్ది సేపట్లో వస్తాను వెయిట్ చెయ్యమన్నారట. నాకొకతను దారిలో ఎదురై చెప్పాడు'' అన్నారు. అంతలో ఒకతను అటే వస్తున్నాడు. ''ఇతనేనండీ అలాగే చెప్పింది, అన్నారాయన

''ఏమయ్యా! రాజుగారనే తెలుగాయన మీకు తెలుసా అనడిగాను. ''అవునండీ! నా కోసం మద్రాసునుండి నలుగురు వస్తారు. వాళ్ళతో నేను వచ్చి చూస్తాను వారిని ఆశ్రమం వద్దే వుండమను, అని

నాతో చెప్పారు. ఇక్కడే వుండండి వారు వస్తారు,' అన్నాడు.

నాకు చాలా ఆశ్చర్యమైంది. ఆ రాజు గారి పేరు వినడమే గాని నేనెప్పుడూ చూడలేదాయన్ని. పైగా మేము మద్రాసు వెళ్లే దారిలో పాండిచ్చేరి తగలడం వల్ల కాకతాళీయంగా ఆశ్రమానికి రావడం జరిగిందే గాని ప్రయత్న పూర్వకంగా కాదు అలాంటిది రాజుగారిలా చెప్పడమేమిటని ఆశ్చర్యపోతూ 'రాజుగారెక్కడున్నారు' అన్నాను

అదిగో, అదే వారి ఆఫీసు అని చూపిస్తూ కావాలంటే పోయి అడిగి. చూడండి ' అంటూనే వెళ్ళిపోయాడతను.

సరేనని ఆ ఆఫీసుకు వెళ్ళి రాజుగారిని గురించి అడిగాను.

నేనే నని అక్కడ కూర్చున్న వకాయన అన్నారు.

మేము మద్రాసునుండి వేలాంగన్ని వెళ్ళి వస్తూ యిలా వచ్చామనీ. ఫలానా అని చెప్పాము. ఆయనా మమ్మల్ని గురించి విని యున్నారే గాని ఎప్పుడూ చూడలేదు. సరే పరిచయాలయ్యాక ' ఇది ఆశ్రమంలో భోజనాల హైము. మీరు ఆశ్రమ భోజనం భోంచేసేటట్లయితే రండి అన్నారు.

అంతకంటేనా! అని ఆశ్రమ భోజనం అంటే అక్కడి ప్రసాదంగా భావించి వెళ్ళాము.

వెళ్తూ దారిలో "మేము వస్తున్నట్లు మీకు ముందుగా తెలుసా. అనడిగాను. తెలియదన్నారాయన. అప్పుడు ఒకతనిలా మమ్మల్ని మీరు కొంచెం సేపు వెయిట్ చెయ్యమన్నారని చెప్పాడు. అతనే మీరుండే చోటు చూపించాడు అని విషయమంతా చెప్పాము. ఆయనా ఆశ్చర్యపోతూ తనకేమీ తెలియదన్నారు.

ఇక ఇదేదో దైవ సంకల్పమనిపించింది "భగవంతుడు కొన్ని పరిస్తితులలో మనకు సహాయపడ దలచుకుంటే" శంఖ చక్ర. గదా ధరుడై. పీతాంబరధారియై వచ్చి సహాయపడడు ఏదో రూపంలో వచ్చి సహాయంచేస్తాడు.అనే పెద్దల వచనానికి నిదర్శనం ఇదే కాబోలు. అనిపించింది

భోజనాల హాలు చాలా పెద్దది.ఆశ్రమ వాసులకు అతిధులకు అందరకు ఒకే రకమైన భోజనం బైటనుండి ఇలా ఆశ్రమం చూడటానికి వచ్చిన వారు మాత్రం భోజనానికి మనిషికి ఒకరూపాయి టిక్కట్టు తీసుకోవాలి. రుచియైన భోజనం. క్రమ పద్ధతిలో వడ్డన జరుగుతోంది. మాకు కావలసినవి తెచ్చుకొని డైనింగ్ టేబిల్స్ వద్ద కూర్చొని భోంచేసాము. అంతటా అతి శుభ్రంగా వుంది. చాలా కాలంగా అక్కడే స్థిరపడిన ఆశ్రమ వాసులకు వారి వారి యిష్టాన్ని బట్టి ఇదే భోజనం వసతి గృహాలకు పంపిస్తారట.కొంత మంది ఆ డైనింగ్ హాలుకే వచ్చి భోం

చేస్తారు. క్లీనింగ్ కూడా క్రమ బద్ధంగా జరుగుతోంది. వంటలంతా స్టీమ్‌తో చేస్తారు. అన్ని వయసుల వారు ఎవరి పనిలో లీనమైపోయి చేయటంచూస్తుంటే "Work is prayer" అనే మాతసూక్తికి బద్ధులై పనులు చేస్తున్నారనిపించింది. తరువాత ఆశ్రమంవారు నిర్వహిస్తున్న స్కూలు, ప్రెస్సు. వివిధ పరిశ్రమల కేంద్రాలు చూచాము. ప్రతిచోట స్త్రీగాని పురుషుడుగాని ప్రతి ఒక్కరు శ్రీ మాతచే నియమింపబడిన ఏ పనైనా శ్రీ మాత సేవగా భావించి చేస్తారు. వారికి జీతాలు లేవు. శ్రీ మాతయే వారికి పోషణకర్త.

పెద్ద పెద్ద ఆఫీసర్లు. ధనవంతులు. విద్యాధికులు అన్నీ త్యజించి వచ్చి అక్కడ స్థిరపడినవారున్నారు. వివిధ రాష్ట్రాల నుండి. వివిధ దేశాలనుండి వచ్చిన యోగులుకూడా వున్నారక్కడ. పనిచేసే వారినిచూచి మొదట పాత్రలు తుడిచే చోట, కడిగేచోట ఆశ్రమం వారు నియమించిన పనివారు కాబోలు అనుకున్నాం. కాని వారిలో అనేక ప్రాంతాల నుండి వచ్చిన యోగులుకూడా వున్నారనీ. వారి శిష్యులు అనేకమంది వారిని చూడటానికి వస్తూంటారనీ విని అమితాశ్చర్యం పొందాము. అక్కడివారు ఆశ్రమవాసులే

శ్రీమతి యస్. సుగుణాదేవి

వారికి కావలసిన అన్నివస్తువులు అక్కడ పరిశ్రమకేంద్రాల్లో తయారవుతాయి. ఈ డిగ్రీ వున్నవారే ఈ పని చేయాలనే నిబంధన లేదు అక్కడి చదువులకు కూడా డిగ్రీలతో సంబంధం లేదు. ఎవరికి చేతనైన పని వారు చిన్నా పెద్దా భేదం ఏ విషయంలోనూ కనబరచక నిష్కామ బుద్ధితో చేసుకుపోతారు. సోమరితనం, అశ్రద్ధ అచట కానరావు. ప్రతి వారి ముఖంలోనూ అనిర్వచనీయమైన సంతృప్తి. అణకువ, ప్రశాంతత కనిపిస్తుంది. అందువల్లనేమో వారు ఆరోగ్యముగను, సంతోషముగను కనిపిస్తారు.

కాని కాషాయ బట్టల్లోలేరు. నిరాడంబరంగా అతి సాధారణంగా అన్ని పనులూ చేసుకుపోతూ వున్నారందరూ. మొదట మధ్యాహ్నం మూడుగంటలకు మద్రాసు చేరుకోవాలనుకున్నవాళ్ళం పవిత్రమైన ఆ ఆశ్రమ వాతావరణం నుండి కదలలేక పోయాం.

అన్నీ చూశాక "మదర్" దర్శనాన్ని అడిగాము. దానికి "వారు పెద్దవారయ్యారు. వారి దర్శనం కావాలంటే. వారి పర్మిషన్ తీసుకోవాలి. అందుకు కొంత వ్యవధి కావాలి" అన్నారు అక్కడి వారు. అది మాకు కొంత నిరుత్సాహం


కల్గించింది. అంతలో వారు "ఎవరికైనా వారి బర్త్‌డేకి కనీసం పది రోజులు ముందు వ్రాసుకుంటే 'మదర్' దర్శనానికి పర్మిషన్ యిస్తారు" అని చెప్పారు. అప్పటికి నా బర్తుడే. సరిగా వారం రోజులుంది. వెంటనే పర్మిషన్‌కోసం నా పేరు. పుట్టిన తేదీ వ్రాసి యిచ్చాను. నాతోకూడ మరెవరయినా వస్తే దర్శనం లభిస్తుందా అని అడిగాను. ఇద్దరు ముగ్గురు వరకు రావచ్చున్నారు. మా వారికి ఇలాటి స్థలాలకు రావడం. పెద్దల దర్శనం చేసుకోవటంలో చాలా కుతూహలంవుంది. కనుక వారిని ఒప్పించి తీసుకురావచ్చని తలచాము. ఇక అప్పటికి అంతటితో సంతృప్తిచెంది రాజుగారివద్ద సెలవు తీసుకుని మద్రాసు చేరుకున్నాం.

నా బర్తుడే శనివారం వచ్చిందాసారి. శనివారం, బుధవారం మదర్ దర్శనం ఇవ్వరట. ఆ రోజుల్లో బర్తుడే వచ్చిన వారు ఆ రోజుకు బదులు మరునాడు దర్శనం చేసుకుని వారి ఆశీస్సులు పొందవచ్చుట

ఆదివారం ఉదయం మావారూ, మా తమ్ముడూ నేనూ వగ్గురం బయల్దేరి వెళ్ళాం అరవిందాశ్రమానికి. ఆఉదయం పదన్నర గంటలకు దర్శనానికి మాకు టైమిచ్చారు. మేము పదిగంటలలోపుగా ఆశ్రమానికి చేరుకున్నాము. మాకు క్రితం సారి పరిచయమైన అక్కడి స్కూలులో టీచర్ ఒకామె మమ్మల్ని చూడగానే మాకోసం తీసి అట్టెపెట్టిన అందమైన పూలగుత్తులు తలా వకటిచ్చి మదర్ వుండే భవనంవద్దకు తీసుకువెళ్ళారు.

మేము పైకి వెళ్ళి కూర్చున్నాము. మాలాగా మదర్ దర్శనార్థులై వచ్చిన వారు అక్కడ చాలామంది వున్నారు. వారి వారి జన్మదినాన మదర్ దర్శనం చేసుకొని ఆశీస్సులు పొందుటకు వచ్చిన భక్తుల్లో చిన్న పిల్లల నుండి ముసలివారి వరకు వున్నారు. ప్రతి వారి వద్ద ఆకర్షణీయమైన రంగుల్తో ముచ్చటగా కట్టబడిన పూలగుత్తులున్నాయి. ఆశ్రమం లోనే ఆలా అందంగా కట్టిన పూల గుత్తులు మదర్‌కు కానుకగా తీసి కెళ్ళుటకు దర్శనార్థులకు వారే యిస్తారు. అదొక నియమమున్న దక్కడ: ఒక్కొక్కరిని వరుసగా పిలుస్తున్నారు. నా వంతు వచ్చింది.

పూల గుత్తులు తీసికొని మదర్ వున్న రూములో ప్రవేశించాము మేము. ఎటు చూచినా రకరకాల ఆకర్షణీయమైన పూల గుత్తులతోను. అతి శుభ్రముగానున్న ఆ ప్రదేశం పవిత్ర భావాన్ని కలగజేస్తోంది. గది మధ్యలో నేము కుర్చీలో చిరునవ్వుతో మూర్తీభవించిన శాంత మూర్తితో కూర్చుని వున్నారు వృద్ధాప్యంలోనున్న మదర్. తన దర్శనానికి వచ్చిన వారిని ఆప్యాయంగా తల



మీద చేయివేసి చిరునవ్వుతో ఆశీర్వదిస్తున్న దైవాంశసంభూతురాలైన ఆ మూర్తిని చూస్తూ అలాగే వుండాలనిపించింది. ప్రతివారిని ఆశీర్వదించి గులాబి పూరేకులున్న చక్కని చిన్న చిన్న కవర్లను ఆమె చేతితో యిస్తారు. ఆ మహా ప్రసాదం స్వీకరించి తృప్తితో బయటకు వెళుతున్నారందరూ. తమ జన్మదినాన మదర్ దర్శనం, ఆశీస్సులు, కోరివచ్చిన వారికి మాత్రం ఆమె తన సంతకంతో వున్న చక్కని కార్డు యిస్తారు. ముచ్చటయిన ఆ కార్డుకు ఒక ప్రక్క అరవిందుల ఫోటో వుంటుంది. రెండవ ప్రక్క మనపేరు. పుట్టిన తేది మదర్ ఆశీస్సులు ఆమె స్వయంగా వ్రాసి సంతకం చేసి యిస్తారు. ఆమె ఆశీస్సులు పొంది పవిత్రమైన ఆ కార్డు, ఆమె యిచ్చిన పూలు తీసికుని దైవాంశ సంభూతురాలైన మదర్‌కు మనః పూర్వకంగా నమస్కరించి భక్తి భావం నిండిన మనస్సులతో బయటకు వచ్చాం. మేము ముగ్గురమూ ఆశ్రమంలో భోజనం చేసి సాయంత్రానికి మద్రాసు చేరుకున్నాము.

అప్పటినుండి మా వారికి తన బర్త్‌డేకి పవిత్రమూర్తియైన మదరే సంతకంతో వున్న బర్త్‌డే కార్డు తీసుకుని ఆమె ఆశీస్సులు పొందాలని తీవ్రమైన కోరిక కలిగింది

అలా ఎదురు చూస్తున్న వారి బర్త్‌డే వచ్చింది. షుమారు పదిహేను రోజుల ముందుగా మదర్ పర్మిషన్ కోసం ఆశ్రమానికి లెటర్ వ్రాశాము.మదర్ పర్మిషన్ తీసుకు పంపిస్తాము పర్మిషన్ వచ్చాకమీరు రాకుండ వుంటె బాగుండదు అని వారు రిపె యిచ్చారు. లోగడ నాకు పరిచయస్తులొకరు వారు బర్త్‌డేకి మదర్ దర్శనం చేసుకు ఆశీర్వాదం పొందాలని అభిలషించారు. నేను ఆశ్రమవాసులకు వ్రాయగా వారు మదర్ పర్మిషన్ ఇచ్చారు. రమ్మని వ్రాశారు. కాని వారు వీలుపడక వెళ్ళలేదు. సరిగదా ఒక జాబుకూడవ్రాయ లేదట. వారా విషయం గుర్తు జేస్తూ పర్మిషన్ తీసుకు పంపిస్తాము నిర్లక్ష్యం చేయక తప్పకరండి అనివ్రాశారు. మా వారు ఆ రోజున వారికి ఆఫీసు వర్కింగ్ డే అయినా శలవు పెట్టి మదర్ దర్శనానికి వెళ్ళాలని తీర్మానించుకున్నారు. బర్త్‌డే దగ్గరవుతున్న కొద్దీ ప్రతిరోజు పోస్టులో పర్మిషన్ లెటర్‌కోసంఎదురు చూస్తున్నాం కాని ఎంతకీ ఆ లెటర్ రాలేదు. కారణం అర్థం కావటంలేదు. ఇక రేపు బర్త్‌డే అనగా ఆ సాయంత్రం పోస్టు కూడా చూచి లెటర్ రానందుకు చాలా నిరుత్సాహం చెందాము. ఆ రాత్రి మావారు "ఏ కారణం చేతనైనా వారు వ్రాసిన రిప్లై లెటర్ మనకు చేరకపోవచ్చు.లేదా మనకు జాబు వ్రాయవలసిన వారక్కడ సమయానికి లేకపోవచ్చు. ఏమైనా మనం ఫలానా రోజు బర్త్‌డే అని వ్రాసియున్నాము. కాబట్టి "టేక్స్ ఛాన్స్"రేపుదయం బయల్దేరి వెళ్దాం" అన్నారు. మరొకరు కూడా అదే సలహా యిచ్చారు, సరే మన్నాడు బయల్దేరి వెళ్ళాము. ఆశ్రమ వాసులకు విషయం వివరించాము.తమాషా ఏమంటె ఆ రోజు బుధవారం అయింది. మదర్ దర్శన మిచ్చే రోజు కాదు. కాబట్టి మర్నాటికి పర్మిషన్ యిచ్చారు కాని మా వారికి అతి ముఖ్యమైన ఆఫీసు పనులుండటం వల్ల మరునాడు ఉండటానికి వీలుపడనందున చాలా ఆలోచించి చివరకు "సర్వీస్ ప్రేయర్", స్వధర్మానుష్ఠానమే పరమ ధర్మము అని విశ్వసించుకుని మర్నాటి ప్రోగ్రాం కేన్సిల్ చేయించారు. మరొకరోజు దర్శనానికి అనుమతియు మదర్‌వద్ద నుండి పూరేకుల ప్రసాదం తెచ్చిచ్చారు ఆశ్రమవాసులు. పాండిచ్చేరిలో ప్రస్తుతం అరవిందాశ్రమం ఉన్న ప్రదేశంలో పూర్వం అగస్త్య మహర్షి ఆశ్రమం వేదపాఠశాలవుండేదని చరిత్రకారులు, భూగర్భపరిశోధకులు పరిశోధించి చెప్పారట. మావారి బర్త్‌డేన ఇతర దేవాలయాల బదులు ఆ పవిత్ర స్థలానికి వచ్చామనే తృప్తితో సాయంత్రం వరకు అక్కడే గడిపి వచ్చాము.

తరువాత మరొక ఆదివారము ఆశ్రమవాసులు అతిశ్రద్ధగా జాబు, టెలిగ్రాం ద్వారా మదర్ పర్మిషన్ నక్షత్రం కూడా కలిపి వచ్చింది. మా ఫ్రండ్స్ మేము

కలసి వారికి కూడా మదర్ దర్శనానికి పర్మిషన్ లభించడంవల్ల అందరం కలసి వెళ్ళాము. మదర్ దర్శనానికి ఇంకా వ్యవధి ఉంది. అరవిందుల సమాధివద్దకు వెళ్ళాము. ఆధ్యాత్మిక రంగంలో మహోన్నత స్థాయినందుకున్న అరవిందయోగి సమాధివద్ద స్త్రీలు, పురుషులు అనేకమంది భక్తులు ఎవరికి తోచినచోట వారు కూర్చుని ధ్యాన నిమగ్నులై వున్నారు. పవిత్రమైన సంతృప్తితోను భక్తి భావంతోను తేలిపోతూండగా కొంతసేపు అక్కడే గడిపాము. పుస్తకాల్లో చదివే మహర్షుల ఆశ్రమ ప్రాంతాల ప్రశాంతత స్వయంగా అనుభవిస్తున్నట్లుంది. నాకు అక్కడ ఆ తర్వాత అక్కడి వారొకరు పూలగుత్తులు తెచ్చియిచ్చి మమ్మల్ని మదర్ వద్దకు తీసికెళ్ళారు.

సర్వము మరిచిపోయి మదర్ సన్నిధిలో కొద్ది క్షణాలు గడిపాము. ప్రతివారికి అదొక దివ్యానుభూతి. ఆ దేవతా మూర్తి చిరునవ్వుతో చూస్తూ అతిప్రేమగా మమ్మల్ని ఆశీర్వదించి పువ్వుల ప్రసాదం ఆమె చేతిమీదుగా యిచ్చారు. మానవ శరీరంతో వున్న దైవ స్వరూపమైన ఆ


దివ్యమాత, ప్రేమమూర్తికి మనః పూర్వకంగా భక్తితో నమస్కరించి ప్రసాదం తీసికొని బైటకు వచ్చాము

రెండువేలమంది యున్న ఆ ఆశ్రమ వాసులు ప్రతివారు కూడా కల్లాకపటం లేకుండా స్వచ్ఛమైన మనస్సులతో ప్రతిఫలా పేక్ష లేకుండా సేవలు చేస్తున్నా రంటె అది శ్రీ అరవిందులు చెప్పినట్లు "త్రిమూర్తి స్వరూణియైన ఆ మాత శక్తియే" ఆ శక్తి వల్లనే అందరం ఆకర్షితులమవుతున్నాము. తొంభై ఐదు సంవత్సరాల వయసుగల ఆమె ఇప్పుడు కూడ ప్రపంచంలో అన్ని ప్రాంతాల నుండి ఆమెకు వచ్చే ఉత్తరాలు అక్కడి వారు చదివి వివిపించగా తగిన సలహాలు ఆశీస్సులు పంపిస్తూంటారు. ప్రతి రోజు జన్మ దినానఆమె దర్శనానికి వచ్చే వారందరకు, కార్డుల మీద ఆశీస్సులు స్వయంగా వ్రాసి సంతకం చేసి యిస్తారు.

మంగళప్రదమైన శ్రీ మాతదర్శనము నమ్మినవారికి జయప్రదము శుభప్రదము కాగలదు. ఆశ్రమవాసులందరివద్ద శలవు తీసికొని ఆ సాయంకాలము ఆశ్రమం వదలి వచ్చాము.

మొదటనుండి అక్కడి శ్రీ అరవిందుల సమాధి ప్రదేశం, శ్రీమాతతో పాటు నా మనస్సును ఎక్కువ ఆకర్షించినది అక్కడ పూలకు వున్న ప్రత్యేక స్థానం. ఎటు చూచిన స్వాగత మిస్తున్నట్లు మనోహరమైన పూలు, చెట్ల నిండా విరివిగా పూచిన పూలు, ఎవరి రూముల్లో చూచినా రకరకాలుగా అలంకరించిన పూలు చూస్తుంటె వింత గొలిపింది. తరువాత నేను ఆ రాజుగారిద్వారా తెలుసుకున్న విషయం. "శ్రీమాత పుష్పాలను అమితంగా ప్రేమింతురట. పుష్పముల ద్వారా ఆశీర్వచనముల నొసగుట శ్రీమాత ప్రత్యేకత. ఎవరైనను వారికి పుష్పముల నర్పించుకొని నపుడు వారి అభిప్రాయము ను, సంకల్పములు ఆ పుష్పముల ద్వారా స్పష్టముగ శ్రీమాత తెలిసికొందురు. తిరిగి ఆమె పుష్పములను వారికిచ్చి నపుడు ఆమె ఆశీర్వాదములను ఒక ప్రత్యేక భావముతో ఆయా పుష్పముల ద్వారా వారికి యిత్తురు. శ్రీమాతయందు భక్తి శ్రద్ధలు కలవారు దానిని అర్థము చేసికొని ఆ పుష్పములను భద్రము చేసుకొందురు. ఈ విషయమై శ్రీ అరవిందులు "శ్రీ మాత పుష్పములను ఆశీర్వచనములగనే గాక, వ్యాధులు, భాదలు, నివారించుటకు కూడ ఇచ్చుచున్నారు." అని చెప్పిరట. మాతృ శ్రీ వాక్కులు:- (నవరత్నములు).

1. నీవు తప్పక తెలిసికొనవలసినది, మరువరానిది ఒకటున్నది. యేమన: సత్యమైనది, పవిత్రమైన దంతయు కాపాడబడును అద్భుతమైనది, అపవిత్రమైనది మాత్రమే నశించును.



2 మానవుడు సత్యశీలుడైనచో దైవమును చేరగలడు.

3. పూర్ణముగ ఋజువుగ నుండుము. ఏ జయము గాని నీకు లేదనబడదు.

4. యుక్తమైన భావముతో చేయబడు కర్మ ధ్యానమేయగును. అది విన్ను నాకు సమీపమునకు తెచ్చును.

5. మనము ప్రార్థన జేయునట్లు కర్మను జేయుదము గాక: ఏలయన నిజముగ కర్మ దైవమునకై యొనర్చెడు యుత్కృష్టమైన శారీరక ప్రార్థన.


6. సత్యమును ప్రేమించు వారలతోనే దైవముండును. మరియు అతని శక్తి వారి విజయమునకు తోడ్పడు చుండును. సదా సత్యమునే పలుకుట ఉదాత్తతయొక్క ఉత్తమ లక్షణము.

7. దైవమునే స్మరించు చుండుము. దైవము నీతో నుండును.

8. విజయముకన్న సత్యమునందు అధిక అకాంక్షతో నుండుము.

9 సంకుచిత భావముంతోను దురాలోచనలనెడి బురదతోను నీ హృదయమునందు మచ్చలు పడనీయకుము. తద్వారా నా రక్షణ నుండి విన్ను దూరము చేయనీయకుము.

*



గణేష్ పాత్రో

(గత సంచిక తరువాయి)

ఆ రచయిత తన పాత్రని రాయవల సొస్తే విన్పందేహంగా దుష్టపాత్ర చేసె స్తాదేమో! కుముదిని ఒంటరిగా తోట కొస్తూండడం చూడగానే, చెట్టుమీదనుండే కన్నుగొట్టి ఈలవేస్తాడు గభాల్న చెట్టు మీద నుండి దూకుతాడు. "హహ్హా!" అని రెండుచేతులూ బారజాపి దారికడ్డంగా విల్చుని విలవిక్ రామేన్ను ఫోజు పెడ తాడు. కుముదిని గుండె జారిపోతుంది. అది గనక సినిమా అయితే మంచిపాట ఎత్తు కుంటుంది. లేకపోతే మాటల్తో ప్రాధేయ పడుతుంది! మాటలైనా ఫరవాలేదు. మన హీరోయిన్లు పాటలు పాడినట్టే మాటాడ తారు. శ్యామలరావు వినడు. తోట మారు మోగినట్టు వికటాట్టహాసం చేస్తూ మీదపడ బోతాడు, "దుష్టుడా, శ్యామలరావూ! నీ కళ్లు పోతాయి నేను భర్త బాధలు పడ లేక ప్రాణాలు పరిహరించుకుంది కొచ్చిన పడతిని. నన్ను విడువు." అని కొప్పడు తుంది.

శ్యామలరావుకి నవ్వొచ్చింది తన ఆలోచనలకి. గానీ ఏమైతేనేం, తాను దుష్టుడు కాడు! చాలా మంచివాడు అలా మంచివాడ్ని అనిపించుకునేందుకైనా మది గట్టుకు మంచివాడిగా వుంటాడు తను.

సీరియల్

అదేం తప్పుకాదు. సరళమైన యశస్సును కోరడం కీర్తి కండూతికాదు. యశోభిలాష. ఆ పాటి రెమ్యునరేషన్ లేకపోతే ఏ మనిషైనా ఎందుకు మంచిగా వుండడం?

ఇద్దరూ ఎవరి ఆలోచనల్లో వాళ్ళు ఊర్లోని కొచ్చారు. అలా కలిసి రావడం ఎవరు చూసినా బాగుండదనిపించింది కుముదినికి. గానీ ఇంటివరకూ వెళ్ళి ఇంటి దగ్గరే కుముదినిని విడవడానికి నిశ్చయించుకున్నాడు శ్యామలరావు. సాహూని కలిసి, కాలవ గట్టుకి వెళ్ళొచ్చును.

ఇంటికెళ్ళారు. చూడబోయేసరికి ఇంటి నిండా జనం మూగివున్నారు చాలా సందడిగా అల్లకల్లోలంగా వుంది. గానీ కుముదిని కనిపించగానే సద్దుమణిగింది. అర్థం కాలేదు కుముదినికి. తను కనిపించలేదని ఇంత హైరానా? చాలా కంగారు. సిగ్గు, భయంతో తల వంచుకుని లోపలికెళ్ళింది. ఆమె వెంటనే శ్యామలరావు కూడా లోపలికెళ్ళాడు.

బల్లమీద జాధిష్టిరో కూర్చున్నాడు.

సాహు ఒక మూల పరధ్యానంగా నిల్చున్నాడు.

పక్కమీద బొక్కబోర్లా పడివున్న గోపాలచౌదరీ శవం కనిపించింది. విపరీతంగా దగ్గొచ్చిందట. గుండెల్లోని రక్తమంతా కక్కుకున్నాడట. ఇంకా దగ్గు తగ్గకపోతే మంచానికేసి తల బాదుకున్నా

జరిగిన కథ

శ్యామలరావు కృష్ణమోహన్ స్నేహితులు. లా స్టూడెంట్లు. శ్యామలరావు ఆశయం గొప్పది. కారణం తన తల్లి మూగది. ఆమె అనేక బాధలకు లోనై చనిపోయింది. మానసికంగా బాధపడే అమ్మాయినే పెళ్ళి చేసుకోవాలనే తన నిర్ణయాన్ని తెలుపుతాడు స్నేహితుడు. మోహన్ సెలవులకు వెళ్ళిపోతున్న రోజున మోహన్ తల్లి కామాక్షమ్మ కొడుకు విషయంలో అమిత ప్రేమ చూపుతుంది. కానీ మోహన్ సరోజ వివాహ విషయంలో మాత్రం విముఖత కనబరిచింది. కారణం సరోజకు ఫిట్స్ జబ్బు. శ్యామలరావు స్నానానికి వెళ్ళినప్పుడు చౌదరాణి విచిత్రంగా కలిసింది. స్నేహితుడు సాహూ శ్యామలరావు రాకను చూసి ఆనందపడిపోయాడు. చౌదరాణి భర్త తిరిగి వచ్చాడు. సరోజకి వేరే పెళ్ళి సంబంధము గురించి సన్నాహాలు జరుగుతున్నాయి. శ్యామలరావు చౌదరాణి భర్తను చూడవచ్చేందుకు సాహూ ఇంటికి వెళ్ళాడు.

ఆమె పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది భర్త సాధింపులు ఎక్కువయ్యాయి. చౌదరాణి ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమయింది శ్యామలరావు ఆమెను ఆ ప్రయత్నంనుంచి విరమింపజేశాడు. పెళ్ళిచూపులకు శ్యామలరావు సరోజనిని చూచేందుకు వచ్చిన సందర్భంలో ఫిట్సు వచ్చి పడిపోతుంది.)

దట, అలా సొమ్మసిల్లి పడిపోయాడట మరోగదియకి చూస్తే గుడ్లు విలపెట్టివచ్చి పడున్నాడు

శ్యామలరావు అవాక్కైగా విల్చుని చూడసాగాడు.

కుముదిని అశగడగే వేస్తూ గదిలోని కెళ్ళింది, దుప్పటితీసి ఒంటినిండాకప్పింది అతను దగ్గినప్పుడు పడిపోవడంలో మడత పడిన కుడిచేతిని వెనక్కితిప్పి సర్దింది. తలవైపు నేలమీద కూర్చుని, అతని ముఖంలోకి తదేకంగా చూస్తూ సవ్వడి చెయ్యకుండా ఏడవసాగింది.

''ఎక్కడ కనిపించింది బాబూ కుముదినీ?'' జూఖిష్టిరా అడిగాడు శ్యామలరావుని.

''మా తోటలో చచ్చిపోయేందుకు ప్రయత్నం చేసింది.''

''నేననుకున్నాను,'' సాహూ అన్నాడు ''పొద్దుట్నించీ జరుగుతూన్న గొడవ చూసి ఇలాటిదేదో ఔతుందనుకున్నాను గానీ ఇతనే ఇలా హరీమంటాడనుకోలేదు. పాపం!''

నిజమే పాపం! బ్రతికి నన్నాళ్ళూ అందరి చేత ఈసడింపబడ్డాడు. అందరి శాపనార్థాలూ తిన్నాడు. మానసికమైన బలహీనతతోను శారీరకమైన రుగ్మతతోనూ అతని బ్రతుకొక ముళ్ళకంప చేసుకున్నాడు. గానీ ఈ రెండూ ఏమనిషీ కావాలని వరించదుగదా? అతని కర్మకొద్దీ అవి దాపురించాయి. ఇప్పుడు హీనంగా చచ్చిపోయాడు. భగవంతుడు ఇలాంటి తప్పుపన్లు ఎందుకు చేస్తాడు?

ప్రసవించినప్పుడు తల్లి ఏడుపుతో మొదలయ్యే జీవితం, ప్రాణాలు పోయి బంధుజనం రోదించేవరకూ ఏడుపు.... ఏడుపు....ఏ డు పు తో నే గడుస్తుంది. ఎవ్వడూ భూమి మీద సుఖపడినవాడు లేనే లేడు. గోపాలఛౌదరే కాదు! ఇది సృష్టి విచిత్రమట. దేవుడికి ఇదొక బొమ్మలాట.

పసిపిల్లలైనా ఇలాంటి తెలివి తక్కువ ఆటలు ఆడరే? బొమ్మలకి పెళ్ళిళ్ళు చేస్తారు. సీమంతాలు జరుపుతారు. వేడుకలు చేసుకుంటారుగానీ.


''నా బొమ్మకి రోగ మొచ్చింది. నా బొమ్మ చచ్చిపోయింది.'' అని ఆడుకోరు గదా! మరిదేవుడు పిచ్చివాడా?

ఎవరికీ అర్థంకాని ఈ ఆట దేవుడికైనా అర్థమౌతోందా? శ్యామలరావు కళ్ళలో నీళ్ళు నిల్చాయి.

11

ఆ రోజు పెళ్ళిచూపుల కొస్తున్నారు!

సీతాపతి గుండెలు. చెమట కారుతోన్న పిడికిట్లోనే పట్టుకున్నాడు. ఎక్కడ చెయ్యి జారిపోతుందో భయం. కాంతమ్మకి భయం, బాధ ఇవేం లేవు. మహ కసిగా వుంది దేవుడి మీద. కంపరమెత్తి పోతోంది. భగవంతుడ్ని తలుచుకుంటే.



తొమ్మిది గంటల బండిలో దిగుతామని రాశారు. వార్లతో పాటు నీలకంఠం కూడా వుండి. తీసుకు రావడానికి వెళ్ళాడు.

కామాక్షి, రాజశేఖరం వచ్చారు. కృష్ణమోహన్ని ఊరికి పంపించేయడం వాళ్ళకి చాలా ఊరడింపుగా వుంది.

గానీ ఇప్పుడొక పెద్ద బెంగ.

సరోజని గొడవ చేస్తుందేమో? పెళ్ళి చూపులకి కూర్చోనంటుందేమో? నిన్న ఉదయం కాస్త పథ్యం తింది. ఇంకా నీరసంగానే వుంది. రాజశేఖరం సీతాపతితో హుషారుగా కబుర్లు చెప్పసాగాడు. అతన్ని కాస్త ధైర్యంగా ఉంచడానికి.

"సరోజినెక్కడ వదినా?" అడిగింది కామాక్షి.

"ఎక్కడేమిటి? దాని గదిలో అదుంది?" కాంతమ్మ విసిరేసింది జవాబు.

"అదేమంటూంది?"

"దేనికి?"

"పెళ్ళి చూపులకి."

''ఏమనడమేంటీ? అదెవర్తి మధ్య! దేవుడు జరిపిస్తున్న పనులకి. వెధవ ముండ అదేం అనేదేంవిటి?'' పెళ్ళి వాళ్ళ కోసం ఒక పక్క యేర్పాట్లు చేస్తూనే. కామాక్షికి జవాబు చెప్పింది.

''అదేంవిటొవినా? శుభమా అని పెళ్ళి చూపులు పెట్టుకుంటూ. ముండ, రండ అంటావు?' కాస్త బాధపడింది కామాక్షి.

''శుభమా' అని పెళ్ళి చూపులా ఎవరి కొడినా శుభం? నీకూ నాకూనా? అదుగో పెళ్ళి కూతుర్ని ఆ గదిలో చూడు. ఆ శుభమేంవిటో చూడు...." అనేసి మళ్ళీ పనిలో పడింది

కామాక్షి నెమ్మదిగా సరోజని వున్న గదిలోని కెళ్ళింది.

తల బాదుకుని ఏడుస్తోంది సరోజని.

కుళ్ళి కుళ్ళి కమిలిపోతుంది సరోజని. కామాక్షిని చూడగానే "అత్తయ్యా!'...." అని బావురుమంటూ పెనవేసుకుంది ''ఏంవిటిది? నిజమేనా అత్తయ్యా? నాకు పెళ్ళి చూపులా? నాకు పిచ్చెత్తి పోతుంది. పెళ్ళి వొద్దు. మీరంతా వెళ్ళిపొండి.... అత్తయ్యా. ఎప్పుడొస్తాడు బావ? అసలెక్కడికెళ్ళాడు. ఇలాంటి సమయంలో ఎందుకెళ్ళాడు!'' ఒళ్ళు తెలియని ఆవేశంలో వుంది సరోజని. గట్టిగా అరుస్తోంది.

'అలా అరవకమ్మా! అవతల పెద్ద వాళ్ళు కూర్చొనువున్నారు.కాస్త స్థిమితంగా వుండు. ఇప్పుడేం జరిగిందని?'' ఊరడించబోయింది కామాక్షి

''ఏం జరిగిందా?'' ఆశ్చర్యంగా చూసింది సరోజని. ''ఐతే ఏమీ జరగలేదా? ఇదంతా కలా? నేను పిచ్చి పడుతున్నానా? పోనీ అలా అనేయ్ అత్తయ్యా! ఇదంతా అబద్ధమనేయ్....నాకు మతి పోతోంది'' మళ్ళీ కట్టలు త్రెంచుకున్న దుఃఖంతో తల బాదుకోసాగింది. అలా ఏడుస్తున్న దల్లా హఠాత్తుగా తలెత్తింది.

''నేను నీకు కోడల్ని కానట. నువ్వు నాకు అత్తయ్యవి కానే కావట! బావ నాకసలు ఏమీ కాడట....'' పూర్తి చెయ్యలేకపోయింది వాక్యం.

''ఎవరన్నారమ్మా? ఛ! ఊరుకో....'.

''దేవుడన్నాడట అమ్మ చెప్పింది. దేవుడు కాదు దేవ దేవుడైనా ఆ మాట అనకూడదు. అదేం మాట? బావ నాకేమీ కాకపోతే ఎలాగ మరి? ఎలాగత్తయ్యా?'' కామాక్షిని గుంజింది.

''ఆ మాట పోనీ బావ అంటే?''


''అత్తయ్యా?''

కామాక్షి మరి మాటాడలేక పోయింది.

''బావా?''

జవాబు చెప్పలేకపోయింది.

''బావ అంటాడా?''



"అనదే! పీక పోయినా అనడు! సరోజినితో కలిసి వచ్చిపోతానంటాడు గానీ సరోజిని తనకేం కాదంటాడా? గానీ. కామాక్షికి సరోజినితో ఈ అబద్ధం చెప్పక తప్పలేదు.

"మాటాడత్తయ్యా! నాకు చాలా కంగారుగా వుంది. ఏది నిజమో, ఏది కలో తెలుసుకోలేకపోతున్నాను."

"ఇన్నాళ్ళూ జరిగిపోయింది కలమ్మా! విడమర్చింది కామాక్షి. సరోజిని పిచ్చి దానిలాగ నవ్వింది." ఇన్నాళ్లూ జరిగింది కలా? మరి ఇన్నాళ్ళ కలలోని మనిషిని మళ్ళీప్పుడు నా జీవితంలోకి ఎలా నడుచుకొచ్చేశావ్? నాకు ఆ కల చాలా బావుందత్తయ్యా! ఆ కల కావాలి నాకు. మీరెవరూ వద్దు వెళ్ళిపోండి. వెళ్ళకపోతే

నేను పిచ్చెక్కిపోతాను. చాలా త్వరగా బావని రప్పించండి. ఆ కలలోకే మళ్ళా జారుకుంటాం త్వరగా! నేను బావకేమీ కానని. బావ నోటనే విననియ్యండి." అరిచింది.

కాంతమ్మ మేఘం లాగా అక్కడ ప్రత్యక్షమయ్యింది.

"ఏయ్! నీకేంవైనా పిచ్చెత్తిపోయిందా ఇలా అరుపులూ మొరలూ పెడితే దేవుడు దయచూస్తాడనుకొన్నావా?"


నోరు మూసుకొవి లేచి మొహం కడుక్కో. వేషాలు సాగవు. లే ముందు. బావ!....అత్త! .... అమ్మ? వీళ్ళెవరూ లేరు. దేవుడొక్కడే తెలిసిందా? మళ్ళీ నాకు అరుపులు వినిపించాయంటే ఒప్పు కోను....మాటాడకుండా లేచి తయారు కా!" గాలి దుమారం లాగా ఆ నాలుగు ముక్కలూ అనేసి వెళ్ళిపోయింది కాంతమ్మ.

బిక్కమొహం వేసుకుని అంతవరకూ ఆగిపోయిన సరోజని, కాంతమ్మ అటు వెళ్ళగానే ప్రారంభించింది. "మీరంతా పురుగులు పడి చస్తారు. మీకు నా ఉసురు కొట్టేస్తుంది. నాకు తెలిసి తెలిసి అన్యాయం చేస్తున్నారు! మిమ్మల్నెవడు "బావ నీ మొగుడు" అనమన్నాడు? అవి తీరా బొనసు కుంటున్నప్పుడు వేషాలేస్తున్నారా మీరు? నేనొప్పుకోను. తిడతాను ఇష్టమొచ్చినట్టు తిడతాను బూతులు తిడతాను."

అలా గుండెల్లో భారం తీరేదాకా ఏడవ నిచ్చింది కామాక్షి. "చూడు సరోజనీ! నీ ఆరోగ్యం విషయం కాస్త ఆలోచించు. నీతో పాటూ మేం కూడా బాధ పడు తున్నాం. బావ నీకంటే. మా కంటే కూడా బాధపడుతున్నాడు. గనుకే నీకు మొగమైనా చూపించలేక దూరంగా పోయాడు." అంది.

"అదుగో మళ్ళా అదే మాట! నిజంగా అది జరగదత్తయ్యా? నన్ను బుకాయించ కండి. మీకు దమ్ములుంటే బావని రప్పిం చండి. చెప్తాను" సవాలు చేసింది సరోజని.

"అక్కర్లేదమ్మా! బావ చెప్పవలసిం దంతా చెప్పేశాడు. నువ్వు మొదటిసారి జబ్బు పడినప్పుడు. తగ్గిపోతుందని ఆశ పడి నీ కింద పాటు పడ్డాడా? గానీ డాక్టర్లు బ్రతుకంతా విడవని రోగంవని చెప్పగానే. భయపడడం తప్పా? వాడు మనిషి కాడా వాడి జీవిత . గూర్చి వాడు ఆలోచించు కోవడం నేరంవా? భయపడ్డాడు. చాలా బాధపడ్డాడు. చెప్పలేక చెప్పలేక నాతో చెప్పాడు. నీతో ఎలా చెప్పాలో. నీ యెదుట ఎలా నిభాయించుకోవాలో తెలి యక, ఊరొదిలి వెళ్ళిపోయాడు. కాస్త నిమ్మళంగా ఆలోచించు. బావ చేసిన పని తప్పంటావా? మొన్న పదిహేను రోజులు నీతోనే బాధపడి ఎంత చిక్కిపోయాడో ఎంత బేజారైపోయాడో నువ్వెరుగవు"



సరోజని రాతి బొమ్మలాగ కూచుని వినసాగింది. కళ్ళల్లో కాంతి లేదు. గాని నిశితంగా చూపు నిలిపేసి వింటోంది. బావ నిజంగా తనని కాదన్నాడా? అత్తయ్యొచ్చి చెప్తోంది. ఎలా నమ్మకపోవడం? అందుకా బావ తనని జబ్బుతో వుండగానే వదిలేసి వెళ్ళిపోయాడు? తనతో చెప్పలేకనా?

"నేను నిన్ను చేసుకోనని పొమ్మంటే ఏం చేస్తావ్'

ఒకమారు బావ తనని అడగటం జ్ఞాపకం వొచ్చింది. ఎందుకలా అడిగాడు? ఊరికే తమాషా కన్నాడని తాను అనుకుంది. నిజమా? నిజంగానే అడిగాడా?

ఏమీ చెయ్యనని జవాబు చెప్పింది తను. కత్తితో గుండెలో పొడిస్తే చచ్చి పడినట్లే. బావ తనని చేసుకోనని పొమ్మంటే తానేమీ చెయ్యలేనని. పడి చస్తానని జవాబు చెప్పింది. ఇప్పుడు తను పడి చావాలి. బావకోసం పడిచావాలి. ఏ నూతిలోనో గోతిలోనో పడిచావాలి. అంతే!

"ఎప్పుడొస్తానన్నాడు బావ'" అడిగింది సరోజని.

"ఏ పెళ్ళికి."

"నిజంగా అలా అన్నాడా?" నమ్మి కూడా ఆ ప్రశ్న వేసింది.

కామాక్షి జవాబు చెప్పకుండా వూరుకుంది! అవిడకి సరోజని నమ్మినట్టే కనిపిస్తుంది. తన అబద్ధాన్ని మరోమారు నొక్కి చెప్పక్కర్లేదు. అవసరం తీరి

వోయింది. తన కొడుక్కి ఒక రోగిష్టి పిల్లతో పెళ్ళిచేసే అవస్థ తప్పిపోతుంది.

"అయితే నేను బావకి నిజంగా అక్కరలేదా?"

సరోజని వేసిన ఆ ప్రశ్నతో నిర్వేదం కామాక్షికి కంగారు గొలిపింది? వెంటనే నరుకుంది. "గానీ నువ్వు మాకు కావాలమ్మా! నువ్వు తప్పక కావాలి. నాన్న నీ కోసం ఎంతో బెంగపెట్టుకుంటున్నాడు అమ్మ పిచ్చిదై పోయింది. నీకు తెలుసు. నువ్వంటే వాళ్ళకెంత ప్రాణమో! కదూ? ఒక్క బావకి నువ్వు అక్కర్లేక పోతే బాధేమిటమ్మా? నీకోసం మేమంతా మతులు పోగొట్టుకుని. నీ సుఖం కోసం. నీ సంతోషం కోసం హుటాహుటిగా నీకి పెళ్ళి ఏర్పాట్లు చేస్తున్నాం. బావకి చెప్పచ్చుకు కొట్టినట్లు పదిహేను రోజులు తిరగకముందే నువ్వు పారాణి పూసుకు పెళ్ళికూతురివై కనిపించు వాడికి. నీ భర్తతో సుఖంగా ఆరోగ్యంగా కాపురం చెయ్యి? పెళ్ళయినతర్వాత నీ ఆరోగ్యం కూడా కుదుటపడవచ్చని డాక్టర్లుచెప్పారు. తప్పకా కుదుటపడుతుంది కూడా" మమత నంతటినీ మాటలు పేర్చి సరోజనిని బుజ్జగిస్తూంది కామాక్షి. బుజ్జగిస్తూ కన్నీరు కారుస్తోంది. సరోజని తనకి పగపిల్ల కాదు. నిన్నమొన్నటిదాకా తనకే కోడలవుతుందని తను మురిసిపోయిన తన అన్న కూతురు, తన కోరికలన్నీ కేవలం కోరికలు మాత్రమే గదా అని భయం! నిజాలు కావేమోనన్న అనుమానం! కాగల నమ్మకాలు గట్టిగా లేవు కదా అన్న దిగులు! కాకపోతే సరోజని కంటే తనకు కోడలు కాగల అర్హత మరెవరికుంది. సరోజని తన కోడలు కావడంకంటె మరో ఆనందం ఏముంది తనకి? మాయదారి రోగం తనని రాతి గుండె మనిషిని చేసింది. కన్నెమనసుని గాయంచేసేంత కఠినంగా తనను మార్చింది కన్న మనసు.

ఎదురుగా వున్న సరోజని ఉన్నట్లుండి వెనక్కి విరుచుకపడిపోయింది. కామాక్షి కెవ్వుమని అరిచింది.

వంట గదిలో పనిచేసుకుంటున్న కాంతమ్మకి:


"కాంతం! పెళ్ళివాళ్లొచ్చేశారు" అని సీతాపతి పిలిచిన పిలుపు—

"వొదినా! సరోజని ఫిట్టొచ్చి పడిపోయింది" అని కామాక్షమ్మ అరిచిన అరుపూ — రెండూ ఒక్కసారి విని పించాయి.

• • •

పెళ్ళివారు టేక్సీలో వచ్చారు. సీతాపతి. రాజశేఖరం ఆదరా బాదరా గుమ్మంలోకి పరుగెత్తారు. నీలకంఠం. రంగారావు. శ్యామలరావు. తిరపతమ్మ టాక్సీ దిగారు.

"దయచెయ్యండి. లోపలికి రండి" ఆహ్వానించాడు సీతాపతి.



పరిచయాలైన తర్వాత హాల్లో సోఫాల్లో అంతా కూర్చున్నారు. నీలకంఠశాస్త్రి ఉస్సురని ఫాను క్రింద కుర్చీలో పద్మాసనం వేసుకుంటూ "అబ్బబ్బబ్బ! ఈ రైళ్ళు వున్నాయి అన్నగారూ! పెళ్ళిలో అవతలి బంధువుని పోల్చుకోడం కంటే తికమక! వెధవది మనూరినుండి పోయేదేదో తెలీదు మనూర్లో కొచ్చినదేదో తెలియనుగదా" అన్నాడు. అంతా అతని తెలివితేటలకి నవ్వారు! నవ్వితే అతను రెచ్చిపోతాడు. ఊవరగొడతాడు. అతని జీవితంలో రైళ్ళతోనూ, రైళ్ళలోనూ పడ్డ యిబ్బందులన్నీ ఏకరువు పెట్టేశాడు.

అంతజరిగేవరకూ ఇంట్లోని ఆడవాళ్ళెవరూ హాల్లో కనిపించకపోవడం తిరపతమ్మకి చిరాకేసింది.

"అక్కయ్యగారెక్కడ?" అంది నీలకంఠాన్నుద్దేశించి.

నీలకంఠం ఏదో చెప్పబోతుండగానే కామాక్షి గబగబా అక్కడికొచ్చింది. "ఇదిగో, వొదినొచ్చేస్తుంది" అంటూ తను తిరపతమ్మ పక్కకెళ్ళి నిల్చుంది. నీలకంఠం "ఈమె కామాక్షి. మా రాజశేఖరం అన్నగారి భార్య. అంటే పెళ్ళికూతురికి మేనత్త వరస. ఏమమ్మా చెల్లెమ్మా! లోపల కాంతమ్మ ఏం చేస్తు

న్నది!" అడుగుతూనే లోపలికి వెళ్ళాడతను.

కామాక్షి పెళ్ళికొడుకువైపు చూసింది. తన కొడుకు కృష్ణమోహన్ వుండవలసిన చోట కూర్చునున్న శ్యామలరావుని చూస్తే అర్థంలేని అసూయకలిగిందామెకి.

లోపలికి వెళ్ళిన నీలకంఠం వెదుతూనే లోనుండి సీతాపతిని కేకవేశాడు. సీతాపతి "ఇప్పుడే వస్తాను" అని రంగారావు వద్ద శెలవు పుచ్చుకుని లోపలికి వెళ్ళాడు.

వెళ్ళి గదిలో సరోజనివైపు చూడగానే మతిపోయింది సీతాపతికి. అప్పటికే నీలకంఠం నిర్విణ్ణుడై నిలబడిపోయాడు.

నిరుచుకు పడిపోతున్న సరోజనిని ఆపడానికి ఒక్కర్తే తంటాలు పడుతుంది కాంతమ్మ. ఏమిటీ ఉపద్రవం? ఇప్పుడేం చెయ్యాలి? అవతల పెళ్ళివారు కూర్చున్నారే. పెళ్ళికూతుర్ని కాంతమ్మ తీసుకొచ్చి కూచోపెట్టడాన్ని ఎదురు చూస్తున్నారు వాళ్ళు. గాని స్థిమితంగా పడుకోపెట్టడానికే కాంతమ్మ యమయాతన పడుతుందిక్కడ!

మరికొంతసేపటిలో కామాక్షి కూడా వచ్చేసింది. నోరెత్తి మాట్లాడలేదు. పరిస్థితిచూస్తే భయంకరంగా వుంది.

రాజశేఖరమొక్కడే పెళ్ళివాళ్ళ దగ్గర కూర్చున్నాడు. రంగారావుతో అనవసరమైన సంభాషణలేవో పెంచుతున్నాడు. ఎప్పటికీ లోపలికెళ్ళినవాళ్ళు రాకపోవడంతో అతనికి కంగారుగావుంది. తాను కూడా వెళ్ళాలనిపించింది. గానీ పూర్తిగా పెళ్ళివాళ్ళని వొదిలేసి వెళ్ళడం బాగుండదని బలవంతంగా కూచున్నాడు.

నీలకంఠం బయటికొచ్చాడు. మొహం పాలిపోయింది. దాచడానికి ప్రయత్నం చేస్తున్నాడుగానీ వీలుపడకుండా వుంది.

"చిత్తం కూర్చోండి. ఫలహారాల యేర్పాట్లలోవున్నారు మనవాళ్ళు" అని లేని నవ్వు తెచ్చుకుని. అడగని సంజాయిషి ఇచ్చుకున్నాడు.

నీలకంఠం కూచున్నాడు గనక రాజశేఖరం వెళ్ళాడు లోపలికి.


"బావా! ఇప్పుడేం చెయ్యడం?" అతని చెయ్యి పట్టుకుని బేలగా వేలాడుతూ సరోజనివైపు చూపించాడు సీతాపతి.

"పెళ్ళివాళ్ళతో దాపరికం లేకుండా పిల్ల ఆరోగ్యం సంగతి చెప్తానంటే ఒద్దన్నారు మీరు. గానీ ఇప్పుడెలా తప్పించుకోవడం?" అడిగాడు.

రాజశేఖరానికి కాళ్ళాడలేదు.

ఇప్పుడేం చెయ్యడం? ఎలా ఈ సమస్యనెదుర్కోవడం?

"ఐతే నీకేం మతిపోతుందా? ఇప్పుడు చెప్తావంటావా? ఈ పరిస్థితిలో పిల్లని



చూస్తే వాళ్ళు చేసుకుంటారా?" రాజశేఖరం అదమాయించాడు.

"చేసుకోకపోతే మానేయనీవయ్యా! ఎందుకిలా జరిగిందో ఏమో! దానిమంచికే కావచ్చు. తప్పక చెప్తాను. దీన్ని ఈ పరిస్థితిలోనే చూపిస్తాను" అన్నాడు.

"ఒద్దన్నయ్యా! ఏదో మిషబెట్టి మరో గడియ గడుపుదాం ఈలోపున డాక్టర్ని రప్పించి, సర్దుకున్నాక పిల్లని చూపించొచ్చును'' కామాక్షి ప్రాధేయపడుతూ అంది.

"ఏం ఫరవాలేదమ్మా! దగాచెయ్యడం నాకిష్టంలేదు. అందుకే దేవుడు కూడా నాకు సాయం చేస్తున్నాడు. చెప్పేస్తాను. అమ్మా కామాక్షీ! నువ్వు కొంచెంపిల్లని పట్టుకో. కాంతం వాళ్ళకి మర్యాదలు చూడాలిగదా. రాజశేఖరంబావా? నువ్వు బెనర్జీగారి ఇంటికెళ్ళి, డాక్టరుకి ఫోన్‌చేసి త్వరగా రా! ఒక్కడ్నీ ఈ విషయం వాళ్ళతో చెప్పలేను. పక్కన నువ్వు కూడా వుండాలి'' కంగారుగా సీతాపతి అనేసి, మళ్ళా హాల్లోకొచ్చాడు.

శుష్కంగా నవ్వుతూ సోఫాలోకూర్చున్నాడు. ఈసరికి రంగారావుకి సులువుగా అర్థమైపోయింది. లోపల ఏదో హడావిడి పడుతున్నారని. తిరపతమ్మకి పెళ్ళికూతురి అనారోగ్యం సంగతి తెలుసును. నీలకంఠం చూపు పక్కకి తిప్పుకున్నాడు.

అర్థంకానిది ఒక్క శ్యామలరావుకే. అంతా టిఫిన్‌లకోసం ఏర్పాటు అనుకొని విసుక్కున్నాడు. ఇంత హంగామా చెయ్యాలా? ఇంతా చేసి తాను పిల్ల నచ్చలేదు పొమ్మనేస్తే?

రాజశేఖరం గబగబా ఇంట్లోంచి బయటికెళ్ళాడు


"ఏమిటి సీతాపతి బావగారూ? ఏదో హడావుడి పడుతున్నారు? మా దగ్గిర దాస్తున్నారు. నాకు తెలుసు ...''

నవ్వుతూ రంగారావు తన భోశాతనమంతా వెళ్ళగక్కుకున్నాడు.

సీతాపతి ఉలిక్కిపడ్డాడు.

నీలకంఠం. తిరపతమ్మ బిగుసుకుపోయారు.

(సశేషం)



సంగీత దోమాయణం

తురగా కృష్ణమోహనరావు

నేను ఆపరేషన్ చేయించుకున్న ఆసుపత్రిలో దోమల ప్రవీణుడికి నా మీద మా చెడ్డకోపం వచ్చింది. అతగాడు కోడి రామమూర్తి తర్వాత కో. రా. మూ. అంతటివాడు. గాలిలో ఎగురుతూన్న దోమని చేత్తో ముట్టుకోకుండా. కిచెను చాకుతో సరిగా రెండుగా చీల్చగలడట। సంగీతం పాడుతూ దోమ ఎదురొస్తే. తను భయపడకుండా దానినోట్లో ఇంట్రావీనస్ ఇంజక్షను ఇవ్వగలడట। అతని పేరు చెప్తే దోమలు ఎక్కడివక్కడ ఆగిపోతాయట—అతని కంఠం వింటే దోమలు గుండె ఆగి చచ్చిపోతాయట। అతన్ని దోమ సంహార ధురీణుడుగా వర్ణించవచ్చు. ఐనా అతనంతటి దోమ ప్రియుడు మరొకడు లేడుట, అతనికి నా మీద మా చెడ్డకోపం వచ్చింది.

ఆసుపత్రిలో నేను పదిహేడో నంబరు గదిలో ఒక ఆదివరం చేరేసరికి,ఆగదిలో గోడలపైనా. మంచం పైనా, క్రింధా. దుప్పట్ల పొరల్లో, ఆరువేల ఏడువందల తొంభై రెండు దోమలు ఉన్నాయట సోమవారం నాటికి ఇవి నాలుగువేలవర్నాలుగుకి, మంగవారం నాటికి రెండువేల పదిహేనుకి. బుధవారం నాటికి వెయ్యీ ఆరువందలతొంభై తొమ్మిదికి తగ్గిపోయాయట. అతను గోలపెట్టాడు. నేను చేరిన నాటికంటె దోమల సంఖ్య తగ్గిన మాట నిజమేనని నేనూ ఒప్పుతున్నాను. నన్ను ఒళ్ళంతా కుడేపిన తర్వాత, ఇక కుట్ట

కలవారెవరూ నన్ను చూడ్డానికి రాకపోడం గ్రహించి. దోమలే స్వచ్ఛందంగా గుమ్మంలోనుంచీ, కిటికీల్లో నుంచీ బయటికి ఎగిరి పోయాయని నా వాదన. 'ఎక్కడికి?' అన్నాడు ఎక్స్పర్టు. 'వరండాల్లోకీ, మిగతా గదుల్లోకీ; రోగుల్నీ, నర్సుల్నీ, డాక్టర్లనీ హౌస్ సర్జన్లనీ, వార్డు బాయిల్నీ వెతుక్కుంటూ' అన్నాను నేను. 'వరండాల్లోనూ, మిగతా గదుల్లోనూ చోటు లేదు. రోగుల, నర్సుల, డాక్టర్ల, హౌస్ సర్జన్ల, శరీరాలు మీదా చోటులేదు. వార్డు బాయిల్ని దోమలు కుట్టవు; వాళ్ళు మామూళ్ళు అడుగుతారని భయం' అన్నాడు ఎక్స్పర్టు మళ్ళీ.

నేను గదిలో ప్రవేశించినప్పుడు దోమలెన్ని ఉన్నాయో లెక్కపెట్టి. అవి నాకు ముట్టినట్లు రసీదేమీ రాసివ్వలేదు. అందువల్ల ఆదివారంనాడు ఆరువేల ఏడు వందల తొంభై దోమలున్నాయని అతగాడు లెక్కచెపితే. నేను కళ్ళప్పగించి. నోరుమూసుకు చూస్తో కూర్చుండాల్సి వచ్చింది. బుధవారంనాడు అదా మొగ పిల్లాపెద్దా అన్నీకలిపి వెయ్యి ఆరువందల తొంభై తొమ్మిదే ఉన్నాయన్నా. అంతే! మరి మిగిలిన ఐదువేల వందా ఏడు దోమలూ ఏమైనట్లు?

"నేను విషంపెట్టి చంపేశానంటావా?" అన్నాను. అతను తలకాయ ఊపాడు. ఎటువు యివాంపెట్టి "హారి వి యిల్లు బంగారంగాను! మంచినీళ్ళు ఇవ్వరయ్యా మీ ఆసుపత్రిలో. చెయ్యి తడపకుండా! బక్షీస్ ఇవ్వకుండా ఆపరేషన్ ఐన రోగిని పక్కమీఁకి చేర్చరయ్యా! నాకు విషం ఎవరిచ్చారంటావ్?" అన్నాను. అతను నిజమేనన్నట్లు సిగ్గుపడుతూ, తల వంచుకున్నాడు "పోనీ- నేనే ఐదు వేల దోమల్ని చంపి ఉంటే—'

"ఐదువేల వందా ఏడు!" అని సరి



చేశాడతను. లెక్కలు తప్పు చెప్పడం అతనికి ఇష్టం ఉండదుట "పోనీ సరే, ఐదువేలావందఏడు దోమల్ని నేనే చంపి ఉంటే— ఆ మృతకళేబరాలన్నీ ఏవీ?" అన్నాను. "ఊడ్చేసి ఉంటారు!" అన్నాడు 'ఎవరు? మీ ఆసుపత్రిలోనా? మామూలు ఇవ్వకుండానా! అన్నాను. అతను మళ్ళీ సిగ్గుతో తలవంచుకున్నాడు.

నాకు దోమాభిమానిపిచూస్తే జాలేసింది. అసలు అతను ఉద్యోగంలో చేరకముందు ఈ ఆసుపత్రిలో కాని,

దుష్టుపట్లగాని దోమలు ఉండేవి కాదుట! తనే లక్షలాది దోమల్ని, వేలకొలది రకాలదోమల్ని ప్రవేశపెట్టాట్ట.'ఆరెమ్మో' లకీ. సూపర్నెంట్లకీ. వార్డు బా యిలకీ లంచాలిచ్చి. ఆసుపత్రిచుట్టూ దోమలు పెరిగే వాతావరణం అభివృద్ధి చేశాడట! కొందరు రోగుల్ని కుట్టి దోమలు చచ్చిపోతుంటే, రోగులికి రహస్యంగా మందు లిప్పించాడట! ఇతరదేశాల రోగులు ఆసుపత్రికి వస్తే, వాళ్ల తెచ్చిన దోమల్ని మన దోమల్నీ జత చేర్చి. మేలురకం సంకరజాతి దోమల్ని సృష్టించాడట! ఈ విషయం రేడియోలో ఉపన్యాసాలు కూడా ఇచ్చాడట! ''మన ఆసుపత్రిలో ఉన్నన్ని రకాల దోమలు న్యూయార్కులో నూ. లండన్‌లోనూకూడా ఉండవు'' అన్నాడు గర్వంగా.

'ఔను. చింతగుంట పాలెంలోనూ. గార్గేయపురంలోనూ, ఝుంఝూరంలోనూ కూడా ఉండవు' అన్నాను నేను. అతనికి నేనన్నది అర్థం కాక-ఎందుకైనా మంచిదని ఒక నవ్వు పారేశాడు. తన థైరాయిడ్ గ్లాండుకీ లేరింక్సుకీ మధ్యభాగంతో వాలబోతూన్న ఒక చిన్నదోమని రెక్కలలో అవలీలగా పట్టుకుని. దాని కళ్ళల్లోకి విలాసంగా చూస్తూ. కూనిరాగాలు తీస్తూ కూచున్నాడు.

దోమకామికి నేనే హంతకుణ్ణనే అనుమానం పోలేదని నాకు తెలుసు. ఒకటి: దోమలు చచ్చిపోగా చూసినట్లు సాక్ష్యం చెప్పవాళ్ళు లకట ... ఉతోలు మాయమైపోయి అవి హత్య కావింపబడ్డాయేమోనని కోర్టువారికి నమ్మకం కలిగించడానికి. వీలుంది. రెండు: కారణం ఉంది. ప్రేరేపణ ఉంది నాకు. దోమల్ని చంపడానికి మూడు: నా బంధువులు. స్నేహితులు అనబడే రెండు మొదలు మున్పై ఫ్రరెండవ ముద్దాయిలు దోమల్ని చంపించేందుకు నాతో కుట్రలు పన్నారనడానికి నిదర్శనలు ఉన్నాయి. నాలుగు: పట్టుదలతో. కోపంతో. పగపట్టిన విద్వేషపూరిత హృదయంతో దోమల్ని విడిగానూ జాయింటుగానూ చంపడానికి నాకు అవకాశాలున్నాయి. ఐదు: హంతకుడి శరీరం పైనా. మిగిలిన కుట్రదారుల శరీరాల పైనా. కొన్ని నెత్తురు మరకలున్నాయి. హంతకుని శరీరంపై రక్తం ఆపరేషన్ టైములోనూ, ఇంజక్షన్లు పోరాటం లేకుండా తీసుకున్న సమయంలోనూ, చిందిందని డిఫెన్సువారు వాదించినా,పరీక్ష చేయిస్తే రక్తంలో కొంతభాగం దోమ రక్తం అని తేలవచ్చు. అందువల్ల దోమకామికి నేనే హంతకుణ్ణనే అనుమానం దృఢంగా కలదని నేను నిశ్చయించుకుని వరూధినిని చూసి భయపడిన ప్రవరాఖ్యుడిలా వడవడ వణికిపోయాను. ఈలోగా అనుకోని సత్సంఘటన ఒకటి జరిగింది.

అక్కడ దోమభామల్లో ఒక్కర్తె హఠాత్తుగా నా పక్క మీద నుంచి లేచి, మోహనరాగంలో తాళం వేస్తూ. అంచే

గాలిలో తిరుగుతూ, 'వనూ పా....లింపగ నడచీ....వచ్చితివా నా ప్రాణనాధా, అన్న పాటలా ధ్వనించే సంగీతంతో ఎగిరి పోయింది. వెంటనే మరోదోమ 'హల్లో బాటసారీ, ఐయామ్ పెరీసారీ' అంటూ వెళ్ళిపోయింది. మరో దోమలేమ 'Why do you marry?' Why can't you tarry?' అంటూ ఏగిరి పోయింది దోమకామి చకచక లెక్కలు వేసి, 'ఆరు వందల డెభ్భై మూడు' అన్నాడు అంటూ నేను కష్టపడి చాలా గొప్పగా చేసిన వికటాట్టహాసాన్ని వినిపించుకోకుండా వెళ్ళి పోయాడు.

కోర్టు వాళ్ళకేమిటండీ వనమో లెక్కా ఈ ముద్దాయి వెళ్ళిపోతే, రేపు పదకొండు గురు వస్తారు. ఈ హంతకుణ్ణి ఉరితీస్తే రేపు ఇంకొకడొస్తాడు రోజూ హంతకుల్ని ఆమీనాచేత కేకపెట్టి పిలిపించి, నరకానికి. లేకపోతే జీవితాంత నరకానికి, పాస్‌పోర్టు విప్పించేసే జడ్జీ గారికి, మన వంటి తెలివితక్కువ అమాయకులంటే ఏం గౌరవం ఉంటుంది? నేను దోమల్ని పంపలేదని రూఢి కాగానే, దోమాభిమానికి ఈ కృష్ణమోహన్‌రావులో ఇంట రెస్టు పోయింది. దోమల వెంట అతనూ వెళ్ళిపోయాడు.


ఐతే—అసలు ఈ దోమల మంద ఎటు పోయినట్టు?

నా గది పక్కనే పదహారో నంబరు పెద్ద ... ... వాళ్ళవిగావి, చాలా ప్రఖ్యాతి వహించిన కవుల్ని, కళాకారుల్ని గావి. మనిషి మూరెడైనా రోగం బారెడైన వాళ్ళవిగావి ఉంచుతారుట. వాళ్ళవి చూడ్డానికి చాలమంది వస్తూంటారు కనుక, ఆ గదివైపు చూపించడానికి ఇంత; ఆ గది చూపించడానికి ఇంత; ఆ గదిలోపలికి ఎదో వంక పెట్టి తీసుకెళ్ళి చూపించడానికి ఇంత;'Visitors are not allowed'అనీ 'Do not disturb the patient' అనీ రాసి బోర్డులు పెట్టినా ఆ గదిలో చేరిన పేషెంటుతో ఇంటర్వ్యూలు ఏర్పాటు చేయించడానికి ఇంత; అవి మామూళ్ళు ఉంటాయి ఆసుపత్రి ఉద్యోగులకి.

నేను ఆసుపత్రిలో చేరడానికి ముందు ఒక వారంరోజులు, తల నొప్పి చెవిపోటు తగ్గడం కోసం ఒక మంత్రిగారున్నారు పదహారో నంబరు గదిలో అంతకుముందు దూరదృష్టికి ఆపరేషన్ చేయించుకోడం కోసం ఒక జడ్జిగారు చేరారు ఒక పది రోజులు చెయ్యితడి ఆరకపోడానికి ఆరా తీయించుకోడానికి ఒక ఎక్సైజు అధికారి ఉన్నాట్ట పదిహేను రోజులు అంతకు ముందు 'ఆ డిపార్టుమెంటులో ఉద్యోగం చేయడం మానేస్తే, మందులివ్వక్కర్లేకుండానే చెయ్యి తడి ఆరిపోతుంది' అని డాక్టర్లు సలహా ఇచ్చారుట. నేను గోళ్ళు తీయించుకోడానికని ఆసుపత్రిలో చేరితే, నా దస్తూరీ బాగుండక పోవడంవల్ల, వేళ్ళు తీయించుకోడానికని ఒకరూ, కాళ్ళుతీయ

[illegible]దాపరీక్షణం చేశారు. కడుపులోనో కళ్ళలోనో రాళ్ళు తీయించుకోడానికని వేరొకరు చదివి-ఎందుకైనా మంచిదని-అటు చాలా పెద్దరోగాల వాళ్ళకి పెద్ద రోగులకే ఇచ్చే పదహారో నంబరుకీ ఇటు చిన్న రోగాల వాళ్ళకి చిన్న రోగులకీ ఇచ్చే పద్దెనిమిదో నంబరుకీ మధ్య - పదిహేడులో నన్ను పెట్టారు. నేను చేరే సరికి పదహారు ఖాళీగానే ఉంది కాని, ఆ

అన్నా ఇష్టం. పెళ్ళి కాక పూర్వం నా అందాన్నిగాని, నటనా శక్తిఃగాని హఠాత్తుగా చూసినవాడై ఏ సినీమా డైరెక్టరో సినీమాల్లోకి తీసుకుపోతాడని కలలు కనే వాణ్ణి మా కాలేజీ హాస్టల్లో గది అద్దంలో మరెవరూ లేనప్పుడు చూసుకుని మురిసిపోయేవాణ్ణి. నా రూమ్ మేటు యమధర్మ రాజు వాహనంలా ఉండేవాడు ఒకసారి వాడు కూడా తన మొహాన్ని అదే అద్దంలో



తర్వాత ఒక ప్రఖ్యాత సంగీత. సినీమా దర్శకుడు వచ్చి చేరారు ఆ గదిలో. దోమలకి సంగీతం సంప్రదాయ సిద్ధంగా వస్తుంది కాబట్టి, పాపం, ఆ గదివెంటనే కూనిరాగాలు తీసే దోమలతో నిండిపోయింది. పక్క గదుల్లో దోమలు అసూయతో కుతకుతా ఉడికిపోయాయి సహజంగానే.


నాకు కూడా సినీమాలన్నా, సంగీతం

అంతే ముచ్చటపడి చూసుకోడం చూశాను. అద్దాలు కూడా అబద్ధాలాడతాయి, కాబోలనుకుని సినీమాల్లో చేరడం గురించి కలలు కనడం మానేశాను - కాని అద్దాలు అబద్ధాలాడితే, పెళ్ళాల ఆడతారా? ఛ! కొంచెం కన్ను. కొంచెం ముక్కు, స్వల్పంగా చెవి. కొంచెం నోరు, జుట్టూ. తీరు బాగుంది, మంచులా మెల్లెపూవులా తెల్లగా ఐతే పెళ్ళిచేసి చూడు' లో

ఎన్టీ రామారావులా ఉంటావని మా ఆవిడ మాపెళ్ళిన కొత్తలో చెప్పేది.ఆసుపత్రిలో చేరిన సినీమా డైరెక్టరుగారికి దూరం నుంచే కనబడి ఒక నమస్కారం పెట్టే వాణ్ణి నేను నమస్కారం పెడ్తూంటే. గుమ్మడి వెంకటేశ్వరరావులా ఉన్నానట ఒక నర్సు చెప్పింది.

నేను గుమ్మడిలా ఉన్నా. లేకపోయినా అందంగా ఉన్న ఒక నర్సు ఆ విధంగా అనుకోవడం సహజంగానే నాకు నచ్చింది. ఆమె కూడా నర్సు వేషంలో ఉన్న ఒక సినీమా తారలాగే ఉందని చెప్పాలి. ఆమె సినీమా డైరెక్టరుగారికి ఇంజక్షన్ ఇస్తే. డాక్టర్ సావిత్రిలా ఇచ్చేది. టెంపరేచర్ చూస్తే. డాక్టర్ విజయలలితలా చూసేది. టేబ్లెట్స్ ఇస్తే. డాక్టర్ జమునలాఇచ్చేది. డైరెక్టరుగారు ఏ మాత్రం ఏమరు పాటుగా చూసినా. దురదృష్ట వశాత్తు నర్సుగా చాకిరీ చేస్తూన్న భవిష్యత్ సినిమా తారలా కనబడేది. నర్సేకాదు-కారణం లేకా ఆయన్ను చూడ్డానికి వచ్చిన వాళ్ళలో చాలామంది భవిష్యత్ తారల్లాగో. నేపథ్య గాయకుల్లాగో ఉండేవారు. వాళ్ళల్లో ఒకతనిది చక్కని కంఠం-అది అతను అనుకునేటటువంటి కంఠం. అవ సరమైనా కాకపోయినా. డైరక్టర్ గారి గుండెలపై రోజుకి పదిసార్లు స్కెతో స్టెత్ పెట్టి చూసేవాడు-కాలితో తాళం వేస్తూ-తాళానికి వీలుగా కూనిరాగం తీస్తూ ఇతని ఆదితాళానికే. త్రిపుటకీ అను గుణంగా ఆయన గుండెలు కొట్టుకునేది. ఇతను బ్లడ్ ప్రషర్ చూడ్డానికి వస్తూంటే ఆయన బ్లడ్‌ప్రషర్ ఆకాశమంత ఎత్తు లేచేది. కొంత కాలానికి ఆయన నిజం గానే ఖాయిలా పడ్డాడు.

పెద్ద దేముడి దర్శనానికి పోయిన వాళ్ళు పక్కనే చిన్న దేముడి గుడికి కూడా పోయి. చిన్న నమస్కారం పెట్టి చిన్న పూజారి చేతుల్లో లెఖ్ఖపెట్టి చిన్న దక్షిణ ఇచ్చి వచ్చినట్టు - సినిమా. సంగీత దర్శక భక్తులు అప్పు డప్పుడు నా గదిలోకి కూడా తొంగి చూసి. ఒక నమస్కారం పారేశేవారు. ఎందుకైనా మంచిదని: 'డైరక్టరుగారి గది పక్కని కనీసం అసిస్టెంట్ డైరక్ట రైనా జబ్బుపడి ఉండదా!' అని. ఆయన గది వేసుకున్నప్పుడు. గుంపులుగా వచ్చిన అందమైన అమ్మాయిలు. అంత అందంగా లేని అమ్మాయిలు. వాళ్ళ మొగుళ్ళు తాతలు. అత్తలు. మామలు వెంటరాగా. చంకన పిల్లల్ని వేసుకొచ్చి డోర్ కర్టెన్ లోంచి నా దర్శనం చేసు కునేవారు. 'గుమ్మిడి' అని ఒకరూ; 'కాదెహె. అల్లు రామలింగయ్య' అని ఇంకొకరూ! 'ఎస్వీ రంగారావు' అని ఒకరూ; కాదెహె. పద్మనాభం' అని ఇంకొకరూ; ఒకళ్ళనొకళ్ళు తోసుకుంటూ మాటాడుకొంటూంటే. నేనుఘంటసాలలా పోజు పెట్టి. ఎందుకైనా మంచిదని




వాళ్ళకి వినబడకుండా కూని రాగాలు, తీసే వాణ్ణి. పొరపాటున నేనటు చూస్తే-వాళ్ళు నాకో నమస్కారం జాయింట్‌గా పారేసే వారు. నేను తిరిగి ఒకటో రెండో పారేసే వాణ్ణి.

నేను వరండాలోకి పోతే, భక్తులు ఒకప్పుడు నన్ను చుట్టుముట్టి, ఆటోగ్రాఫు లడిగేవారు. "ఏమిటయ్యా మీ పిచ్చిగాని; నేను కూడా ఒక ఆర్టిస్టునే? ఆ త్యాగరాజుల వారిముందు (ఒక నమస్కారం). పురందరదాసుల వారి ముందు (నమస్కారం), స్ట్రెవిన్స్కీ గారి ముందు (నమస్కారం), సత్యజిత్ రే గారిముందు —నేనూ ఒక ఆర్టిస్టునే?" అనేవాణ్ణి.

'అబ్బెబ్బే-మీరలా అనకూడదండి—మరి మా కోరిక మీద [illegible] వాడొక భక్తుడు. నేను చిత్తూరు నాగయ్యలా ఒకసారి గాలి లోపలికి పీల్చి—సీరియస్‌గా మొహం పెట్టి—'ఎందరో మహానుభావులు-అందరికీ వందనములు' అనో మేఘాల్లోకి చూస్తూ, సినిమా డైలాగులా Where is fox? Where is Heavenly Abode?' అని ఇంగ్లీషు రాని వాళ్ళ దగ్గర; 'నక్కా కహాఁ నాక్‌లోక్ కహాఁ' అని తెలుగు హిందీ రాని వాళ్ళ దగ్గర అనేసి-బరువుగా లోపలికి వచ్చేసే వాణ్ణి. ఆటోగ్రాఫ్ ఇస్తే-మళ్ళా మన మొహం చూసేవాడెవడు?—ఎంత బాగుణ్ణా?

కొందరు నన్ను చూసి డైరక్టరుగారి పి. ఏ. ననుకున్నారు. ఒకసారి తెల్లవార గట్ల నేను బయటకి వచ్చేసరికి-ఒక అర వాయన పిలక జుట్టు ముడేసుకుని, శృతి పెట్టి పక్కన పెట్టుకుని, మేడ మెట్లమీద భవిష్యత్తులోకి ఆశగా చూస్తూ కూచు న్నాడు.. నన్ను చూసి పరుగెత్తుకొచ్చి. ఒక పావలా చేతిలో పెట్టి 'ఇది పావలా కాదు, మీరు రూపాయి పావలా అను కోవాలి. తెల్లవారేలోగా నాకు వారి దర్శనం చేయించాలి' అన్నాడు 'నాకు వీలుపడదు స్వామీ' అన్నాను. అతగాడు వెంటనే మిగిలిన రూపాయికూడా ఇచ్చేసి 'మీరలా అంటే కాదు వారిని నేను లేపను. సుప్ర భాతం పాడి, పిల్లిలా బయటకి వక్కా వస్తా' అన్నాడు, మరొకసారి ఒకతను రాత్రి పన్నెం... ...లకి, ఒంటి గంట లకి మధ్య వరండాలో నా గది ముందు పచార్లు చేస్తూ, స్టేజి కంఠంతో 'వచ్చిరి సోదరుల్ సుతులు—' అని పద్యంపాడి, రాగం మొదలెట్టాడు. నేను బయటకెళ్ళి 'నాయనా, ఏం చేస్తాం? కష్టాలు అంద రికీ వస్తూనే వుంటాయ్, విభాయించు కోవాలి ఆసుపత్రిలో అందరూ వచ్చి పోయినా ఒకణ్ణీ ఏడ్చి చావనివ్వరు. అలా గుట్టగా ఏడుస్తూ, బయటకి పోయి, తద నంతర కార్యక్రమం చూసుకో' అన్నాను, అతను నా వైపు తెల్లబోయి చూసి- 'డైర క్టరుగారు ఈ రూమ్‌లో ఉండరాండీ?' అంటూ వెళ్ళిపోయాడు.


ఇంకొకసారి మరొకతను పగలే మెలి కలు తిరుగుతూన్నట్టు నడుస్తూ నా దగ్గరకి వచ్చి సిగ్గు సిగ్గుగా. 'మేష్టారూ. డైరెక్టరు గారునల్లగాఉంటారాండి మీలాగ?లేకపోతే నాలాగ చామన చాయాండి?' అని అడి గాడు. 'మనలాగ నల్లగానే ఉంటారు.' అన్నాను నేను. నేను అతని వైపు కోపంగా చూసినా అతను అర్థం చేసుకో లేదు. అంతేనండి. మేష్టారూ. మీరు రైటు. ఆయన పుట్టింది పిడపట్టు, మా పక్క ఊరికి అటుపక్క ఊరికి పక్క ఊరే! మా కందరికీ తెలుసు ఆయన నల్లగ ఉంటాడని.' అన్నాడు. 'మరెందు కడిగారండి. మేష్టారూ ఆ ప్రశ్న?' అడి గాను నేను. 'మా గేదెలూ, వాళ్ళ మేనమామగారి గేదెలూ ఒక దొడ్లోనే మేసేవండి!' అన్నాడు 'అల్లాగా!' అన్నాను నేను 'వేవిప్పుడు ఇక్కడే పేష్ ఖానాలో ఉంటున్నానండి డైరెక్టరుగారు ఆసుపత్రిలో ఉన్నారని తెలిసి. నిన్నరాత్రి మా చెల్లెలూ, ఇంటావిడా వచ్చి-ఎవర్ని చూశారో మరి? డైరెక్టరుగారు ఎర్రగా దీపంలా ఉన్నారని చెప్పారండి "ఛస్. నల్లగా ఉంటాడే" అంటే నమ్మరే! నేను చాలా పట్టుదల మనిషినండి నేనే చూద్దా మని వక్కగా వచ్చానండి' అన్నాడు అతను మళ్ళీ ఈలోగా పదహారోనంబరు గది తలుపు తెరుచుకుని, ఒక డాక్టరుగారు లోపలికి వెళ్లారు, ఇతను చెంగున లేడిలా గెంతి, స్తంభం పక్కన తీగలా నిలబడి,



ఒక చూపు చూసేశాడు. అరనిమిషంలో నవ్వుతూ తిరిగొచ్చి—'నలుపేనండి మీలాగ! ఎరుపెక్కడ నా మొహం! వస్తానండి' అంటూ తలకాయాడించుకొంటూ వెళ్ళిపోయాడు.

అతను తలకాయాడించుకొంటూ పోతూంటే. అతని ఆలోచన్ని అనుకరిస్తూ పందొమ్మిదో. ఇరవై ఏదో దోమలు అతన్ని ప్రదక్షిణం చేస్తూ వెళ్ళిపోయాయి అతని చెల్లెలూ, ఇంటావిడా కూడా కొన్ని దోమల్ని ఆకర్షించి ఉంటారు కృతిపెట్టి ఆసామి మేలుకొలుపులు పాడి కొన్ని దోమల్ని కొనిపోయి ఉంటాడు. సోదరులూ, సుతులూ పోయినాయన కూడా, పాపం, కొన్ని దోమల్ని తన వెంటవేసుకునే పోయుంటాడు ఆ మాట కొస్తే- సినీమా డైరెక్టరుగారిని చూడ్డానికి వచ్చిన భక్తజనం ఆయన్ని పలకరించడానికి వచ్చిన సినీమా జనం, ఆ సినీమాజనం యొక్క భజన జనం, అందరూ తమ వంతు దోమల్ని పట్టుకుపోయే ఉంటారు.

నేను దోమకామికి కబురంపి ఈ సంగతి చెప్పాను. ఆయన నవ్వేడు కులాసాగా. ఖుషీగా ఆనందంగా నవ్వేడు. అప్పటికే లెక్కలు వేయించాట్ట. భక్తజనం వెనక వెళ్ళిన దోమల సంఖ్య ఆరువేల మూడు వందల ఎనభయితొమ్మిదని తేలిందనీ. మధ్యలో ఆసుపత్రి దాటకముందే క్రింద పడి కాళ్ళూ రెక్కలు విరక్కొట్టుకొని వెనక్కు చికిత్సకోసం వచ్చిన దోమల సంఖ్య మూడువందల ఏభై ఆరనీ. వెళ్ళిపోయిన భక్తుల భుజాలపై వెళ్ళిన దోమల ద్వారా కబురు తెలిసి. ఆసుపత్రికి రోగుల బంధువుల నెత్తెక్కి వచ్చిన దోమల సంఖ్య పదమూడువేల నాలుగువందల డబ్భై ఆరనీ అన్నాడాయన. 'ఆసుపత్రికే లాభం. దోమలెక్కువయ్యాయి' అన్నాడాయన కిలకిలా నవ్వి. నేను ఆసుపత్రి నుంచి డిస్చార్జి ఐ వచ్చిన రోజున ఆయన నాకు తను స్వంతంగా తయారు చేసిన ఒక సంకరజాతి దోమని బహూకరించాడు. ఈ వ్యాసం రాస్తున్నంతసేపూ అదే నన్ను కుడుతూంది.

ఈనెల  విడుదలలు

"జీవితం" చిత్రంలో అయిదు పాటల్లో ప్రతి ఒక్క పాటా బాగుంది. ప్రతి దానిలో వైవిధ్యం ఉన్నది. శృంగారం పేరిట పచ్చి దనం. హాస్యం పేరిట బూతు, సంఘర్షణ పేరిట ఏడుపు లేవు. ఉన్నదంతా చిక్కని సాహిత్యం (నారాయణ రెడ్డి) చక్కని వరుసలు (రమేష్ నాయుడు). వీటితో బాటు చిత్రీకరణ (కె. ఎస్. ప్రకాశరావు) కూడా హృద్యమంగా వున్నదని నాకందిన రహస్య వార్తలు (నిర్మాతలకు కావలసిన వాళ్ళ కబుర్లు కావు.)

ముందు రెండు రికార్డులు వచ్చాయి. 'తొలిరేయి అంతేనేమో (BOEC 7305) చిన్నారి ఓ బాబు - ఇక్కడే కలుసుకొన్నాము'(BOEC 7306) ఈ నెలే వచ్చినది మూడవది (BOEC 7325). ఎల్. ఆర్. ఈశ్వరి పాడిన రెండు భాగాల జానపద గీతం, పల్లవి 'ఓలమ్మో ఓరి నాయనో', ఒకింత శృంగారం ఒలికిస్తూ, ఒకింత అల్లరి ధ్వనింపజేస్తూ, పల్లె వాతావరణం, ఉత్సాహం, ఊపూ పలికిస్తూ సాగిన ఈ పాట యిళ్ళలోను నిరభ్యంతరంగా వేసుకోవచ్చు పెళ్ళిళ్ళలోను యితర శుభకార్యాలలోనూ ధారాళంగా ఏంప్లిఫైయర్ల ద్వారా వినవచ్చు.

రమేష్ నాయుడు సంగీతంతో రాబోయే మరొక చిత్రం 'తాత మనవడు' ఇందులోనూ నాలుగు రికార్డులు (BOEC 7327-28-29-30) యేక్షణానికయినా రావాలి. నాదాకా యిందాకా రాలేదు. అందులోనూ మంచి పాటలే వుంటాయని అంచనా.

పి. బి. శ్రీనివాస్ అభిమానులు ఆ కంఠం యిప్పుడు వినబడటం లేదేమా అని విచారిస్తున్న వారు చాలా మందే వుంటారు. వారిలో భాష భేదమైతే పరవా లేదనుకొనేవారికి. ఒక రికార్డు సిఫారసు చేయగలను, అది (BOEC 6236) "కన్నమ్మ" అనే తమిళ చిత్రం లోనిది 'ఎంగెంగుమ్ వున్ పణ్ణి' రచన కన్నదాసన్. మిమ్మల్నొక ఊపు ఊపే వరస యువ సంగీత దర్శక బృందం శంకర్-గణేష్‌ది. రెండవ ప్రక్క నేటి యువ తరం అభిమాన గాయని ఎల్. ఆర్. ఈ. పాడిన 'పెల్వంగళ్ యింగే పెల్వర్‌గళ్ యింగే' సాధారణంగా పాశ్చాత్య పోకడలు పోయిన పాటలలో వినిపించని మెత్తదనం యిందులో వుంది.

చలం స్వంత చిత్రాలలో సంగీత మెవరు చేసినా పాటలు బాగా వుంటాయని ప్రతీతి "దేవుడమ్మ"లో పాటలుఆ ప్రతీతిని విరుద్ధం చేస్తారు. కాని నిర్మూలం చేయవు. ఎల్. పిలు యెప్పుడో వచ్చాయి, ఇ. పి. (EMOEC 6214) యిప్పుడే వచ్చింది.

'మా తల్లీ దండ్రీ' అన్నది బాలసుబ్రహ్మణ్యం, బృందం పాడిన నరసింహ స్వామిపై భజన 'చిన్నారి చెల్లి'లో ఎస్. పి. బి. తో బాటు కె. బి కె మోహన రాజు కంఠం వినవచ్చు. 'ఎక్కడో దూరాన' ఎస్. పి. బి భగవంతుడిని ఉద్దేశించి పాడిన యేకాంత గీతం. 'ఆగు జరా జరా' అతనితో బాటు వసంత సదన్ పాడిన సరదా గీతం ఈ నాలుగు పాటల్లో సంగీతం సాహిత్యం ప్రజాదరణ పొందే రీతిలో వున్నవి.

సరాగమాల సినిమా

పాటల పోటీ 7

రూ 570-00 బహుమతులు

శ్రీధర్ ప్రొడక్షన్స్ జీవితం

పది బహుమతులు	420-00
అదనంగా నగదు బహుమతులు	150-00

జ్యోతి - సరగమాల పోటీ (5) విజేతల జాబితా

''విచిత్ర బంధం'' నగదు రూ 100-00 ఎమ్. రామచంద్రరావు సికింద్రాబాదు నగదు రూ 50-00 పి ప్రమీలాదేవి నెల్లూరు.

బహుమతులు 1, ఎన్. అమారాధ. ఏలూరు. 2. కాళీప్రసాద్. సుమంత పాత్రో. రాజగంగపూర్: 3, పి. వి డి. ప్రసాదరావు. నెల్లూరు 4, వి. వేణుగోపాలరావు, బాపట్ల. 5 పి. కోటేశ్వరరావు, హైదరాబాదు. 6 ఎమ్, సుబ్రహ్మణ్యం. చిత్తూరు 7 బి. సుబ్బారావు, హైదరాబాదు 8 వై. ఎల్. వి. రమణ విజయనగరం 9 శ్రీ కె. సుబ్రహ్మణ్యం దుద్దుకూరు 10 ఎస్. జయారేవతి. విశాఖ

''కత్తులరత్తయ్య.'' నగదు. రూ 100-00. ఎస్. కృష్ణారావు. కాకినాడ నగదు 50 00 . బంగారయ్య. వెంకటగిరి.

బహుమతులు:

1 కె హరిప్రసాద్. తెనాలి. 2. కె. లక్ష్మీతులసి. ఏలూరు. 3. జె. రామకృష్ణారావు రాజమండ్రి. 4. వి. వి సుబ్బారావు. గుంటూరు 5. ఎమ్, వి. సుబ్రహ్మణ్యం. తిరువళ్లూరు. 6. టి. నరసింహం, నెల్లూరు. 7. బి. రమణి. హైదరాబాద్. 8 డి. ఎస్. నాగరాజా. శ్రీకాకుళం 9. ఆర్ లలిత హైదరాబాదు. 10. ఎస్. నారాయణరావు. విజయనగరం.

''మాతృమూర్తి.'' బహుమతులు 1. ఆర్. ప్రసాద్. విశాఖపట్నం. 2. జె కె. సూర్యనారాయణ విజయనగరం 3. సైయద్ మస్తాన్. పిఠాపురం. 4. ఎమ్. పూర్ణచంద్రరావు, కాకినాడ. 5. ఎ. వి. సుబ్బారావు. నెల్లూరు 6. ఇ. టి. రామారావు, నెల్లూరు. 7. ఎమ్. సూర్యనారాయణమూర్తి, కాకినాడ. 8. ఎమ్. షణ్ముగం. నెల్లూరు.

కొత్తనిబంధనలు గమనించి వ్రాయండి.

1. చిత్రాన్ని జాగ్రత్తగా చూచి పూర్తి చిత్రంపై మీ విమర్శ ఇన్‌లాండ్ కవరులో ఒకే ప్రక్క వ్రాయాలి. ఇందులో చిత్రానికి సంబంధించిన యే విషయమైనా వ్రాయవచ్చు అన్నిటి గూర్చి వ్రాయాలనే నియమం లేదు. చిత్రం కథ వ్రాయకూడదు.

2. ఒక కవరులో ఒక సినిమా విమర్శే వుండాలి. కవరు పైన సినిమా పేరు, దిగువ విలాసం ఇంగ్లీషులో వ్రాయాలి. కవరు వెనుక మీ పూర్తి పేరు, విలాసం వ్రాయాలి.

3. ఇన్‌లాండ్ కవరు రెండవ పేజీలో (అంటే కవరు ఒంటి పొరను ఉంచగా అడ్రసు వ్రాసే చోటికి యెడమప్రక్క వుండే జాగాలో) మీరు యింతకు ముందు నేను నడిపిన యే యే పోటీలలో గెలు పొందారో ఆ చిత్రాల పేర్లు వ్రాయాలి. ఇలా వ్రాస్తే అందిన బహుమతులే తిరిగి అందకుండా చూచుకో గలను.

ముగింపు తేదీ ఫిబ్రవరి అయిదు. ఆ నెల 10 వ తేదీకంతా బహుమతులు (రూ 42-00 లు చేయు రికార్డులు. పుస్తకాలు) రిజిస్టర్డ్ పోస్టు ద్వారా విజేతల కంద గలవు. మార్చి సంచికలో విజేతల జాబితా చూడవచ్చు.

వి. ఎ. కె. రంగారావు అడ్రసు మార్పు గమనించండి.

V. A. K. RANGA RAO

2, SIXTH MAIN ROAD

BHAKTAVATSALUNAGAR


Madras - 600020.

సినిమా

విశాలాంధ్ర అంతటా విజయ విహారం చేయనున్న చలం సమర్పించు శ్రీ రమణ చిత్ర ఇంటర్‌నేషనల్ వారి

'దేవుడమ్మ'

రోజు రోజుకు అతి వేగంతో ప్రయాణం చేస్తున్న పట్టణ జీవితాలు ఎక్కడ అంతమవుతాయో ఎవ్వరికీ అర్థం కాదు. తాత్కాలిక అనుభూతులకు లోనై మోన మనేది కూడా తెలుసుకోలేని స్థితిలో తమ సర్వస్వాన్ని అర్పించిన అబలలు ప్రాణాలు కోల్పోతున్నారు. నాగరికత పేరుతో తమ సహజ పద్ధతిని మరచిపోయి పాశ్చాత్య పద్ధతులకు తల ఒగ్గి అదే స్వర్గమనుకొని నిజ జీవితాన్ని అంధకారం చేసుకొనే ఆడపడుచులు తమ జీవితాన్ని వెనుదిరిగి చూసుకొని సిగ్గుపడుతున్నారు. దేవుడు లాటి మనుషులు వారి తప్పులు వేలెత్తి చూపినప్పుడు ఇంకా ఎన్నో ఎన్నో రకా



'దేవుడమ్మ'లో చలం



'దేవుడమ్మ'లో జయలలిత

లుగా పట్టణ జీవితమే స్వర్గ తుల్యమను కొని పల్లె సీమలు వదిలి తమ జీవితాలను నాశనం చేసుకొనే సరికి కాలం గడచి పోతూంది ఇక మిగిలేదేముంది?

నేటి సాంఘిక ప్రమాణాలపై అత్యంత సుందరంగా అతి ప్రయాసల కోర్చి శ్రీరమణచిత్ర ఇంటర్నేషనల్ వారు నిర్మిస్తున్న 'దేవుడమ్మ' చిత్రం అతి త్వరలో పెద్ద ఎత్తున విడుదల చేయుచున్నారు.


ఈ చిత్రంలో చలం, విజయలలిత, లక్ష్మి, రాజబాబు, రామకృష్ణ, అల్లు రామ లింగయ్య, రామదాసు, నిర్మల, యం. ఆర్. ఆర్. వాసు, కె. వి. చలం, పి. హెచ్. కృష్ణమూర్తి, పి. జె. శర్మ, పొట్టి ప్రసాద్, మమత, రావుగోపాలరావు నటీనటులు.

సాంకేతిక నిపుణులు:

రచన: రాజశ్రీ; ఎడిటింగ్: అంకిరెడ్డి; ఫొటోగ్రఫీ: మధు; ఆర్ట్: స్వామినాధ్; సంగీతం: సత్యం; అసోసియేట్ డైరెక్టర్స్: ఎం. ఎ. రెడ్డి; ఎస్. ఎమ్. సంతానం;

దర్శకత్వం: కె. వి. నందనరావు.

విడుదల: శ్రీ ఫిలింస్



'దేవుడమ్మ'లో లక్ష్మి

చిత్ర కల్పన వారి ప్రథమ రంగుల చిత్రం

ప్రొడక్షన్ నెం. 2

ప్రయోజనాత్మక చిత్రం'బుద్ధిమంతుడు' సమర్పించిన అభ్యుదయ నిర్మాణ సంస్థ- చిత్ర కల్పన యువ దర్శకులు శ్రీ బాపు దర్శకత్వంలో 1965 లో 'భారతి' మాస పత్రికలో ప్రచురించబడిన శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ కథ 'జనతా ఎక్స్‌ప్రెస్' ఆధారంగా కుల మతతత్వ నిర్మూలనను, పేద ధనిక వర్గాల సమానత్వం ప్రబోధించే చక్కని ప్రయోజనాత్మక చిత్రం- పూర్తి రంగులలో నిర్మించమన్నారు.

దర్శకులు శ్రీ బాపుది ఒక ప్రత్యేక మైన కోవ - ఎప్పటికప్పుడు క్రొత్తదనాన్ని అందివ్వాలనే అభిప్రాయంతో 'సాక్షి' బంగారు పిచుక 'బుద్ధిమంతుడు' చిత్రాలను అపూర్వమైన కథా సంవిధానంతో ప్రేక్షక జనరంజకంగా అందించారు. వీరి ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. వెండితెర వర్ణకావ్యమై విలసిల్లిన 'సంపూర్ణ రామాయణం'.

ఈ చిత్రంలో నటసామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు పక్కన నటించటానికి కుమారి లత అనే కొత్త నాయికను తెరకు పరిచయం చేయబోతున్నారు.

1973 జనవరి తొమ్మిదవ తేదినుంచి



"అరకు లోయ" అవుట్‌డోరులో శ్రీధర్ ప్రొడక్షన్స్ వారి జీవితంలో శారద, శోభన్‌బాబు.

31 వ తేదీ వరకు నిర్విరామంగా పవిత్ర గోదావరీ పరిసర ప్రాంతాలలో షూటింగ్ కార్యక్రమం జరగటానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

చిత్రంలో ముఖ్యమైన అంశం.... చిత్రంలో వున్న తొమ్మిదిపాటలు శ్రీ నాగేశ్వరరావు మీద చిత్రీకరిస్తారు. సర్వసామ్రాట్ శ్రీ ఘంటసాలకి వారసుడుగ్గా అభివృద్ధిలోకి వస్తున్న వర్ధమాన గాయకుడు శ్రీ రామకృష్ణ పాడగా పాటలన్నీ




ఉదయభాను ప్రొడక్షన్స్ "నిజ రూపాలు"లో జయకుమారి.

రికార్డ్ చేశారు ఇందులో ఏడు పాటలు తొలి షెడ్యూలు అవుట్ డోర్లో చిత్రీకరించనున్నారు.

శ్రీ యుతులు ఆరుద్ర, డా. సి. నారాయణరెడ్డి కొసరాజు, సాహిత్యం సమకూర్చిన పాటలకు మధురస్వర నిర్మాత శ్రీ కె వి. మహాదేవన్ స్వరలహరి సమకూర్చారు.

శ్రీ నాగేశ్వరరావు నూతన కథానాయకలతలతో పాటు యీ చిత్రంలో నాగభూషణం, రాజబాబు, అల్లురామలింగయ్య, రావికొండలరావు సాక్షి రంగారావు, కాకరాల, పూనా పి వెంకటేశ్వరరావు అశోక్‌కుమార్, వివేకానందమూర్తి, ప్రసాద్ కృష్ణ, కిశోర్, ప్రయాగ చలపతిరావు, టి. పద్మి వి. రోజారమణి, సూర్యకాంతం, రాధాకుమారి రూపిణి, కల్పన, లక్ష్మి, విజయరాధికలతో పాటు ప్రముఖ రంగస్థల నటి శ్రీమతి పూర్ణిమ ఒక ముఖ్య భూమికను నిర్వహిస్తున్నారు.

కథ-మాటలు, ముళ్ళపూడి వెంకట



సమత చిత్రవారి "ఇదా లోకం" ప్రారంభ సందర్భములో, శ్రీయుతులు రాజగోపాల్, శివరామకృష్ణయ్యగారలు.

రమణ. కెమేరా. వి. యస్. ఆర్. స్వామి. సంగీతం: కె వి. మహాదేవన్, ఆర్ట్. జి వి. సుబ్బారావు. కాస్ట్యూమ్స్: రామ, ఎడిటింగ్: సంజీవి. నృత్యాలు: పసుమర్తి కృష్ణమూర్తి ప్రొడక్షన్: జంబి, సత్యం ... అసోసియేట్ డైరెక్టర్స్: అప్పు, లక్ష్మీనారాయణ. అసిస్టెంట్: గెవిసెట్టి.

దర్శకత్వం : బాపు నిర్మాత : ఎస్. ఎస్. మూర్తి విడుదల: లక్ష్మి ఫిలింస్.

జనవరి 25 విడుదల
శ్రీధర్ ప్రొడక్షన్స్
"జీవితం"

శ్రీధర్ ప్రొడక్షన్స్ వారు నిర్మిస్తున్న 'జీవితం' చిత్రం తాలూకు అవుట్ డోర్ షూటింగ్ ఈ మధ్య తూర్పు కనుమలలో వున్న అరకులోయలో జరిగింది. అనేక వ్యయ ప్రయాసలకోర్చి — ఇంతవరకూ



శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స పిక్చర్స్ "మంచివాళ్ళకు మంచివాడు"లో
సి. హెచ్. నారాయణరావు, కృష్ణ, విజయనిర్మల.

ఏ చిత్ర నిర్మాతలూ వినియోగపరచుకోని అందమైన లోయ ప్రాంతాలను మొదటి సారిగా సెల్యూలాయిడ్ మీదికి ఎక్కించింది శ్రీధర్ ప్రొడక్షన్స్ వారే.

"స్విట్జర్‌లాండ్ అఫ్ ది ఈస్ట్" అని విదేశీ యాత్రికులచేత వర్ణించబడిన "అరకు లోయ" అందాలు చూడవలసిందే గాని వర్ణించడానికి భాష చాలదు-సముద్ర మట్టానికి సుమారు-నాలుగువేల అడుగుల ఎత్తున వుండి సుందర పర్వత సానువులచే చుట్టబడి ప్రకృతి రమణీయకత వుట్టిపడే యీ లోయలో భూతలస్వర్గం కాశ్మీర్‌తో పోల్చవచ్చు—ప్రకృతి పురి విప్పి నాట్యమాడే యీ అద్భుతమైన ప్రదేశంలో శ్రీశోభన్‌బాబు, శారదలపై చిత్రీకరించబడిన రెండు పాటలు చిత్రానికే హైలైట్.

ఆ చిత్రంలో వున్న ఆరు పాటలూ సరస్వతీ స్టోర్స్ ద్వారా ఎల్.పి. రికార్డులుగా విడుదల గాబడి-రెండుసార్లు విడుదల చెయబడిన రికార్డులన్ని అమ్ముడుపోయాయంటే సంగీతం యొక్క ప్రత్యేకత వేరే చెప్పనక్కరలేదు.

ఫైనల్ ఎడిటింగ్‌కి వచ్చిన యీ చిత్రంలో శోభన్‌బాబు, శారద, జయంతి, కృష్ణంరాజు, కె. వి. చలం, వివేకానంద

మూర్తి, నిర్మల, రోహిణి, విజయభాను, మొదలగువారు ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు.

కథ; పి. ఆనందారామం. సంభాషణలు. భమిడిపాటి రాధాకృష్ణ, పాటలు: డా సి. నారాయణరెడ్డి. కెమెరా: జె సత్యనారాయణ కూర్పు; బి. గోపాలరావు, ఆర్ట్; మోహన ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్; జి. కృష్ణారావు. అసోసియేట్ డైరెక్టర్: కె. రాఘవేంద్ర రావు.

సంగీతం: రమేష్‌నాయుడు. దర్శకులు కె. యస్. ప్రకాశరావు. నిర్మాతలు; సూర్యచంద్రరావు, గిరిబాబు. విడుదల: లక్ష్మి ఫిలింస్.


భక్త తుకారాం

నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వర రావు 'తుకారాం'గా పాత్రలో లీనమయి నటిస్తున్న 'అంజలీ పిక్చర్స్' వారి సంపూర్ణ రంగుల చిత్రం - 'భక్త తుకారాం' యీ చిత్రంలో అఖిల భారత ఖ్యాతి నార్జించిన శ్రీ శివాజీగణేషన్ శివాజిపాత్రకు జీవం పోస్తున్నారు.

యీ మధ్య హైదరాబాదు సారథీ స్టూడియోలో ప్రాచీన శిల్ప కళా వైభవం వుట్టి పడేట్టు నిర్మించిన దేవాలయం సెట్లో తన అభిమాన 'పంతమైన శివాజీ పాత్రకు అసమాన కళా చాతుర్యంతో పోషించి - శెభాష్ - అనిపించుకున్నారు-శ్రీ శివాజీ గణేషన్.

పావన తుంగభద్రా నదీ ప్రాంతంలో నవంబరు నెలలో జరిగిన అవుట్‌డోర్ షూటింగ్‌లో....'డామ్' పరిసర ప్రాంతాలలో వున్న ప్రకృతి రమణీయక దృశ్యాలు. అనెగొంది పరిసర ప్రాంతాలలోని కొండ లోయలలో 'గరిగ' పట్టణానికి దాదాపు 30 మైళ్ళ దూరంలో వున్న 'హమ్మగి' పచ్చని కొండలోయలు సన్ ఫ్లవర్ తోటల్లో వరుసగా పది రోజులపాటు నిర్విరామంగా షూటింగ్ జరిగి నాలుగు పాటలు, రెండు పద్యాలు, మరికొన్ని దృశ్యాలు చిత్రీకరించారు. యీ షెడ్యూలలో శ్రీ నాగేశ్వరరావు, అంజలీ దేవీలతో పాటు భామా ప్రకాష్ మొదలైన వారు పాల్గొన్నారు. తుంగభద్రా డామ్‌కు పదిహేను మైళ్ళ దూరంలో ఉన్న నారాయణీపేట- అనే గ్రామంలో కీ.శే. శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారి కుమారులు శ్రీ అల్లూరి బోసుబాబుగారి సారథ్యంలో చుటుపక్కలనున్న భూస్వాములు, రైతులు మొదలయిన వారు నడుం కట్టి షూటింగ్ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించటానికి ఎంతో తోడ్పడ్డారు.

డిశంబరు పదిహేను నుండి-ఇరువది రెండు వరకు వారంరోజులపాటు 'హంపి' ప్రాంతంలో జరిగిన షెడ్యూల్‌లో రెండు పాటలు క్లయిమాక్స్ దృశ్యాలతో కొన్ని దృశ్యాలు చిత్రీకరించడంతో ప్యాచ్ వర్క్ తప్ప మిగిలిన చిత్రం పూర్తవుతుంది.



సురేష్ మూవీస్ వారి "జీవన తరంగాలు"లో

చంద్రమోహన్, శోభన్‌బాబు

ఈస్టుమన్ కలర్‌లో నిర్మించబడు తున్న ఈచిత్రం ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదలకు సర్వ సన్నాహాలు చేస్తున్నారు. లక్ష్మీ ఫిలింస్ వారు, యీ చిత్రాన్ని మరాఠీ భాషలో కూడా అనువదించటానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్మాత చెప్పారు.

నటీ నటులు : నాగేశ్వరరావు, అంజలీదేవి, నాగభూషణం, సాక్షి రంగారావు, శ్రీరంజని, మాస్టర్ రాము, బేబి శ్రీదేవి. అతిధినటులుగా శివాజీగణేషన్, ధూళిపాళ పాల్గొంటున్నారు. కుమారి కాంచన ఒక ముఖ్యపాత్రకు జీవం పోస్తోంది.

సాంకేతిక నిపుణులు : సంభాషణలు, పీటూరి. పాటలు, ఆత్రేయ, కృష్ణశాస్త్రి నారాయణరెడ్డి, దాశరధి, వీటూరి, సంగీతం, అది నారాయణరావు, కెమెరా, వి. ఎస్. ఆర్. స్వామి, కూర్పు: ప్రకాశం, కళ: జి. వి. సుబ్బారావు. వాలి. నృత్యాలు: హీరాలాల్. అసోసియేట్ డైరెక్టర్: జి. పి. శేఖర్. నిర్మాత: ఆదినారాయణరావు. దర్శకుడు: వి. మధుసూధనరావు. విడుదల: లక్ష్మీ ఫిలింస్.



"బంగారు మనసులు"లో శకుంతల, చంద్రమోహన్.

"బాలమిత్రుల కథ"

గౌరీశేషు కంబైన్సు 'బాలమిత్రుల కథ' మద్రాస్ సెన్సార్ వారు కాదనేసరికి శ్రీ యస్. బావనారాయణ ఆ చిత్రాన్ని బొంబే సెన్సార్ బోర్డుకు చూపించవలసి వచ్చింది. ప్రయోగాత్మక చిత్రాలు నిర్మించాలనే కుతూహలం నిర్మాతలకు యిలాంటి అవరోధాలు ఎందుకు కలిగించబడుతుంటాయో అర్థం కావడం లేదని నిర్మాత బాధ పడ్డారు. ఈ చిత్రం యిద్దరు అబ్బాయిల కథ. జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పమని తీర్మానించుకున్న యీ బాలమిత్రులిద్దరికీ యీ సమాజంలో జీవితం ఎల్లాంటి దుర్భరస్థితి తీసుకుని వస్తుందో చూపిందీ చిత్రం. నీతిగా, నిజాయితీగా బ్రతకగలిగే సభ్యమైన సామాజిక ప్రామాణికాలకై ప్రాణాలకు తెగించిన యీ బాలమిత్రులకథ బొంబే సెన్సారు వారి తీర్పుతో గాని విడుదల కాలేదప్పుడు. [illegible]లెకటుల్లో వున్న నాగరిక జీవగులు, దొంగ బ్రతుకులు సహించరానివి కాగా యీ బాలురిద్దరూ అడవుల పాలైతే. అక్కడ విప్లవం పేరితో దౌర్జన్యాన్నే సిద్ధాంతంగా చేసుకున్న వర్గం ఎదురౌతుంది. వారి చేతుల్లో గ్రామ పెద్దలు చావ




విజయవంతంగా నడుస్తున్న నందినీ ఫిలిమ్స్ వారి ''ఇల్లు - ఇల్లాలు''లో వాణిశ్రీ, రాజబాబు, కృష్ణ, సూర్యకాంతం, రమాప్రభ.

పోతే అడ్డుకుని రక్షిస్తారీ యిద్దరూ. ఈ చిత్రం నీతికి. అవినీతికి. నిజానికి. అబద్ధానికి. గాంధీ సిద్ధాంతాలకు. విప్లవ భావాలకు మధ్య జరిగే అంతరుద్ధ్యం. శాంతి సౌహార్ద్రతలే. ప్రేమ జీవనమే మన దేశానికి ఏనాటికైనా శ్రీరామ రక్ష కాగలవనే నీతిని చెప్పే యీ చక్కటి సందేశాత్మక చిత్రం వరప్రసాదరావు దర్శకత్వంలో తయారయింది. ఆదివిష్ణు మాటలు. సత్యం సంగీతం. ఎస్. ఎన్. మూర్తి నిర్మాత. ప్రెస్ రిలేషన్స్ జేమ్స్.

శ్రీ బాలాజీ చిత్ర ప్రొడక్షన్ నెం. 1

శోభన్‌బాబు వాణిశ్రీ నాయక నాయికలుగా శ్రీ బాలాజీ చిత్ర సమర్పిస్తున్న పూర్తి పంచరంగుల చిత్రం. 'ప్రొడక్షన్ నెం. 1.' యిప్పటికి మూడు షెడ్యూల్స్ పూర్తి చేశారు.

ముఖ్యంగా ఈ మధ్య హైద్రాబాద్ దగ్గర వున్న 'పన్ చెరువుల'లో జరిగిన పది రోజుల అవుట్‌డోర్ షూటింగ్‌లో




పూర్ణా ఆర్ట్సు వారి "స్త్రీ"లో చంద్రకళ ద్విపాత్రాభినయం.

చిత్రంలోని కళాకారులందరూ పాల్గొన్నారు అందమైన కొండ ప్రాంతపు గ్రామంలో ఒక స్వభావ సిద్ధమైన సెట్ అధిక వ్యయంతో నిర్మించారు - అమిత కోలాహలం మధ్య అపూర్వంగా దిగ్విజయంగా అవుట్‌డోర్ షూటింగ్ పూర్తి చేసుకుని, ఆ వెంటనే యిన్‌డోర్లో శోభన్ బాబూ-లీలాలపై ఒక నృత్యం చిత్రీకరించారు అ నృత్యంలో శోభన్‌బాబు ప్రదర్శించిన నాట్య కౌశల్యానికి ముగ్ధుడయిన నృత్య దర్శకుడు శ్రీ పి యల్ రాజ్ 'శోభన్‌బాబు, శరీరం ఎలా వెంచితే అలా వంగుతుందని-ఆయన సుప్రసిద్ద నాట్య కళాకారుడయ్యే అవకాశం వుందనీ, వీలైతే సోలో డ్యాన్సులు కూడా-చిత్రీకరించవచ్చునని చెప్పారు—

మళ్ళీ డిశంబర్ ఇరవై ఐదునుంచి జనవరి 3 వ తారీఖు వరకూ 'మన్ చెరువు'లో జరుగబోయే షూటింగ్ కార్యక్రమంలో వాణిశ్రీకి సంబంధించిన దృశ్యాలు చిత్రీకరించడంతో సగం చిత్రం పూర్తవుతుందని నిర్మాత చెప్పారు—

శోభన్‌బాబు, జగ్గయ్య, రామకృష్ణ, పద్మనాభం, గుమ్మడి సత్యనారాయణ, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు వాణిశ్రీ జానకి,సుమ.



దీప్తి ఇంటర్ నేషనల్ వారి "దేశోద్ధారకులు" చిత్రంలో నాగభూషణం, షబ్నం, ఎన్. టి. రామారావు, వాణిశ్రీ.

నిర్మల. మొదలైన వారు ప్రధానపాత్రలు నిర్వహిస్తున్న యీ చిత్రానికి సంభాషణలు: బొల్లిముంత శివరామకృష్ణయ్య నిర్వహిస్తున్నారు పాటలు: డా పి నారాయణరెడ్డి. దాశరధి సంగీతం: కె. వి మహాదేవన్ ఛాయ. సుందర్‌బాబు, కళ తోట. కూర్పు: ఆదుర్తి హరనాధ్. సహకార దర్శకుడు: జి రామమోహనరావు.

నిర్మాతలు: టి. బాబుల్‌నాధ్, పి లక్ష్మణరావు. నిర్వహణ. దర్శకత్వం: టి కృష్ణ. స్టూడియో: వాహినీ-విడుదల లక్ష్మీ ఫిలింస్

"నేరము - శిక్ష"

శ్రీ యం. బాలయ్య సమర్పించు 'నేరము-శిక్ష' చిత్రం తాలూకు షూటింగు నవంబరు 18 తేదీ నుండి 24 తేదీ వరకు గోల్డన్ స్టూడియోలో జరిగాయి. ఈ షెడ్యూల్లో శ్రీ సి నారాయణరెడ్డి వ్రాసిన—

దాకేడు మ్మూత దండాకోర్।

బావచ్చాడు బద్ధం బద్రం బుల్లెమ్మా।

పాటను కృష్ణ. బాలయ్య కుమారి వరలక్ష్మిలపై చిత్రీకరించారు.

రాజకీయాలు

అంతర్జాతీయంగా ముఖ్య సంఘటనగా చెప్పుకోవలసినది వియట్నామ్ అమెరికాల మధ్య పారిస్ చర్చలు భగ్నమై అమెరికా మళ్ళీ వియట్నామ్ మీద బాంబుల వర్షం కురిపించడం. నిక్సన్ మహాశయుడు వియట్నామ్‌లో శాంతి సాధిస్తానని వాగ్దానం చేసి ఎన్నికలు గెలిచి మళ్ళీ అధ్యక్షుడయ్యాడు. అయితే రెండు నెలలు తిరక్కుండానే, పారిస్ చర్చలలో మడత పేచీలు పెట్టి, వాటిని భగ్నం చేసి, మళ్ళీ బాంబులు వెయ్యడం మొదలు పెట్టేడు. అమెరికన్ అధ్యక్షుని కుడి భుజం కిసింగర్, తానిదివరకు అంగీకరించిన షరతులకు కొత్త షరతులు పెట్టి పారిస్ చర్చలను భగ్నం చేశాడు. వియట్నామ్‌లో శాంతి సాధన అనేది అమెరికన్ షరతుల మీద జరగాలంటే ఉత్తర వియట్నామ్ అలాంటి శాంతి తనకక్కరలేదన్నది. కాబట్టి నిక్సన్ ఎన్నికల వాగ్దానం ఒట్టి బూటకం. ఎందుకంటే అమెరికన్ ప్రజల అభీష్టాన్ననుసరించి ఏ అమెరికన్ అధ్యక్షుడూ నడుచుకోలేదు అక్కడి రాజకీయాలను నడిపించేవి పెద్ద పెద్ద గుత్తపెట్టుబడిదారీ సంస్థలు. ఎక్కడైనా శాంతి నెలకొన్నట్లయితే వాటి ఆయుధాల వ్యాపారం దెబ్బ తింటుంది. అయితే వియట్నామ్ వీర ప్రజానీకం తమ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలకు తెగించి పోరాడుతున్నది. వారు నిక్సన్‌కు బుద్ధిచెప్పగలరు.

* * *

ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమం తీవ్రమైంది. కాంగ్రెసు నాయకులు విభజన కావాలంటున్నారు. ఒకే భాషా రాష్ట్రాన్ని ప్రాంతీయ వివాదాలవల్ల విభజించినట్లయితే యిలాంటి గొడవ అన్ని రాష్ట్రాలలోనూ ఉత్పన్నం కావచ్చునని కేంద్రప్రభుత్వం వారి భయం. ఇంతకీ యీ ప్రాంతీయ విభజనల వల్ల ప్రజల ప్రధాన సమస్యలు పరిష్కారమవుతాయా? వెనుకబడిన ప్రాంతాలన్నిటినీ అభివృద్ధి చేయవలసినదేకాని, విభజనవల్ల ఆర్థిక సమస్యలు ఎక్కువ కావడమే కాని (అంటే నదీ జలాలు పంపకం, కొత్త రాజధాని నిర్మాణానికయ్యే ఖర్చులు వగైరా) పరిష్కారం కావు. ప్రజల దారిద్ర్యం, పెరిగే ధరలు, నిరుద్యోగం మొదలైన సమస్యలు ఎప్పటిలాగే వుంటాయి. కాని ప్రజలు ఇవన్నీ ఆలోచించగలరా?

జ్యోతి

JYOTI-JANUARY-1973 REGD NO.8669
NO.114/71[N.P.&P]

